

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 25-5-2025 పేజీలు: 23


2వ పేజీలో

# పాత జైల్ రోడ్డుకి పూర్వ వైభవం..

●సర్వీస్ రోడ్డులో దుకాణాల తొలిగింపుతో మళ్ళీ కల ●తప్పిన ట్రాఫిక్ సమస్యలు ●యధావిధిగా వ్యాపారుల ఆందోళన ●వీరికి మద్దతు పలికిన ఎమ్మెల్యే ●తొలగింపులపై వాహనదారుల సంతృప్తి ● జీవీఎంసీ సరైన చర్యలు తీసుకుందంటూ కితాబు ● మళ్లీ అక్కడ దుకాణాలు తెరిస్తే ఆందోళన చేస్తామని వాహనదారుల హెచ్చరిక !





(☛మేజర్ న్యూస్ : ప్రత్యేక ప్రతినిధి)

పాత జైలు రోడ్డు సర్వీస్ రోడ్‌లో నైట్ ఫుడ్ కోర్ట్ పేరిట అనధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాల తొలగింపుతో ఆ రోడ్డుకు పూర్వం వచ్చిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొలగించడంతో వ్యాపారులు అలాగే విపక్ష పార్టీ నాయకులు ఆందోళన చేసిన విషయం విధితమే. ఈ రోడ్డు ఆక్రమించి అనధికారికంగా వ్యాపారాలు చేస్తున్న దుకాణాలను తొలగించడం సరైనది అంటూ మరొక పక్క జీవీఎంసీ అధికారులు పేర్కొంటున్నారు.ప్రతిపక్ష నాయకులు పూర్తిగా

(తరువాయి 2వ పేజీలో)



# ధనలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్: కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహెూత్సవంలో భాగంగా బుధవారం కనకమహాలక్ష్మి అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

(తరువాయి 2వ పేజీలో)

# సెంట్రల్ జైలు సందర్శించిన మహిళా కమిషన్ శైలజ





- ➪ మహిళా ఖైదీల సమస్యలు తెలుసుకున్న కమిషన్ చైర్ పర్సన్
- ➪ జైలు అధికారులు పెట్టిన ఆహారం రుచులు చూసి సంతృప్తి
- ➪ పోషమ్మ' పథకం కింద ప్రత్యేక డైట్ ప్లాన్ అమలు చేస్తాం
- ➪ మహిళా ఖైదీ లకు ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందిస్తాం

2లో

# జీవీఎంసీ 10 జోన్లుగా విస్తరణ



6వ పేజీలో

- జోన్ల వికేంద్రీకరణపై దృష్టి - 8 నుంచి 10 జోన్లు ఏర్పాటు - రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్? - కొత్తగా భీమిలి, గోపాలపట్నం జోన్లు - మిగిలిన చోట్ల నియోజకవర్గం పరిధికి ఒక జోన్



ముంబై పోర్ట్ చైర్‌పర్సన్‌గా

## : అంగముత్తు

విశాఖ పోర్ట్ చైర్‌పర్సన్‌గా అదనపు బాధ్యతలు

7వ పేజీలో



## జగన్‌ను కలిసిన

# వాసుపల్లి

+ వైసీపీ తో ఐదేళ్ళ సుదీర్ఘ ప్రయాణం + పంచలోహాల శ్రీవారి విగ్రహం సమర్పించిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

2వ పేజీలో

# పాత జైల్ రోడ్డుకు పూర్వ వైభవం..

**మొదటిపేజీ తరువాయి**

**(☛మేజర్ న్యూస్ : ప్రత్యేక ప్రతినిధి)**

పూర్తిగా ఈ దుకాణదారులకు తమ మద్దతు తెలియజేయడం సబబే కానీ అధికార పక్షంలో ఉన్న దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కూడా ప్రతిపక్ష పార్టీ నేతలతో గొంతు కలుపుతూ జీవీఎంసీ చేసిన పనిని తప్పుపడుతూ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉంది.!!అంతేకాదు అసెంబ్లీలో కూడ ఈ అంశాన్ని లేవనెత్తి అక్కడ వ్యాపారస్తులకు కార్డులు అందజేసి తిరిగి అదే ప్రాంతంలో నైట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పడం విశేషం.ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే పై ఈ వ్యవహారంలో పలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి . జనసేన పార్టీ కార్యకలాపాలకు సంబంధించి చేసే కార్యక్రమాలు అలాగే సభలు, సమావేశాలకు నైట్ ఫుడ్ కోర్ట్ వ్యాపారుల నుంచి భారీగా డొనేషన్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున గతంలో ఆరోపణలు వచ్చాయి.ఈ వ్యవహారంపై మీడియాలో కూడా వార్తలు వచ్చాయి.వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పాత జైలు రోడ్డు సర్వీసు రోడ్ లో సుమారు 37 దుకాణాలకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తుంది. ప్రస్తుత దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వైసిపి నుంచి జనసేనలోకి వచ్చినవారే. అప్పటి వైసిపి ప్రభుత్వ అనుమతుల మేరకు కొద్ది మందికి మాత్రమే అక్కడ దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరిగింది. అయితే కొందరు ఇదే తమకు అనుకూలంగా భావించి ఆ రోడ్డున ఆక్రమించి భారీగా దుకాణాలు ఏర్పాటు చేశారు. సుమారు 160 నుంచి 300 వరకు చిన్నా, పెద్దా దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. ఈ నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు వలన అక్కడ తీవ్రంగా ట్రాఫిక్ ఏర్పడటం జరుగుతుంది. ఆ దుకాణదారులు రెట్టింపు ధరలలో విక్రయాలు నిర్వహిస్తూ ఉండటం పలు విమర్శలకు తావిచ్చింది.దీంతో నైట్ ఫుడ్ కోడ్ నిర్వాహకులపై అటు కలెక్టర్ కు, ఇటు జీవీఎంసీ కమిషనర్ కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ సైతం నైట్ ఫుడ్ కోర్ట్ వ్యాపారుల దందాపై కోర్టుకెక్కారు. కొంతమంది జీవీఎంసీ అధికారులు అలాగే స్థానిక రాజకీయ నాయకులు, మరి కొంతమంది సంబంధిత అధికారులు ప్రతిరోజు ఫుడ్ కోర్ట్ వ్యాపారుల నుంచి కమిషన్ ల పేరిట డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని బాహాటంగా విమర్శలు వెల్లువెత్తుతయ్యి. కొందరు నేతలు అయితే వీరి నుంచి నెల మామూలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు కూడా వచ్చాయి. కూటమి ప్రభుత్వం ఇక్కడ అక్రమంగా నిర్వహిస్తున్న వ్యాపారులను అక్కడ నుంచి తొలగించాలని ప్రయత్నాలు చేస్తుంటే మరోపక్క ఆ కూటమి ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విపక్ష పార్టీల నేతలతో గొంతు కలుపుతూ ప్రభుత్వ చర్యలను విమర్శించడం చర్చనీయాంశంగా మారింది.దీనికి కారణం తాను వైసీపీలో ఉన్నప్పుడు ఇక్కడ ఈ నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయడం వలన అప్పటినుంచి ఇక్కడ దుకాణాలు నిరవధికంగా కొనసాగడానికి ఆ ఎమ్మెల్యే సహకారం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే ఆయన దుకాణదారుల తరుపున ప్రభుత్వంపైనే విమర్శలు దాడి చేయడం గమనార్హం. వాహనదారులకు, ప్రజలకు ఉపయోగపడే సర్వీస్ రోడ్డులో నైట్ ఫుడ్ కోర్ట్ సర్వీస్ పేరిట దుకాణాలు ఏర్పాటు చేయడం సరైనది కాదు అని వైసిపి ప్రభుత్వం హయాంలోనే చాలా విమర్శలు వచ్చాయి. అటు వాహనదారులు కానీ ఇటు ప్రజలు కానీ దీనిపై తమ తీవ్ర వ్యతిరేకతను తెలియజేశారు. ఫుడ్ కోర్ట్ ఏర్పాటు అంటే దానికి ఒక ప్రత్యేకమైన స్థలాన్ని కేటాయించి అక్కడ ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ అప్పటి వైసిపి ప్రభుత్వం అలా చేయకుండా ఉపయోగములో ఉన్న సర్వీస్ రోడ్డును దుకాణదారులు ఆక్రమించుకోవడానికి సమర్థించడం పట్ల తీవ్ర విమర్శలు వచ్చాయి. అప్పుడు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ అయింది. సుమారు 37 మందికి మాత్రమే అక్కడ దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆ 37 దుకాణాలు నేడు సుమారు 300 చిన్నా, పెద్దా దుకాణాలుగా ఏర్పడడం జరిగింది. వాస్తవంగా చెప్పాలంటే చాలామంది వ్యాపారస్తులు సర్వీస్ రోడ్డును ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ దుకాణాలు ఏర్పాటు వలన సర్వీస్ రోడ్లో ప్రయాణించాలన్న వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అక్రమ వ్యాపారాల కారణంగా అక్కడ ఉమెన్స్ కాలేజ్ ఎదురుగా ఉన్న రోడ్డు నిత్యం ట్రాఫిక్ రద్దీతో కనిపిస్తూ ఉంది. సర్వీస్ రోడ్డులో అనధికారికంగా నిర్వహిస్తున్న దుకాణాలను తొలగిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ దృష్టితోనే జీవీఎంసీ అధికారులు ఇక్కడ దుకాణాలను తొలగించడం జరిగింది. కేవలం పాత జైలు రోడ్డులో నైట్ ఫుడ్ కోర్ట్ నిర్వహిస్తున్న దుకాణాలను మాత్రమే కాదు నగరంలోని పలు ఫుట్పాత్లను ఆక్రమించి నిర్వహిస్తున్న దుకాణాలను కూడా తొలగించడం జరుగుతోంది. కానీ నైట్ ఫుడ్ కోర్టు విషయంలో రాజకీయాలు కొనసాగడంపై తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి. జీవీఎంసీ చేస్తున్న మంచి పనిని కూటమి ఎమ్మెల్యే విమర్శించడం పట్ల అధికారపక్షంలో ఉన్న కొందరు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు మండిపడుతున్నారు. అనధికారికంగా దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై ఎమ్మెల్యే సానుకూలంగా వ్యవహరిస్తున్న వైనం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. గతంలో ఆ ఎమ్మెల్యే ఈ వ్యాపారుల వద్ద నుంచి భారీ ఎత్తున కమిషన్లు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. తనకు ఈ దుకాణాల ద్వారా వస్తున్న ఆదాయం పోతుందనే ఆలోచనతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వారికి మద్దతు ఇస్తున్నారని కొందరు కార్పొరేటర్లు గుసగుసలాడుతున్నారు. ఆ ఎమ్మెల్యేను విమర్శించే వారిలో జనసేన కార్పొరేటర్లు కూడా ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా విశాఖలో కూటమినేతల మధ్య ఇటీవల అభిప్రాయ బేధాలు పుట్టుకొచ్చాయి. ఒకరికొకరు పడటం లేదు. కార్పొరేటర్ ల నుంచి ఎమ్మెల్యేల వరకు కూటమినేతల మధ్య సత్సంబంధాలు బెడిసి కొట్టినట్లు తెలుస్తున్నాయి. ఫుట్ కోర్టు దుకాణాల తొలగింపు విషయంలో కార్పొరేటర్ లు కానీ లేదా ఇతర ఎమ్మెల్యేలు కానీ ఎవరు కూడా పెద్దగా స్పందించలేదు. ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. కానీ ఆ ఒక్క ఎమ్మెల్యే మాత్రం ఈ విషయంలో ప్రభుత్వ చర్యను తప్పుపట్టారు. సర్వీసు రోడ్డు ఆక్రమణలను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేస్తున్నారు.ప్రతిపక్ష పార్టీ నేతలతో కలిసి ఆక్రమణదారులకు మద్దతు తెలియజేస్తున్నారు. ఆయన వైసీపీ నుంచి జనసేనలో కొచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన ఇంకా ఆయనలో వైసీపీ మూలాలు ఇంకా పోలేదని కొందరు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. అందుకే వైసిపి హయాంలో ఏర్పాటు చేసిన నైట్ ఫుడ్ కొనసాగించాలని ఆయన ఇంకా డిమాండ్ చేస్తూ ఉండటం పట్ల కొందరు కూటమి నాయకులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అటు జీవీఎం అధికారులు కూడా చట్టపరంగానే తాము అక్కడ దుకాణాలను తొలగించామని చెబుతున్నారు. ఇందులో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని స్పష్టం చేస్తున్నారు. అక్కడ దుకాణాల తొలగింపుతో పాత జైలు రోడ్డుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. వాహనదారులు అలాగే పాదచారులు తమ సంతోషాన్ని తెలియజేస్తున్నారు. ఇక్కడ మళ్లీ నైట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసే తాము కూడా ఆందోళన చేస్తామని పలురు వాహనదారులు చెబుతున్నారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేశారని, ఆ రోడ్లో దుకాణాల ఏర్పాటు చేయడం సరైంది అయితే కాదంటూ చెబుతున్నారు. ఇదిలా ఉండగా మరోపక్క వామపక్ష పార్టీలు,వైసిపి నాయకులతో కలిసి దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అక్కడ తిరిగి దుకాణాలను ఏర్పాటు చేసేందుకు గట్టిగా ప్రయత్నాలు చేస్తామని చెబుతుండటం విడ్డూరంగా ఉంది.దుకాణదారులకు న్యాయం చేయడం అనే డిమాండ్ వరకైతే సరే,అందరికీ ఉపయోగపడే సర్వీస్ రోడ్డులో మళ్ళీ దుకాణాలు తెరిపిస్తాము అంటూ చెప్పడం ఇప్పుడు విమర్శలకు తావిస్తుంది.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపితో కలిసి ఐదేళ్ల సుదీర్ఘ ప్రయాణం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిశారు. శ్రీ తిరుమల తిరుపతి శ్రీవారి పంచలోహాల విగ్రహం అందజేసి ఆయనతో కాసేపు ముచ్చటించారు. ఐదేళ్ల క్రితం సెప్టెంబర్ 19వ తేదీ అశేష జన వాహిని గుండె చప్పుడు జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన నచ్చి ఆయనతో కలిసి చేసిన తన రాజకీయ ప్రయాణం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. వైఎస్ఆర్సిపి హయాంలో పేద విద్యార్థుల కోసం స్థాపించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రైవేటీకరణ చేస్తున్న సందర్భంగా ఈనెల 19వ తేదీన పాడేరులో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన మేరకు తమ అధినేత జగన్ ని కలవలేకపోయానన్నారు. దేశంలోనే దమ్మున్న నేతగా జగన్మోహన్ రెడ్డి కోట్లాది ప్రజల గుండె చప్పుడయ్యారన్నారు. ఆయన చూపుతున్న బాటలో మళ్లీ ప్రజలకు సేవ చేసే వైయస్ఆర్సీపీ ప్రభుత్వాన్ని తీసుకువస్తామని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు.

**చిరు వ్యాపారులకు న్యాయం చేసే వరకు పోరాడుతాం....**

ఆపరేషన్ లంగ్స్ పేరుతో పేద ప్రజల లంగ్స్ ను కొల్లగొట్టారని అన్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా దోచుకుంటున్న బడా బాబులను వదిలేసి, పొట్ట కూటికోసం చిన్న బడ్డీ పెట్టుకుంటున్న చిరు వ్యాపారులను దారుణంగా తొలగించడమే కాకుండా వారి దుకాణాలు కూడా ధ్వంసం చేయడం సరికాదన్నారు. చిరు వ్యాపారులకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన పోరాడుతామన్నారు. స్ట్రీట్ వెండర్లు కు ప్రత్యేక హాకర్స్ జోన్స్ ఏర్పాటు చేసి నష్టపరిహారం అందజేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## సెంట్రల్ జైలు సందర్శించిన మహిళా కమిషన్ శైలజ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** విశాఖ సెంట్రల్ జైలు కు బుధవారం ఉదయం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ సందర్శించారు. అక్కడ ఉన్న మహిళా ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా జైలులోని మహిళా బ్యారేక్‌ను పరిశీలించిన ఆమె, వారికి అందుతున్న వసతులపై సమగ్రంగా పరిశీలన చేశారు.అనంతరం జైలు లో మహిళల ఖైదీ లకు అందుతున్న భోజన సౌకర్యాలను కూడా పరిశీలించి ఆహారం రుచి లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. జైలులో మహిళల జీవనశైలి,వారికి అందిస్తున్న కార్యక్రమాలు, హాస్పిటల్, బేకరీ, ఫ్యాక్టరీల పనితీరును సమీక్షించారు.తరువాయి మీడియాతో మాట్లాడుతూ, జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు నవరాత్రి సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ తరఫున పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పోషమ్మ పథకం అమలు చేస్తున్నదని ,మహిళా ఖైదీల కు కూడా 'పోషమ్మ' పథకం కింద ప్రత్యేక డైట్ ప్లాన్ అమలు చేయాలని పరిశీలిస్తున్నామని వివరించారు.ప్రస్తుతం జైలులో 80 మంది మహిళలు ఉన్నారనీ, వీరిలో 50 మంది గంజాయి అక్రమ రవాణా కేసుల్లో అరెస్టయిన వారు ఉన్నారన్నారు. ఒడిశా,చెన్నై ప్రాంతాలకు చెందిన మహిళలు కూడా ఉన్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో మత్తు పదార్థాల రవాణా కేసుల్లో జైలుకి వస్తున్నారు. ఇలాంటి వారిని అవగాహన కల్పించి, స్వశక్తితో బతికేలా చర్యలు చేపడతాం" అని శైలజ స్పష్టం చేశారు. వీరికి కౌన్సిలింగ్ ఇప్పించి తిరిగి సమాజంలో గౌరవ ప్రదంగా జీవించే విధంగా చేయాలని కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల ప్రసవం అయిన మహిళా ఖైదీ బిడ్డను తన చేతులలోనికి తీసుకుని లాలించారు.జైలులో ఉన్న మహిళా ఖైదీ లకు ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందించే విధానంపై కూడా పరిశీలన జరుగుతోందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామలక్ష్మి, ఇతర ఐసిడిఎస్, సెంట్రల్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

**మొదటిపేజీ తరువాయి**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి దేవస్థాన అధికారులు అని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం కనకమహాలక్ష్మి అమ్మవారు గురువారం ధాన్యలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన అధికారులు తెలిపారు.




# ఘనంగా ఎన్ ఎస్ ఎస్ డే




**వి మాడుగుల, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** వి మాడుగుల స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ సి వి ఎన్ ఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి కామర్స్ అధ్యాపకులు అంబేద్కర్ రాజ్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎం రామ్ కుమార్ ఇతర అధ్యాపకులు డాక్టర్ పులవర్తి పైడిరాజు జె షర్మిల శ్రీ బి రాజు ఎన్ శ్రీనివాసరావు ఎస్ పుల్లారావు జి అప్పలనాయుడు జి నారాయణ కే పి నాగేశ్వరరావు బోధ నేత్ర సిబ్బంది సులేమాన్ శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ప్రిన్సిపల్ డాక్టర్ సివి ఎస్ ఎస్ శాస్త్రి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థి దశ నుండి సేవా భావాన్ని కలిగి ఉండడం చాలా మంచిదని అన్నారు సమాజంలో గుర్తింపు తీసుకొచ్చేది సేవ మాత్రమేనని విద్యార్థి దశ నుండి ఎన్ఎస్ఎస్ పథకంలో విద్యార్థులు చేరడం వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయని ఆయన అన్నారు.

# స్టీల్ ప్లాంట్ రాకతో పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి

**-హెూం మంత్రి అనిత**



**అనకాపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో ఓ నూతన అధ్యాయాన్ని స్టీల్ ప్లాంట్ రాకతో ప్రారంభించబోతుందని ఎన్డీయే కూటమి నేతలు తెలిపారు. నక్కపల్లిలోని మంత్రిగారి క్యాంప్ కార్యాలయంలో ఎన్డియే కూటమి నాయకుల సమావేశం జరిగింది. హెూం మంత్రి వంగలపూడి అనిత గారి కృషి ఫలితంగా ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరిగిందని, ఆమె పేరు పాయకరావుపేట చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని నాయకులు ప్రశంసించారు. స్టీల్ ప్లాంట్ రాకతో ఈ ప్రాంతానికి మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు పెరుగుతాయని, అనిత గారి నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది అని వెల్లడించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మంత్రిగా చేసిన పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం మన్నారు. రాష్ట్రానికే తలమానికంగా నిలిచే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందన్నారు. ఎన్నో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని,నక్కపల్లి మరో జంషెడ్‌పూర్ లాగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా చెప్పారని మంత్రి అనిత తెలిపారు.

# జనసేనలో పలువురుచేరిక



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఈరోజు మంగళగిరిలో గల యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వగృహంలో ఎమ్మెల్యే సమక్షంలో అచ్యుతాపురం మండలం సెజ్ కోలనీ దిబ్బపాలెం పంచాయతీ 1 ఎంపీటీసీ సభ్యులు అడిగర్ల శ్రీనివాసరావు, చోడపల్లి ఎంపీటీసీ లాలం శ్రీను మరియు సెజ్ కోలనీ వైసీపీ నాయకులు గోవాడ కిరణ్ కుమార్ కూటమి ప్రభుత్వం పనితీరు,జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్,కోరుపోలు చిన్నారావు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు డిఎస్ఎన్ రాజు , జనపరెడ్డి శ్రీనివాసరావు , పిన్నమరాజు వాసు రాజు, కసిరెడ్డి నర్సింగరావు, ద్వారపురెడ్డి బాబ్జి పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఆలయంలో

# ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు భాగంగా బుధవారం నవరాత్రి సందర్భంగా ఆలయ మండపంలో లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా జరిగింది. అమ్మవారిని జిల్లా కలెక్టర్ విజయకృష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదశాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత అమ్మవారి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఆమెను ఘనంగా సత్కరించారు. ఘంటా రాఘవ లక్ష్మీ కృష్ణ దంపతులు, గ్రంధి గణేష్ లక్ష్మీ దంపతులు భక్తులు,అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ సహాయ కమిషనర్ టి సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీలు (గొల్ల బాబు)ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషన్ నియోజవర్గ స్థాయిలో విభజిస్తే ఆ ప్రాంత అభివృద్ధి

**- అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** జోనల్ కమిషన్ నియోజకవర్గం విభజిస్తే ఆ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని మాజీ మంత్రి, అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో కొణతాల మాట్లాడుతూ జీవీఎంసీ అంటే రాష్ట్రములో ఒక ముఖ్యమైన నగరం దేశంలో విశాఖ ఒకటి అన్నారు. ముఖ్యమైన నగరమే కాకుండా ఈ దేశంలోనే ముఖ్యమైన పట్నంగా అభివృద్ధి చెందుతున్న పట్నంగా పేరుందన్నారు. విశాఖను ఐటి హబ్ గా తీర్చిదిద్దాలని మంత్రి లోకేష్ ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగా గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కూడా కృషి చేయడం అభినందనీయం అన్నారు. జాతీయస్థాయి సర్వేలో ముఖ్యంగా దేశంలోనే మహిళలకు భద్రత గల ప్రాంతంగా విశాఖ ఉందని గుర్తు చేశారు. విశాఖపట్నం అంటే ఒక అందమైన పట్నాంగా పేరుందన్నారు. చాలా గ్రామాలు జీవీఎంసీ లో విలీనం అయ్యాయని, అయితే గ్రామాలలో మౌలిక సదుపాయాలు అయినా డ్రైనేజ్ విద్యుత్ అభివృద్ధి చెందాలేదన్నారు. ఒక అనకాపల్లి జీవీఎంసీ జోనల్ పరిధిలో 300 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టౌన్ ప్లానింగ్ అధికారులు అయితే లేరన్నారు. డ్రైనేజీ అధ్వానంగా ఉందని, గత ప్రభుత్వం పనులు చేయకపోయినా పనులు చేసినట్టు చూపించారని విమర్శించారు. అనకాపల్లి మున్సిపల్ ఆఫీస్ ఒక డంపింగ్ యార్డ్ లాగా ఉందన్నారు. ఒక జోనల్ ఆఫీస్, కార్యాలయానికి ఒక భవనం నిర్మించాల్సిన ఉందన్నారు.జోనల్ కమిషన్ నియోజవర్గ స్థాయిలో విభజిస్తే ఆ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతున్నారు. గతంలో కూడా ఇదే విషయాన్ని అడగడం జరిగిందని,జోనల్ కమిషన్ కు కొన్ని అధికారాలు ఖర్చు చేసేందుకు ఇవ్వాలన్నారు. డంపింగ్ యార్డ్ మరో ప్రాంతానికి తరలించేందుకు అధికారులు కూడా సహకారం అందించాలని కోరారు. దేశంలోనే 18 గంటలు పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని అదే స్థాయిలో రాష్ట్ర మంత్రి లోకేష్ పని చేస్తున్నారని అన్నారు.

## నేడు తట్టబంద సబ్ స్టేషన్‌లో

# పవర్ కట్



**రావికమతం, సెప్టెంబర్ 24 మేజర్‌న్యూస్:** తట్టబంద విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని మండల అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో. 24 గంటల విద్యుత్ సరఫరా కోసం చేస్తున్న పనులు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం2 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నామని ఆయన తెలిపారు ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పంచాయతీరాజ్ పనులుపై సమీక్షించిన

# కలెక్టర్ విజయకృష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్: కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పంచాయితీ రాజ్ అధికారులతో పి.ఆర్ కి సంబంధించిన పనుల పై బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పంచాయతీ రాజ్ శాఖ కు సంబంధించిన పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుస్కున్నారు. నియోజకవర్గాల వారీగా నాబార్డు, పాట్ హెూల్స్, మరియు ఇతర గ్రాంట్స్ పై సమీక్ష నిర్వహించారు. నాబార్డు ఆర్.ఐ.డి.ఎఫ్ ( XXIX మరియు XXX ) కి సంబంధించి మిగిలిన పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు . పెండింగులో ఉన్న మిగిలిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ రెగ్యులర్, ప్రాజెక్ట్స్ పర్యవేక్షణ ఇంజనీర్లు ఆర్ ఎస్ ప్రసాద్, జి ఎస్ ఎస్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు




## బాధ్యతలు సమర్థవంతంగా చేపడతాం



**భోగాపురం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** సమర్థవంతమైన విధి నిర్వహణకు అందరి సహకారం అవసరమని, సమయపాలనతో పాటు గ్రామాల్లో పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని భోగాపురం ఎంపీడీవోగా(ఎఫ్ఎసి) బాధ్యతలు స్వీకరించిన డి.డి.స్వరూపారాణి అన్నారు. మక్కువ మండలం ఎంపీడీవోగా చేసిన ఆమె ఎఫ్ఎసి ఎంపీడీవోగా ఇక్కడ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కొమ్మూరు చిన్నారావు, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ కుమార్ టైపింగ్ అఖిల్ కుమార్, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం వద్దు

### – జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** సకాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం వద్దని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి సచివాలయం సిబ్బందికి ఆదేశించారు. బుధవారం గరివిడి మండలం కొండపాలెం మేజర్ పంచాయతీ లోని సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను పరిశీలించి సిబ్బంది సమయానికి విధుల్లో హాజరై, ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైద్య విభాగంపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, వ్యాక్సినేషన్లు, ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా అందించాలన్నారు. గర్భిణీల పట్ల మరింత శ్రద్ధ చూపాలని, గర్భధారణ నుంచి ప్రసవం వరకు ప్రతి దశలో క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేసి, ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలని, ఎక్కడా నీటి కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సకల నాగమణికి ఆదేశించారు. అదేవిధంగా సకాలంలో సర్టిఫికెట్లు జారీ చేయడం ద్వారా ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, నాణ్యమైన, వేగవంతమైన సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముందుగా కలెక్టర్ చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించారు. అక్కడ ఆర్డీవో ఆశయ్య, తాసిల్దార్ ధర్మరాజు, ఎంపీడీవో సురేష్, డిఎస్పి ఎస్ రాఘవులు, ఇతర అధికారులతో సమావేశమై, ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. రైతులకు ఎరువుల సరఫరా సజావుగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో వ్యవసాయానికి అవసరమైన సహకారం అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా ప్రతి విభాగం సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

## పి4 విధానంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అధిగమించాలి




**నెల్లిమర్ల, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** పి4 విధానంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అధిగమిస్తే మంచి ఫలితాలు వస్తాయని స్టేట్ రిసోర్స్ పర్సన్ జి శ్రీధర్ పేర్కొన్నారు. పి4 విధానంపై మండలానికి చెందిన సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం చేపట్టారు. డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ జగన్నాథ్, ఏఓ సుదర్శనం ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్లు పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని చెప్పారు. పి4 పాలసీ 2047వ సంవత్సరం వరకు కొనసాగుతుందని చెప్పారు. విధానంలో భాగంగా గ్రామాల్లో బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించాలని సూచించారు. ఒక్కో ఉద్యోగి 20 కుటుంబాలను పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శుల గుర్తింపుపై రిసోర్స్ పర్సన్లు శిక్షణ అందించారు.

## అన్నపూర్ణాదేవి అవతార్లు దుర్గమ్మ తల్లి

### దుర్గమ్మకు కాయగూరలతో ప్రత్యేక అలంకరణ



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** మండలంలోని దసరా శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతూనే ఉన్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పేరాపురంలో నిర్వహించిన దుర్గాదేవి పీఠంలో భవాని భక్తులు అన్నపూర్ణాదేవి రూపంలో దర్శనం ఇచ్చిన దుర్గమ్మ తల్లికి శరణు ఘోష మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారికి అన్నంతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల కాయగూరలతో ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలను కూడా నిర్వహించారు మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా సాయంత్రం లక్ష సహస్రనామాలతో పారాయణాన్ని నిర్వహించారు. కుమిలి ద్వాదశ దేవాలయంలో ఉన్న కాళికాదేవి అమ్మవారు కూడా అన్నపూర్ణాదేవిగా దర్శనమి వ్వగా వివిధ రకాల కాయగూరలు అలంకరణ ఆకట్టుకుంది. అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన తో పాటు హెూమ కార్యక్రమాలను కూడా అర్చకులు నిర్వహించారు. పూసపాటిరేగలో దుర్గాదేవి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనం ఇవ్వడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పెర్ల భవాని భక్తుల ఆధ్వర్యంలో కూడా నిలువెత్తు అమ్మవారిని అన్నపూర్ణాదేవి రూపంలో దర్శనం ఇవ్వగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.

### మొక్కజొన్న పంటకు

## రాయితీ కల్పించండి

#### అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) :** అసెంబ్లీ వేదికగా వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్ళిన బేబీనాయన ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రధాన వాణిజ్య పంట అయిన చెరుకుసాగుపై కొన్ని అనివార్య కారణాల వలన మా ప్రాంత రైతాంగానికి ఆసక్తి తగ్గి, మొక్కజొన్న ప్రధాన వాణిజ్య పంటగా పండించే పరిస్థితి ఏర్పడిందని గౌరవ శాసన సభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బుధవారం అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయడం జరిగింది. ప్రభుత్వం ధాన్యాన్ని ఎలా అయితే రైతులనుంచి సేకరిస్తుందో, మొక్కజొన్న పంటను కూడా అదేవిధంగా సేకరించాలని మరియు మొక్కజొన్న రైతులకు రాయితీలు కల్పించాలని వ్యవసాయశాఖ మంత్రిని కోరడం జరిగింది. అలానే శ్రీగంధం, ఎర్రచందనం లాంటి పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం రైతులకు హార్టికల్చర్ డిపార్టుమెంటు ద్వారా మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పి4 శిక్షణకు వార్డు సచివాలయాల కార్యదర్శులు డుమ్మా

### – 55 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 24 : మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో పి4 అమలుకు సంబంధించి బుధవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి 55 మంది వార్డు సచివాలయాల కార్యదర్శులు గైర్హాజరైనట్లు, ఆలస్యంగా హాజరైనట్లుగా గుర్తించారు. ఈ మేరకు వారి నుంచి లిఖితపూర్వకంగా సంజాయిషీ కోరుతూ నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య షోకాజ్ నోటీసులను జారీ చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో గత రెండు రోజులుగా పి4 అమలుపై వార్డు సచివాలయాల కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. దీనిలో భాగంగా బుధవారం వార్డు రెవెన్యూ కార్యదర్శులకు, మహిళా సంరక్షణా కార్యదర్శులు (ఉమెన్ ప్రొటెక్షన్), శానిటేషన్, వెల్ఫేర్, హెల్త్, ఎడ్యుకేషనల్ కార్యదర్శులకు పవర్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అయితే 21 మంది వార్డు రెవెన్యూ కార్యదర్శులు, 19 మంది ఉమెన్ ప్రొటెక్షన్, ఎనిమిది మంది శానిటేషన్, ఏడుగురు వెల్ఫేర్ కార్యదర్శులు గైర్హాజరైనట్లు, ఆలస్యంగా హాజరైనట్లుగా గుర్తించారు. శిక్షణా కార్యక్రమానికి హాజరు కాకపోవడాన్ని, ఆలస్యంగా హాజరుకావడాన్ని బాధ్యతారాహిత్యంగా, క్రమశిక్షణారాహిత్య చర్యగా భావిస్తూ షోకాజ్ నోటీసులను జారీ చేశారు.

**అత్యధికంగా రెవెన్యూ, ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు :** విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో వార్డు సచివాలయాల రెవెన్యూ కార్యదర్శులు, పోలీసు సంరక్షణా కార్యదర్శుల పనితీరుపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. సక్రమంగా పనిచేయడం లేదని, సచివాలయాల్లో అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. రెవెన్యూ కార్యదర్శులకు రెవెన్యూ అధికారులు, ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలకు పోలీసు అధికారులు మోనటరింగ్ చేయడంతో నగర పాలక సంస్థ అధికారుల ఆదేశాలు, సూచనలు,సలహాలు పాటించడం లేదనే ప్రచారం జరుగుతోంది. ఇందుకు రెండు విభాగాలకు చెందిన 40 కార్యదర్శులు పి4 అమలుకు సంబంధించిన శిక్షణా కార్యక్రమానికి హాజరు కాకపోవడాన్ని ఉదాహరణగా చెబుతున్నారు. రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**నగరంలో 3,760 బంగారు కుటుంబాలు గుర్తింపు :** ఇప్పటివరకు జరిగిన సర్వేలో నగర పాలక సంస్థ పరిధిలో 3,760 బంగారు కుటుంబాలను గుర్తించారు. వివిధరకాలుగా సహాయాన్ని అందించేందుకు 299 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చారు. ఒక్కొక్క మార్గదర్శి అయిదు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇంతవరకు 1,363 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇంకా 2,397 కుటుంబాలను దత్తత తీసుకోవాల్సి ఉంది.

# సస్య ఫుడ్స్ కు ఎమ్మెల్యే శంకర్ అభినందనలు..



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలో సెప్టెంబర్ 25 నుండి 28 వరకు జరిగే ప్రతిష్ఠాత్మక వరల్డ్ ఫుడ్ ఇండియా ఎక్స్‌పో 2025లో తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి నేషనల్ స్టాల్‌ను సెక్యూర్ చేసినందుకు సస్య ఫుడ్స్‌ను అభినందిస్తున్నారు. MOFPI ద్వారా నిర్వహించబడే ఈ జాతీయ స్థాయి ప్రదర్శన కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అయిన మూడు యూనిట్లలో PMFME లబ్ధిదారుడు స్థానిక సంస్థ సస్య ఫుడ్స్ ఒకటి కాబట్టి, ఈ అద్భుతమైన విషయం శ్రీకాకుళం జిల్లా మొత్తానికి గర్వకారణం. సస్య ఫుడ్స్ ఎంపిక మన స్థానిక వ్యవస్థాపకుల కృషి, నాణ్యత మరియు ఆవిష్కరణలకు నిదర్శనం. వారు స్థానిక ఆర్థిక వ్యవస్థకు తోడ్పడటమే కాకుండా ఇప్పుడు మన జిల్లా, రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధంగా ఉన్నారు. భారత ప్రభుత్వ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిర్వహించే ప్రధాన కార్యక్రమం వరల్డ్ ఫుడ్ ఇండియా ఎక్స్‌పో, ప్రపంచ మరియు భారతీయ ఆహార ప్రాసెసింగ్ కంపెనీలు, పెట్టుబడిదారులు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చుతుంది. ఈ అవకాశం సస్య ఫుడ్స్‌కు నెట్‌వర్క్ చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు దాని మార్కెట్ పరిధిని విస్తరించడానికి అమూల్యమైన అవకాశాలను అందిస్తుంది అని గోండు శంకర్, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అభివృద్ధికి తన నిరంతర మద్దతును తెలియ చేశారు.

# సీసీ రోడ్డుపై ఇల్లు నిర్మాణం

### – జిల్లా కలెక్టర్, తాసిల్దార్ ఫిర్యాదు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలం మలగాం పంచాయతీ బొడ్డువానిపేట గ్రామంలో సిసి రోడ్డుపై ఇరువైపులా ఇల్లు నిర్మాణం చేపట్టడంపై జిల్లా కలెక్టర్, మండల తాసిల్దార్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే మండలం బొడ్డువానిపేట గ్రామానికి చెందిన గొర్లంగి అప్పలస్వామి, ఆయన కుమారులు శివ, భాస్కరరావు కలిసి ప్రభుత్వ నిధులతో వేసిన సిసి రోడ్డుపై ఇల్లు నిర్మాణం చేపట్టారు. సిసి రోడ్డుపై ఇంటి నిర్మాణం తో ఆగకుండా ఇంటిని నుండి సైడు వాల్ ను తారురోడ్డు అనుకొని నిర్మాణం చేపట్టడంతో స్థానికులు, ద్విచక్ర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సీసీ రోడ్డుపై ఇంటి నిర్మాణం చేపట్టడంపై గ్రామానికి చెందిన గొర్లంగి చెంచయ్య అతని భార్య దాలమ్మ నిలదీయడంతో వారిపై దాడి చేయడంతో అక్రమ నిర్మాణాలపై అడగడానికి గ్రామస్తులు వెనకడుగు వేశారు. దీంతో అక్రమ నిర్మాణాలపై ఈనెల 22వ తేదీన కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు, బుధవారం తాసిల్దార్ హేమసుందర్ రావుకు చెంచయ్య, దాలమ్మ ఫిర్యాదు చేశారు. సిసి రోడ్డుపై ఇల్లు నిర్మాణం చేపట్టడంతో రాకపోకలు నిలిచిపోయాయని , వర్షపు, వాడిక నీటితో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సిసి రోడ్డుపై నిర్మాణాలు తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మనస్థాపం తో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**కొత్తూరు, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కురిగాం గ్రామానికి చెందిన పద్దాన బాలకృష్ణ అనే వ్యక్తి మనస్థాపంతో గడ్డిమందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మధ్యానికి బానిస కావడం తో భార్యా భర్త ల మధ్య గొడవ జరగడం తో మ న స్తా పా ని కీ గురైయ్యాడు. చికిత్స కోసం కొత్తూరు సామాజిక ఆసుపత్రి కి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం డాక్టర్లు శ్రీకాకుళం రిమ్స్ తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. భార్య భాగ్యలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

### : పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న P4 ( పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్టిసిపేషన్) యొక్క ఉద్దేశ్యము 2047 సంవత్సరానికి పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు.బుధవారం పలాస మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సచివాలయం కార్యదర్శులకు P4 మున్సిపల్ లెవెల్ శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో 989 బంగారు కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని, అందుకు గాను సచివాలయం స్థాయి ఉద్యోగులందరూ మార్గదర్శకులకు మరియు బంగారు కుటుంబాలకు వారిధిగా ఉండి గుర్తించిన బంగారు కుటుంబాల వారు పేదరికం నుండి బయటకు వచ్చేటట్లుగా అందరూ బాధ్యత వహించి చిత్తశుద్ధితో పనిచేయాలని కమిషనర్ రామారావు కోరారు.ఒక బంగారు కుటుంబానికి సుమారు 5 గురు మార్గదర్శకులను కూడా దత్తత తీసుకునే విధంగా అనగా ఆర్థిక మరియు ఆర్థికేతర మార్గదర్శకులను కూడా గుర్తించాలని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు,అన్ని సచివాలయం ల కార్యదర్శులు మరియు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులు పాల్గొన్నారు.




# రక్తదానంలో యువతులు స్ఫూర్తిదాయకంగా నిలిచారు

### – జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు

### – కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** రక్తదానంలో యువతులు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు బుధవారం అన్నారు. జాతీయ సేవా పథకంలో భాగముగా స్థానిక ఎల్‌ఐసి కార్యాలయం వద్దగల కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు, జిల్లా వైద్యాధికారి అనిత లతో కలసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అన్ని దానాలలో, రక్తదానం మిన్న అని, రక్తదాన ప్రాముఖ్యత ఏంటో విద్యార్థినులకు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో రక్త కొరత ఎక్కువగా ఉందని, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనల మేరకు, ప్రతి కళాశాలలో రక్తదాన శిబిరాలను నిర్వహించి, ఎంతో మంది ప్రాణాలను కాపాడటంలో భాగమౌతున్నారన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన రావు, జిల్లా వైద్యాధికారి అనితలు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి కళాశాల యాజమాన్యంతోపాటు, డైరెక్టర్ బివిఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివ శంకర్ పూర్తి సహాయ సహకారాలు అందించారని, ముఖ్యంగా పురుషులకు దీటుగా, విద్యార్థినిలు ముందుకు వచ్చి ఇంత మంది ప్రాణాలను కాపాడటం హర్షణీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థినులతోపాటు, ఈ రక్తదానంలో పాల్గొని రక్తదానం చేసిన డా.బి.ఆర్.అంబెద్కర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కళ్లేపల్లి.ఉదయ్ కిరణ్ లకు జ్ఞాపికను, బంగారు పతకాన్ని అందించి, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. రక్తధాన్ అమృత మహోత్సవ్ 2 .0 లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెవేణు, ఎన్.ఎస్.ఎస్ పీవో ఎస్.హరిమానస, పి.పైడి రాజు, ఏపీవో డి.జగన్నాధం, ఆర్.రమాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు, రెడ్ క్రాస్ ప్రతినిధులు జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి.చైతన్య, జి.రమణ, బి.చిన్నయ రావు, కె.సత్యన్నారాయణ, బి.జగదీశ్, టెక్నీషియన్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు .

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### – మత పెద్దలకు కూడా శిక్ష తప్పదు : హరిబాబు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలు జరిపిస్తే మత పెద్దలకు కూడా శిక్ష తప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు స్పష్టం చేశారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా (చైర్మన్ & జిల్లా ప్రధాన న్యాయమూర్తి) సూచనలతో, శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో బుధవారం ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మత పెద్దలు, ఫోటోగ్రాఫర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కొన్ని సామాజిక వర్గాల్లో ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వివాహాల వలన బాలికలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, గర్భధారణ సమయంలో తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చని, పుట్టబోయే శిశువులు కూడా ఆరోగ్య సమస్యలతో జన్మించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచిస్తూ, బాల్య వివాహాల నివారణ కోసం ప్రభుత్వ పథకాలను వివరించారు. ఇలాంటి సమస్యలు ఎదురైతే 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం లేదా స్థానిక జిల్లా కోర్టు భవనంలో గల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు.ఈ సదస్సులో కె. రమణ (ఐసీపీఎస్), జి. ఇందిర ప్రసాద్ (అడ్వకేట్), కె. ఆఫీసు నాయుడు (చీఫ్ ఎల్ఎడిసి) తదితరులు పాల్గొన్నారు.ఖ

# విశాఖ కేంద్రంగా "సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని ఆధునిక సూపర్ ఈసీబీసీ భవనాన్ని సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ మార్పు విధానంలో జాతీయ స్థాయిలో నిలిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విశాఖపట్నంలో సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఏపీపీసీసీ సమావేశంలో ఆమోదం లభించింది. వీటికి సంబందించిన భవిష్యత్ ఖర్చులను రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు, ఏపీజెన్కో, ఏపీట్రాన్స్కో సంయుక్తంగా భరించనున్నాయి. సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ రాష్ట్రానికి క్లీన్ ఎనర్జీ హబ్ గా, ఇన్నోవేషన్, స్కిల్ డెవలప్మెంట్, స్టార్టప్‌లు మరియు పాలసీ సపోర్ట్ కు వేదికగా కూడా పనిచేయనుంది. ఇది ఒక రిజిస్టర్ సొసైటీగా ఏర్పాటై, విద్యుత్ రంగ సంస్థలు, విద్యాసంస్థలు, థింక్ ట్యాంకులు, పరిశ్రమలు, స్టార్టప్‌లు కలిసి పనిచేసే వేదికగా మారనుంది. ఈ వేదిక ద్వారా పునరుత్పాదక విద్యుత్, స్టోరేజ్ సిస్టమ్స్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీలు, ఈవి ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ హైడ్రోజన్ పైలట్లు, గ్రిడ్ ఆపరేషన్స్‌లో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ వినియోగం వంటి ముఖ్య లక్ష్యాలతో కార్యకలాపాలు సాగిస్తూ పరిశోధనలకు, నైపుణ్యాభివృద్ధికి కేంద్రంగా నిలవనుంది. అదేవిధంగా ఇంజనీర్లు, టెక్నీషియన్లకు సర్టిఫికేట్ కోర్సులలో శిక్షణ కల్పించేందుకు అకడెమిక్ సంస్థలతో కలిసి షార్ట్ టర్మ్ కోర్సులను, విద్యార్థులు, పరిశోధకులకు ఇంటర్న్షిప్స్, ఫెలోషిప్స్, ఫ్యాకల్టీ అభివృద్ధి ప్రోగ్రామ్‌ల ద్వారా శిక్షణ అందించనుంది. ఇన్క్యుబేషన్ బే ద్వారా సౌకర్యాలను కల్పిస్తూ పరిశ్రమ నిపుణులకు మెంటార్‌షిప్, ఇన్వెస్టర్లతో కనెక్టివిటీ ఏర్పాటు చేయడమే కాకుండా స్టార్టప్ లకు నిధుల సేకరణకు మద్దతుగా నిలవనుంది. రానున్న అయిదేళ్లలో 20కి పైగా పరిశోదనలు ఫీల్డ్



పైలట్లు, 10కిపైగా ఎనర్జీ స్టార్టప్‌ల నెలకొల్పడం, 1,000 కంటే ఎక్కువమంది ప్రొఫెషనల్స్ కి శిక్షణ, మరియు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎనర్జీ ట్రాన్సిషన్ కి సంబంధించిన పాలసీలలో సలహా సూచనలు ఇవ్వటం లక్ష్యాలుగా పనిచేయనుంది. సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ సొసైటీ జనరల్ బాడీ లో ఛైర్మన్ గా ఎనర్జీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వైస్ ఛైర్మన్ గా ఏపీఈపీడీసీఎల్ సీఎండీ, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో సీఎండీ/ఎండీ లు, నెడ్ క్యాప్ ఎండీ, అకాడెమిక్ సంస్థల ప్రతినిధులు (ఐఐమ్ –విశాఖపట్నం, ఆంధ్రా యూనివర్సిటీ, డిఎస్ఎన్ లా యూనివర్సిటీ, ఐఐపీ), థింక్ ట్యాంకులు సభ్యులుగా, ఎగ్జిక్యూటివ్ బాడీ లో ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీట్రాన్స్కో సీఎండీ లు,ఏపీఈపీడీసీఎల్ హెచ్ ఆర్ డి డైరెక్టర్ సభ్యులుగా వ్యవహరించనున్నారు. ఈ సూపర్ ఈసీబీసీ భవనంలో ఆధునిక ఇన్నోవాషన్ ల్యాబ్, ఆర్ అండ్ డి వర్క్‌స్పేస్, ట్రైనింగ్ క్లాసురూమ్స్, సెమినార్ హాల్స్, స్టార్టప్ ఇన్క్యుబేషన్ బే, డిజిటల్ ట్విన్ అండ్ స్మార్ట్ గ్రిడ్ సిములేషన్ సెటప్ వంటి సౌకర్యాలతో సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ సొసైటీ స్థాపనతో, విశాఖపట్నం దేశవ్యాప్తంగా "క్లీన్ ఎనర్జీ ఇన్నోవాషన్ హబ్ " గా గుర్తింపు పొందనుంది.

# జీవీఎంసీ 10 జోన్లుగా విస్తరణ

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ) పరిధి విస్తరించనుంది. కొత్త విశాఖ జిల్లాలో కొన్ని గ్రామీణ ప్రాంతాలు జీవీఎంసీలోకి వచ్చే అవకాశముంది. విశాఖ మొత్తాన్ని జీవీఎంసీ పరిధిలోకి తీసుకురావాలని పాలకవర్గం భావిస్తోంది. దీంతో జీవీఎంసీ విస్తీర్ణం పెరుగుతుండడంతో కొత్త జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికీ ఈ ప్రతిపాదనను కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించారు. దీనికి ప్రభుత్వం కూడా ఆమోద ముద్ర వేసినట్లు సమాచారం. జీవీఎంసీలోకి కొత్తగా మండలాలు కొత్తగా విశాఖ జిల్లా ఏర్పాటైన తర్వాత పద్మనాభం, ఆనందపురం, పెందుర్తిలో కొన్ని గ్రామాలు మినహా మిగిలిన ప్రాంతాలన్నీ జీవీఎంసీ పరిధిలోనే ఉన్నాయి. దీంతో ఆయా మండలాలకు జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. తాజాగా మొత్తం విశాఖ జిల్లా అంతటినీ జీవీఎంసీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ పర్యటన సమయంలో కోరారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలను పరిశీలించాలని సీఎం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను ఆదేశించారు. దీంతో ప్రస్తుతం మండలాలుగా ఉన్న ఆనందపురం, పద్మనాభం ప్రాంతాలను కూడా జీవీఎంసీ పరిధిలోకి తీసుకురావాలని భావిస్తున్నారు. అలాగే పెందుర్తిలో కొంత మేర జీవీఎంసీలో ఉన్నప్పటికీ మెజార్టీ విస్తీర్ణంలో అనేక గ్రామాలు ఉన్నాయి. వీటిని కూడా జీవీఎంసీ పరిధిలోకి తీసుకురానున్నారు. దీంతో జీవీఎంసీ విస్తీర్ణం భారీగా పెరగనుంది. 8 నుంచి 10 జోన్లకు పెంపు జీవీఎంసీ విస్తీర్ణం పెరిగితే పరిపాలన, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కష్టతరంగా మారుతుంది. ఈ సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు జోన్ల సంఖ్యను పెంచాలని పాలకవర్గం భావించింది. ప్రస్తుతం జీవీఎంసీ పరిధిలో 8 జోన్లు ఉన్నాయి. ఒక్కో జోన్ పరిధి రెండు, మూడు నియోజకవర్గాలకు విస్తరించి ఉన్నాయి. అటువంటి పరిస్థితి లేకుండా ఉండేందుకు ఇపుడు ఒక్కో నియోజకవర్గం పరిధిలో ఒక జోన్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జోన్ల వికేంద్రీకరణను పూర్తి చేశారు. ఒక నియోజకవర్గంలో ఉన్న వార్డులన్నీ ఒకే జోన్ పరిధిలోకి రానున్నాయి. అలాగే ఇప్పటి జోన్లుగా పిలిచే ఈ కార్యాలయాలను ఇకపై నియోజకవర్గ పేర్లతో ఏర్పాటు కానున్నాయి. దీని ప్రకారం విశాఖ తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, పెందుర్తి, గాజువాక, అనకాపల్లి, భీమిలి జోన్లు రానున్నాయి. వీటితో పాటు కొత్తగా మరో రెండు జోన్లు ఏర్పాటు చేయనున్నారు. పెందుర్తిలో గ్రామీణ ప్రాంతాలు కలిస్తే పరిధిలో పెరుగుతుంది. దీంతో గోపాలపట్నం జోన్ కొత్తగా రానుంది. అలాగే ఆనందపురం, పద్మనాభం మండలాలు కలిస్తే ప్రస్తుతమున్న మధురవాడ జోన్ పరిధిలో భారీగా పెరిగిపోతుంది. దీంతో కొత్తగా భీమిలి జోన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న 8 జోన్లు 10కి పెరగనున్నాయి. ఇప్పటికే ఈ ప్రతిపాదనలను పాలకవర్గం ప్రభుత్వానికి పంపించింది. దీనిపై ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించింది. ఈ జోన్ల పెంపునకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే తుది ప్రక్రియకు కసరత్తు జరుగుతున్నట్లు జీవీఎంసీ చర్చ జరుగుతోంది.

# దుర్గా నవరాత్రుల సందర్భంగా 11 రోజులపాటు నిత్య అన్నదానం



**గాజువాక, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** దుర్గా దేవి నవరాత్రుల లో భాగంగా బీసీ రోడ్ దయాల్ నగర్ పెట్రోల్ బంక్ ఎదురుగా తనూజ ఏంటర్ప్రైజ్ ఆధ్వర్యంలో దుర్గా దేవిని ప్రతిష్టించి నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. సుమారు మూడు వందల మంది భవాని భక్తులకు మూడు పూటలు నిత్యఅన్నదానం, సద్ది ఏర్పాటు చేసారు. ఈ నిత్య అన్నదాన కార్యక్రమం లో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ వంశీ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయాలంటే దుర్గమ్మ అనుగ్రహం ఉండాలని భవాని భక్తులు కు మూడు పూటలు 11రోజులు సద్ది, అన్నదానం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు నాగిశెట్టి శ్రీను, మూల గిరి బాబు, టైగర్ శ్రీను, మన్మధరావు, జగన్ కమిటీ సభ్యులు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**భీమిలి రూరల్, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం చిప్పాడ లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు అంగన్వాడీ స్టాల్ స్త్రీ లకి పోషణ .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంపాడ రమావతి సూరిబాబు, చుక్క ఈశ్వరమ్మ శివాజీ డాక్టర్ శోభారాణి సూపర్‌వైజర్ ఆర్ రాజ్యలక్ష్మి సచివాలయం మహిళా పోలీసు ఆశాలత, ఎంఎల్‌హెచ్‌పి అపర్ణ, ఏఎన్ఎం రమణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ వి ప్రసాద్‌లో
## ఇడియోపతిక్ హైపర్ టెన్షన్ సదస్సు

**ఆరిలోవ, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, జి ఎం ఆర్ వరలక్ష్మి క్యాంపస్, విశాఖపట్నం వద్ద నేడు ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ అవగాహన కార్యక్రమాన్ని గురువారం 25 న సాయంత్రం 4.30 గంటలకు నిపుణులు ద్వారా జూమ్ సెషన్ నిర్వహిస్తున్నారు. జూమ్ సదస్సు లో పాల్గొనుటకు ఐడి: 4068102633 పాస్ వర్డ్ : LVPEI ఏ2025. వ్యక్తిగతంగా మరియు ఆన్ లైన్ లో పాల్గొనవచ్చును. ఈ సదస్సు ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ పైన అవగాహన కలిగిస్తుంది " నాట్ జస్ట్ ఎ హెడ్ క్ " అనే అంశాన్ని ప్రచారం చేస్తుంది. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ వ్యాధి లక్షణాలు అతి సాధారణంగా కనిపించి నప్పటికీ వాటి తీవ్రమైన మార్పులను సకాలం గుర్తించి సరియైన చికిత్స అందించటం చాల ముఖ్యమని, లేకుంటే దృష్టి లోపం తోపాటు, ఒకోసారి అంధత్వం కూడ సంభవించవచ్చునని వారు తెలిపారు. అందువలననే ఈ వ్యాధి పట్ల ప్రజలకు వృత్తిపరమైన అవగాహన పెంపొందించుటకు, రోగ నిర్ధారణ పట్ల ముందస్తు చికిత్సలను ప్రోత్సహించుట తగ్గించుటకు ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వారు ఈ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించండి : 9989130882, 8099512020.

## స్వస్తినారి స్వశక్తి పరివార్ శిబిరం



**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం మాధవధారలో యుపిహెచ్‌సి, 51వ వార్డు, అంబేద్కర్ కాలనీ వద్ద స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ – ఆరోగ్యవంతమైన మహిళలు, శక్తివంతమైన కుటుంబాలు కార్యక్రమం భాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నార్త్ ఆఫీస్ ఇంచార్జ్ శ్యామల దీపిక , సునీల్ అగర్వాల్, బీజేపీ నాయకురాలు పద్మజ , బంగారు రాజు , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఆరోగ్య శిబిరంలో సునీల్ అగర్వాల్ వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మహిళలకు ఆరోగ్యంగా ఉండడం, అవసరమైతే ఏ సమస్యలైనా ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి తెలియజేయాలని సూచించారు. అనంతరం పౌష్టికాహార పంపిణీ పరిస్థితులు, అందజేస్తున్న విధానం, లబ్ధిదారుల సంఖ్య వంటి అంశాలను పరిశీలించారు.

# ముంబై పోర్ట్ ఛైర్‌పర్సన్‌గా అంగముత్తు

## -విశాఖపట్నం పోర్ట్ చైర్ పర్సన్‌గా అదనపు బాధ్యతలు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ ఎం. అంగముత్తును ముంబై పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ గా నియమిస్తూ కేంద్ర పోర్టులు నౌక మరియు జల రవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ముంబై పోర్ట్ చైర్ పర్సన్ గా ఆయన ఈ నెల 22న బాధ్యతలు స్వీకరించారు. ఎం. అంగముత్తు 2023 నుండి 2025 వరకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ గా సేవలందించారు. ఆయన పదవీకాలంలో, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (విపిఎ)కు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. వరల్డ్ బ్యాంక్ ప్రదానం చేసిన కంటెయినర్ పోర్ట్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ అవార్డ్స్‌లో 19వ స్థానం దక్కించుకుంది. విశాఖపట్నం పోర్ట్ చరిత్రలోనే గరిష్టంగా 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహించడం ద్వారా మరో మైలురాయి సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల సమన్వయంతో పోర్ట్ అభివృద్ధితో పాటు విశాఖపట్నం నగర సుందరీకరణకూ ప్రాధాన్యతను ఇచ్చారు. ఆయన చైర్ పర్సన్ గా ఉన్న సమయంలో పలు ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టారు. పార్కులు, రోడ్లు, మీడియన్ల అభివృద్ధి చేయడంతో పాటు నగర పరిసరాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విశాఖపట్నం పోర్ట్ దేశంలోని అన్ని ప్రధాన పోర్టులతో పోటీపడి స్వచ్ఛత అవార్డ్స్‌లో మొదటి స్థానం సాధించింది. "ఒక మిలియన్ ప్లాంటేషన్ కార్యక్రమం" కింద ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు,



కళాశాలలు మరియు పొరుగు జిల్లాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కోవలోనే డా ఎం అంగముత్తు సేవలను గుర్తించి కేంద్ర మంత్రిత్వ శాఖ ఆయనకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ గా అదనపు బాధ్యతలను ఈ నెల 22న అప్పగించారు. ఈ బాధ్యతలు ఆరు నెలలపాటు లేదా కొత్త చైర్మన్ నియామకం జరిగే వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతాయి.

# భిక్షాటనతో నిరసన తెలిపిన చిరు వర్తకులు

## - మధురవాడలో రోజు రోజుకు ఉధృతంగా మారుతున్న పోరాటం



**మధురవాడ, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మమ్మల్ని, యాచకులుగా మార్చ వద్దని మా కుటుంబాలను రోడ్ల పాలు చేయవద్దని చిల్లర వర్తకులు, తోపుడు బండ్ల కార్మికులు వినూత్నంగా నిరసన కార్యక్రమం జోన్ 2 కార్యాలయం వద్ద బుధవారం చేపట్టారు. పల్లాలు పట్టుకుని బాబ్బబ్బ బాబు, ధర్మం చేయండంటూ నిరసన చేపట్టారు. సీఎం చంద్రబాబు నాయుడు మమ్మల్ని యాచకులను చేయవద్దని, మాకుటుంబాలను రోడ్ల పాలు చేయవద్దని, మా ఉపాధిని కాపాడాలని, రక్షణ కల్పించాలని నినాదాలతో మారుమ్రోగించారు. జోనల్ కమిషనర్ ఇచ్చిన మాట ప్రకారం తాత్కాలికంగా మా చిరు వర్తకం నిర్వహించు కోవడం కోసం చర్చించాలని కోరారు. ఎంతకీ కమిషనర్ రాకపోవడంతో వర్తకులు సేవా రహదారిపై బైటాయించారు. పీఎం పాలెం పోలీసులు వెంటనే చేరుకుని సి ఐ టీ యు నాయకులు డీ అప్పలరాజు, పీ రాజు కుమార్ ను మరికొందరిని అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. భాదితులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులతో తీవ్ర వాగ్వివాదం జరిగింది. చివరకు అప్పలరాజు పీ రాజు కుమార్ లను బలవంతంగా అరెస్టు చేసి జీపు ఎక్కించారు. ఆగ్రహం చెందిన కార్మికులు జీపు ఎదురుగా బైటాయించారు. జోనల్ కమిషనర్ తో మాట్లాడి పిలిపిస్తామని హామీ ఇవ్వడం తో కమిషనర్ ఛాంబర్ వద్ద బైఠాయించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే జీపు నుండి దించివేశారు. ఆందోళనలో ఉన్న వర్తకులు ఎంతకీ జోనల్ కమిషనర్ రాకపోవడంతో పెద్ద ఎత్తున నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్, టీడీపీ అధినేతలు చిరు వర్తకులు పట్ల తీవ్ర మైన జులుం ప్రదర్శించారని అన్నారు. ఏ పూటకా పూట అప్పులతో వర్తకం చేసుకుంటు జీవించే వాళ్ళను తీవ్రంగా దెబ్బతీసారని అన్నారు. అరువులు తెచ్చుకున్న సరుకులు పాడైపోయి తీవ్రంగా నష్టపోయారని తెలియ జేశారు. ఒక వైపు అరువులు ఇచ్చిన శావుకార్లు, మరో వైపు రోజువారీ అప్పులు ఇచ్చే వారు ఒత్తిడితో మానసిక వేదనకు గురి అవుతున్నారని అన్నారు. కుటుంబాలు ఎలా గడుస్తాయని అధికారులను, పాలకులను ప్రశ్నిస్తున్నామని అన్నారు. హాకర్ల జోన్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు తాత్కాలికంగా నైనా మా స్థలాలో మా వర్తకం చేసుకొ నివ్వాలని కోరారు. లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ప్రాంతాల చిరు వర్తకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.ఎస్.ఎస్ డే




**తగరపువలస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల లో ఈరోజు నేషనల్ ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. అలాగే ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ జె.ఎన్.టి.యు, గురజాడ యూనివర్సిటీ విజయనగరం వెళ్లి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ చేతుల మీదుగా యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగినది సుమారుగా 200 మొక్కల వరకు విద్యార్థులు మరియు అధ్యాపకులు నాటడం జరిగింది. ఈ కార్యక్రమము ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ మరియు డైరెక్టర్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు. ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ , సాయి మణి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ

**గాజువాక, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. బానోజి తోటలోని వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు.



# శాఖ నగర సుందరీకరణకే ఆపరేషన్ లంగ్స్.

## - క్లారిటీ ఇచ్చిన జీవీఎంసీ కమిషనర్
## - వ్యాపారం కోల్పోయిన వారికి ప్రత్యేక జోన్లు కేటాయింపు
## - 21 జోన్లలో 18000 మంది వీధి వ్యాపారులకు అవకాశం

**జీవీఎంసీ చేపట్టిన ఆపరేషన్ లంగ్స్ పై పై ఎవరి వాదన వారిది.. అధిక శాతం ప్రజలు ఆపరేషన్ లంగ్స్ వర్షం వ్యక్తం చేస్తుంటే, దుకాణాలు కోల్పోయిన వ్యాపారులు మాత్రం పెదవి విరుస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఈ ఆపరేషన్ నిర్వహించడం అంతర్యం ఏమిటి అనే వాదన కూడా వినిపిస్తుంది. అయితే ఆపరేషన్ లంగ్స్ పై భిన్న స్వరాలు వినిపిస్తున్న వేళ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. స్ట్రీట్ వెండర్స్ లో అనేక అపోహలు అనుమానాలు తలెత్తుతున్న వేళ కమిషనర్ వాటిని నివృత్తి చేశారు. ఇటు నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా... అటు వ్యాపారులు నష్టపోకుండా ఉండేలా రూపొందించిన కార్యాచరణను కూడా కమిషనర్ వెల్లడించారు.. ఈ నేపథ్యంలోఆపరేషన్ లంగ్స్ పై సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం.**

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



గత కొద్ది రోజులుగా విశాఖ ప్రజల్లో ఎక్కడ చూసినా ఆపరేషన్ లంగ్స్ పై చర్చ జరుగుతుంది.. ఆపరేషన్ లంగ్స్ పై కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా మరి కొంత మంది ఆపరేషన్ లంగ్స్ నగరానికి మంచిదేనని గట్టిగా చెబుతున్నారు. వాస్తవానికి విశాఖ నగరంలో ఫుట్ పాత్ లపై ఆక్రమణలను ప్రక్షాళన చేపట్టడానికి జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ చేపట్టింది. ఇందులో భాగంగా జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం నిబంధనల విరుద్ధంగా ఫుట్పాతులపై రహదారులపై దుకాణదారులు ఏర్పాటు చేసుకున్న దుకాణాలను తొలగించారు. వందలాదిగా దుకాణాలు తీసివేయడంతో దానిపై ఆధారపడే వర్తకులు అందులో కూడా దిగారు. అయితే దుకాణదారులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారికి ప్రత్యేక జోన్స్ ఏర్పాటు చేసి అందులో అవకాశం కల్పిస్తామని జీవీఎంసీ చెప్తుంది..

### అసలు ఎందుకు ఆపరేషన్ లంగ్స్

ఇప్పటికిప్పుడు అత్యవసరంగా ఆపరేషన్ లంగ్స్ నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటి అన్న ప్రశ్న వినపడుతుంది. వాస్తవానికి గతంలో కూడా ఫుట్పాత్రుపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని జీవీఎంసీ కౌన్సిల్లో ఆమోదించినప్పటికీ అది ఆచరణ లోకి రాలేదు. అయితే ఇటీవల కౌన్సిల్లో ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని తీర్మానం చేశారు. ఇందులో భాగంగానే ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రజల కోసం కోట్లాది రూపాయలతో ఏర్పాటుచేసిన ఫుట్పాతులు ప్రజలకే కేటాయించాలన్నదే ఈ ఆపరేషన్లో ప్రధాన లక్ష్యం. మరోవైపు కొంతమంది వ్యాపారం ఫుట్ పాత్ లతో పాటు, రహదారులను సైతం ఆక్రమించుకొని విచ్చలవిడిగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫలితంగా సామాన్య ప్రజలు నడవడానికి ఫుట్ పాత్ లు లేక రహదారిపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో అనేక సందర్భంలో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా నిత్యం వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ అంశాలని పరిగణలోకి తీసుకొని ఆపరేషన్ లంగ్స్ ను కొనసాగిస్తున్నారు. వీటితోపాటు ప్రధానంగా విశాఖ నగర సుందరీకరణను దృష్టిలో ఉంచుకొని ఈ ఆపరేషన్ చేపట్టినట్టు కమిషనర్ ఇప్పటికే తెలిపారు.

### 21 జోనులో 18,000 మంది వ్యాపారులకు అవకాశం..

ఆపరేషన్ లంగ్స్ కారణంగా వ్యాపారాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యేక జోన్లు కేటాయించి అవకాశం కల్పిస్తామని కమిషనర్ ఇచ్చిన హామీని అమలకు శ్రీకారం చుడుతున్నారు. ఇందులో భాగంగా ఆపరేషన్ లంగ్స్ లో దుకాణాలు కోల్పోయిన 18 వేల మందిని గుర్తించారు. వారికోసం నగరంలోని 21 టౌన్ వెండింగ్ జోన్లను కేటాయిస్తున్నారు. దీనిపై జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. త్వరలోనే దుకాణం కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఈ జోనుల్లో అవకాశం కల్పించేలా అన్ని చర్యలు చేపడుతున్నట్టు జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. అయితే వీలైనంత త్వరగా ఈ జోన్ కేటాయించి తమకు దుకాణాలు ఇప్పించాలని వీధి వ్యాపారులు కోరుతున్నారు.




## సంబరాలతో ఊరంతా సందడి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ శ్రీకోటదుర్గమ్మతో పాటు పురాటాలపోలమ్మ, గట్టుపోలమ్మ, గారమ్మ తల్లి, నీలమ్మ తల్లి ఆలయాలు భక్తులతో సందడిగా కనిపించాయి. మహిళలు వేకువ జాము నుంచి అమ్మవారి ఆలయాలు చుట్టూ తిరుగుతు మొక్కులు చెల్లించుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో శ్రీకోట దుర్గమ్మ సంబరాలను సామూహిక చేయడంతో పట్టణమంతా పండగ వాతావరణం కనిపించింది. గాయత్రీ నగర్, మురళీ మోహన్ నగర్, సత్యసాయి దుర్గా నగర్ తదితర ప్రాంతాలు జాతరను తలపించాయి. వీధుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారి ఘటాలతో సంబరాలు సాగుతుండగా.. అమ్మ బయలెల్లెందన్న ఉత్సాహం భక్తుల్లో కనిపించింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోలాటలు, పులివేషాలు, డబ్బులు వాయిద్యాలు సందడి అంబారాన్ని అంటాయి.

# జలపాతాన్ని మరింత అభివృద్ధి చేయాలి

### – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి



**సీతంపేట, సెప్టెంబరు 24 (మేజర్ న్యూస్) :** మెట్టుగూడ జలపాతాన్ని మరింత అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జలపాతం సందర్శనకు విచ్చేసే పర్యాటకులు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి సదుపాయం, సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటుచేయాలని సూచించారు. జలపాతం పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉండాలని, ఎటుచూసిన పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం కనిపించాలని తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం సీతంపేట మండలంలోని మెట్టుగూడ జలపాతాన్ని కలెక్టర్ సందర్శించారు. మెట్టుగూడ జలపాతం పర్యాటకంగా మంచి ప్రదేశం అని అన్నారు. మంచి ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పర్యాటక ప్రాంతాలు అందిస్తాయని కలెక్టర్ చెప్పారు. సీతంపేట చుట్టుపక్కల ప్రకృతి సోయగాలతో కూడిన సుందరమైన జలపాతాలు ఉన్నాయని, వీటిని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులతో పాటు మరిన్ని సదుపాయాలు కల్పించడం ద్వారా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

అనంతరం మెట్టుగూడ వద్ద గల పీఎం జన్ మాన్ కింద నిర్మితమవుతున్న గృహాలను కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన త్వరగా గృహ నిర్మాణాలను పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

**మనుమకొండ గ్రామం అభివృద్ధికి కృషి – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి**

నీతి అయోగ్ ద్వారా ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద ఆదర్శ గ్రామంగా ఎంపికైన భామిని మండలంలోని మనుమకొండ గ్రామం అన్ని విభాగాల్లో అభివృద్ధి పథంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఐటిడిఏ మీటింగ్ హాల్లో భామిని మండలానికి చెందిన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యంపై దృష్టి పెట్టి వీధులన్నీ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. నీతి అయోగ్ సూచించిన 40 సూత్రాలను అమలు చేయాలని సూచించారు. నీతి అయోగ్ ద్వారా మంజూరైన మోడల్ అంగన్వాడి భవనాలు త్వరితగతన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా మిగిలిన శాఖలకు సంబంధించి మంజూరైన అన్ని పనులు ప్రారంభం కావాలని అన్నారు. గ్రామంలోని అందరికీ ఆరోగ్య కార్డులు ఉండాలని అన్నారు. అదే విధంగా భామిని మండలంలో ప్రతి గ్రామానికి స్మశానవాటిక ఉండాలని సూచించారు. ప్రతీ చెరువును ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి చేయాలని అన్నారు. కొత్తగా ఫారం పాండ్ పనులను చేపట్టాలని సూచించారు. వాణిజ్య పంటలను ప్రోత్సహించాలని అన్నారు. గ్రామాల్లోని సర్పంచులతో సమావేశం నిర్వహించి వారి గ్రామాలకు అవసరమయ్యే అభివృద్ధి పనుల ప్రణాళికను తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భామిని తహసిల్దార్, ఎంపీడీవో

## డోలి గ్రామాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

### – జిల్లా కలక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి



**సీతంపేట సెప్టెంబర్ 24మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ ద్వారా చేపడుతున్న రోడ్డు పనుల్లో డోలి గ్రామాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సీతంపేట ఐటిడిఏ పర్యటనలో భాగంగా ఐటిడిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డోలి గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గిరిజన గ్రామాల్లో పదో తరగతి పాసైన విద్యార్థులు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ కళాశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గిరిజన విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని సూచించారు. వైద్యశాఖకు సంబంధించి మలేరియా, టిబి, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఏపీఓ చిన్న బాబు ఈఈ రామాదేవి,డి ఈ ఈ నాగభూషణ్, పిఏఓ వెంకట గణేష్, జిసిసి మేనేజర్ డి.కృష్ణ, సూపర్ రెండెంట్ అప్పా రావు, డిపిఓ సతీష్, ఇతర అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరాయ కాల్వకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

### – సిపిఎం , రైతుల పోరాటానికి దిగివచ్చిన అధికారులు

### – స్పందించిన అధికారులకు వందనాలు





**మక్కువ, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) :** మక్కువ మండలం పరిధిలో గల వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు సంబంధించి 19 ఎల్ కాల్వను ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఈనెల 19వ తేదీన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగనాయుడు ఆధ్వర్యంలో ఆయకట్టు రైతులు వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ పరిధిలోగల ఆర్బిసి పరిధిలో గల 19 ఎల్ కాలువ మరమ్మతులు పనులు చేయాలని కాల్వ తీరని పరిశీలిస్తూ నిరసన తెలిపారు. ఈ కాల్వ పరిధిలో చివర ఆయికట్టుకు వరకు సిపిఎం నాయకులు కొల్లి గంగు నాయుడు ఆధ్వర్యంలో రైతంగం నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు , ఆయకట్టు రైతుల నిరసనకు ప్రాజెక్ట్ స్పందించారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు యుద్ధ ప్రాతిపదికన యంత్రాలు సహాయంతో కొండంబుచ్చంపేట నుంచి శాంతిశ్వరం పక్కి వాని చెరువు వరకు 19 పూడికలు , పిచ్చి మొక్కలు తొలగించి సాగునీరు పొలాలకు చేరే విధంగా బాగు పనులు చేపట్టారు. తమ నిరసనకు స్పందించిన ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులకు సిపిఎం నాయకులుతో పాటు రైతులు అభినందనలు తెలిపారు. ఇలాగే ప్రాజెక్టు పరిధిలో గల కాలువలన్నీ మరమ్మత్తులు చేపట్టి చివరి ఆయికట్టు వరకు సాగునీరు నీరు అందించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీఅన్నపూర్ణాదేవి అలం కారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అదే విధంగా మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆల యంతో పాటు రావుపల్లి,నాగూరు, శివ్వాం, రావివలస, పెద్దూరు, తది తర గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీదుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్ర మాలు జరుగుతున్నాయి.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీదుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుమ్మ లక్ష్మీపురంలో బుధవారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కళాశాల ఎన్ ఎస్ ఎస్ పివోలు డి.రామయ్య, ఏ.శ్రీవాణిల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు.

ఎస్సే రైటింగ్, ఎలక్యూషన్,స్కిట్, రంగోలి మరియు పోస్టర్ ప్రజెంటేషన్ లను నిర్వహించి దీనిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా స్థానిక గవర్న మెంట్ హాస్పిటల్లో పలువురు ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్ కోఆర్డినేటర్ స్వరూప, కల్పన, ప్రభాకర్ రావు, తులసి సత్యరావు, ప్రభాకర్ రావు, చిన్నారావ్, జమ్మయ్య రాజు, కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో శ్రీ కోటదుర్గ అమ్మవారు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర ఆరాద్య దైవం శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయం లో దసరా శరవనవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కోటదుర్గమ్మ 3 వ రోజు శ్రీ అన్నపూర్ణ దేవిగా దర్శనం ఇస్తున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణధికారి వివి సూర్యనారాయణ ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## శాసనమండలిలో నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలు తగవు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** శాసన మండలిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలు తగవని వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనువాసరావు చెప్పారు. నెల్లిమర్ల ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాసన మండలిలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణపై చర్చిస్తున్న సందర్భంలో నారా లోకేష్ మహిళని చూడకుండా పరుశపదజాల పదాలు వాడడం తగదన్నారు. మీ తల్లి ఇదే నేర్పిందా మహిళలను అవమాన పర్చమన్నారా అని ప్రశ్నించారు. అలాగే అభివృద్ధిపై జరిగిన చర్చలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్ససత్యనారాయణపై కూడా లోకేష్ మాట్లాడిన మాట్లు విమర్శకు దారి తీసిందన్నారు. చేతనైతే అభివృద్ధి చేసి చూపాలని చెప్పారు. వైసిపి హయాంలో మంజూరై నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు.

## మహిళా ఆరోగ్యానికి స్వస్థ నారీ, సశక్తి పరివార్ అభియాన్, ఆడబిడ్డల ఆరోగ్యం పదిలం



**బొబ్బిలి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** మండలం లోని శివడవలస గ్రామ సచివాలయం లో బుధవారం స్వస్థ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు, శివడవలస గ్రామ సర్పంచ్ వెంగళ లక్ష్మీ రాణి, వెంగళ నారాయణరావు ఆధ్వర్యంలో స్వస్థ నారీ,సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం.తనూజ మాట్లాడుతూ ఓపి150 మంది కి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మహిళల ఆరోగ్యం,పోషకాహారం,మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. డే వేడుకలు




**బాడంగి, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్.ఎస్.ఎస్. డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. (జాతీయ సేవా యోజన) ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సి.హెచ్. విజయ కుమారి మాట్లాడుతూ, ఎన్.ఎస్.ఎస్. ద్వారా విద్యార్థుల్లో సమాజ సేవా స్ఫూర్తి, సామాజిక బాధ్యతా భావం పెంపొందుతుందని తెలిపారు. సమాజంలో మార్పు తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నది ఎన్.ఎస్.ఎస్. ప్రధాన లక్ష్యమని వివరించారు.అలాగే ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్–2 డి. సూర్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి స్వచ్ఛంద సేవా భావంతో ముందుకు వస్తే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు పాఠశాల, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణ వంటి రంగాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు దీని పై వారంతా ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఎన్.ఎస్.ఎస్. డేను విజయవంతం చేశారు.

## తెంటు సమక్షంలో టీడీపీలో చేరిన గూడెపు వలస ఎంపీటీసీ పూడి సింహాచలం



**బాడంగి, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని గూడెపు వలస ఎంపీటీసీ పూడి సింహాచలం, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు పూడి ఆనందరావు తమ అనుచరులతో కలిసి బుధవారం బొబ్బిలి కోటలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు సమక్షంలో వారంతా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా రావివలస గ్రామానికి చెందిన ఏగిరెడ్డి తవిటినాయుడు, పూడి సత్యం, మూడడ్ల పైడితల్లి, మూడడ్ల సింహాచలం, పూడి శంకరరావు, రెడ్డి లక్ష్మణరావు, ఏగిరెడ్డి ఏసు, డొంకాడ రవిబాబు, సింహాద్రి గణపతి, పూడి భాస్కరరావు, పూడి చంటి నాయుడు తదితరులు కూడా టీడీపీలో చేరారు. వారందరికీ తెంటు లక్ష్మునాయుడు పార్టీ కండువాలు కప్పిసాదరంగా ఆహ్వానించారు. నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు తమను ఆకర్షించాయని తెలిపారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న ఇరువురు నాయకుల పనితీరు నచ్చి టీడీపీని ఎంచుకున్నామని చెప్పారు. పార్టీ బలోపేతానికి కట్టుబడి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, బాడంగి వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పాల్తేరు పి.ఎసి.ఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్ నాయుడు, ఎంపీటీసీ యెజ్జల లక్ష్మి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం : స్త్రీ శిశు సంక్షేమ పర్యవేక్షకరాలు తాడ్డి



**మెరకముడిదాం సెప్టెంబరు 24 మేజర్ న్యూస్ :** తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉండటం వలన ఆ పాలు బిడ్డకు ఇవ్వడం శ్రేయస్కరం అని స్త్రీ శిశు సంక్షేమ పర్యవేక్షకరాలు తాడ్డి. శ్రీదేవి అన్నారు. బుదవారం మండలంలో గల గర్భాం పి.హెచ్.సి ఆవరణలో స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఆరు నెలల వరకూ తల్లి పాలు కొనసాగిస్తూ, ఆరు నెలలు పూర్తి అయిన వెంటనే అనుబంధ పోషకాహారం ఇవ్వాలన్నారు. తక్కువ ఖర్చుతో కూడుకున్న ఆహార పథకాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ లో రాగులు, నువ్వులు,స్థానికంగా లభించే ఆహార పదార్థాలు, ఆకుకూరలు తదితర పోషకాలు గల పదార్థాలను ఎగ్జిబిషన్ గా పెట్టారు. ఈ పదార్థాల్లో ఉన్న పోషకాలను తల్లులుకు గర్భిణీలకు వివరించారు. శ్రీదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాతంవలసలో స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్.!





**మెరకముడిదాం సెప్టెంబరు 24 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శాతంవలసలో ఆరోగ్య శిబిరము వైద్యాధికారి డాక్టర్ అజిత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ముఖ్యంగా"ఆడ బిడ్డల ఆరోగ్యం పదిలం" కోసం నిర్వహించే ఈ శిబిరాలు ప్రతీ రోజూ గ్రామాల లో జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా బుధవారం శాతం వలస లో నిర్వహించారు. అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ టెస్టులు,రక్త పోటు, మధుమేహం, నోటి కాన్సర్, రొమ్ము క్యాన్సర్ , గర్భాశయ కాన్సర్, పోషణ అభియాన్ , ఈట్ రైట్ సరైన ఆహారం తీసుకోవడం వలన వచ్చే అనారోగ్య సమస్యలు, తల్లీబిడ్డల సేవలు వయో వృద్ధుల ఆరోగ్య పరీక్షలు , కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు , క్షయ వ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు మొదలగు వాటిపై స్క్రీనింగ్ నిర్వహించడమైనది. ఈ క్యాంప్ నందు 115 మంది కి వైద్య పరీక్షలు చేయడమైనది. ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలు – 8 మంది, వ్యాధి నిరోధక టీకాలు– 4 గురు , బీపీ –42, దయాబెటిస్ –34. కౌమార బాలికలు –21 మందికి , కంటి సమస్యలు – 9 మందిని గుర్తించడమైనది. చిన్న రుగ్మతలు – 13మంది కి చికిత్స చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టరు కె. అజిత్ బాబు , ఎమ్ ఎల్ హెచ్ పి లక్ష్మీ చంద్రిక స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్ రామ శివ, ఎంపిటిసి కర్రి.కృష్ణ సూపర్ వైజర్స్, ఎ ఎన్ ఎం లు, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

## మండలంలోపలు గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేసిన డివిజినల్ పంచాయతీ అధికారి



**లక్క వరపు కోట సెప్టెంబర్ :** విజయనగరం డివిజనల్ పంచాయితీ అధికారి ఆర్.శిరీషా రాణి బుధవారం మండలం లోని కిత్తన్నపేట శ్రీ రాంపురం గ్రామా పంచాయితీలను ఆకశ్మికముగా సందర్శించి, ఇంటి–ఇంటి చెత్త సేకరణను పరిశీలించారు. గ్రామములో ప్రజలకు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ తడి–పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చెత్త నుండి సంపద కోసం నిర్మించిన షెడ్డును సందర్శించి, షెడ్డు వద్ద వర్మీ కంపోస్టు తయారీ చేయు విషయమై పంచాయితీ కార్యదర్శికి అలాగే పారిశుధ్య కార్మికులకు సూచనలు జారీచేసియున్నారు. ప్రస్తుతము వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున గ్రామములో పారిశుధ్యం మరింత మెరుగుపర్చాలని, ప్రతిరోజూ ప్రజలకు క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

పంచాయతీలలో పారిశుధ్య పనులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అలాగే శ్రీ రాంపురం లోగ్రామం లో జరుగతున్న స్వామిత్ర.సర్వే తీరును పరిశీలించి పూర్తి స్థాయిలో జిటి అలాగే ఈజికె పి పి ఎం లకు గడువు తేది లోపు వేక్టోరిజషన్ పూర్తి చేయాలి అని పంచాయతీ అధికారులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇతర సిబ్బంది కీ సూచించారు డివిజనల్ పంచాయితీ ఈ కార్యక్మములో కిత్తన పేట సర్పంచ్ .దుక్క వెంకటరావు గారు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్, పంచాయితీ కార్యదర్శి శైలజచంద్ర కళ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రీ అవతారంలో అమ్మవారి దర్శనం



**చీపురుపల్లి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** దేవీ నవరాత్రులు మూడవ రోజు సందర్భంగా చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, ఉద్యోగులు, స్థానిక భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు, చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, నిర్వాహకులు ఈవో బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పి4 విధానంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అధిగమించాలి : ఎంపిడిఓ అల్లు



**బొబ్బిలి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పి4 కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అల్లు భాస్కరరావు మాట్లాడుతూ పి4 విధానంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అధిగమిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. పి4 విధానంపై మండలానికి చెందిన సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని చెప్పారు. పి4 పాలసీ 2047వ సంవత్సరం వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ విధానంలో భాగంగా గ్రామాల్లో బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించాలని సూచించారు. ఒక్కో ఉద్యోగి 20 కుటుంబాలను పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శుల గుర్తింపుపై రిసోర్స్ పర్సన్లు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, మహిళా పోలీసు లు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట వలస గ్రామంలో ఫోషణ్ మహ కార్యక్రమం



బొబ్బిలి, సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ : పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా బుధవారం మెట్టవలస సచివాలయంలో సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లో సీడీపీఓ జె. విజయలక్ష్మి తల్లులతో మాట్లాడుతూ తల్లి గర్భం దాలిచిన నుండి బిడ్డకు రెండు సంవత్సరాలలోపు పిల్లలకు తీసుకోవలసిన ఆహారం గురించి అవగాహన కలిగించడం జరుగింది. ఆహార పదార్థాలు స్టాల్ ఏర్పాటు చేసి చెప్పడమైనది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పి మాధవ్,.మెడికల్ ఆఫీసర్ వంశీ, హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్ళు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## స్వమిత్ర లబ్దిదారులకు త్వరలోనే పట్టాలు

### – డీఎల్డీవో కిరణకుమార్



**రామభద్రపురం, సెప్టెంబరు 24 (మేజర్ న్యూస్) :** స్వమిత్ర కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు 3 నెలల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నటు డీఎల్డీవో కే. కిరణ్కుమార్ తెలిపారు. వ ఎండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బొబ్బిలి, రామభద్రపురం, బాడంగి, తెర్లాం, గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 2వ విడతగా స్వమిత్ర కింద 80 గ్రామాలను గుర్తించి 45 వేల 586 ఇళ్ల వివరాలు నమోదు చేశామన్నారు. ఇప్పటికే 98 శాతం డేటా పూర్తిచేశామని, 80 శాతం కంప్యూరైజ్డ్ పనులు చేశావ ఎన్నారు. గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా ఇళ్లకు పూర్తి హక్కులు కల్పించడమే స్వమిత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే 7 మండలాల్లో 3-4 కింద 13 వేల 700 కుటుంబాలు గుర్తించామని తెలిపారు. వీరికి కొంతమందిని బంగారు కుటుంబాలుగా 976 మందిని ఎంపిక చేశామని, ఇందుకోసం 1156 మార్గదర్శకులు వచ్చారని తెలిపారు. అలాగే ఈ ఏడాది ఈ ఏడు మండలాల్లో రూ.3 కోట్ల 89 లక్షల ఇళ్ల పన్నులు లక్ష్యంగా పెట్టుకున్నామని, మార్చి నెలాఖరునాటికి వీటిని వసూళు చేయనున్నామన్నారు. అలాగే గతంలో కాకుండా ఇళ్ల పన్నులను స్వర్ణ పంచాయతీ వెబ్సైట్ ద్వారా తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఇన్చార్జ్ ఎంపీడీవో సన్యాసిరావు, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ పాల్గొన్నారు.

## మల్లి వీడు కళ్ళేపల్లి గ్రామాలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం



**లక్క వరపు కోట సెప్టెంబర్ :** మండలం లోని మల్లి వీడు కళ్ళే పల్లి గ్రామాలో బుద వారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ కార్యక్రమం లో బాగంగా ప్రత్యేక వైద్య శిబిరము ఎల్ కోట పి ఎచ్ సి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఇతర నాయకుల పర్యవేక్షణ లో నిర్వహించడం జరిగింది కళ్ళే పల్లి ఈ శిబిరం లో మహిళ లు పిల్లలు వృద్ధులు బాలింతలు మొత్తం గా 160 మంది పాల్గొన్నారు అలాగే మల్లి వీడు గ్రామం లోజరిగిన శిబిరం లో152 మంది పాల్గొన్నారు ఈ సందర్బంగా మహిళలకు క్యాన్సర్ లక్షణాలు పై అవగాహన కల్పించి ఎటువంటి టెస్ట్ లు చేస్తారో తెలియజేసారు అలాగే 60 ఏళ్ళు నిండిన మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ టెస్టులు టీ బి రక్త హీనత కి సంబందించిన రక్త పరీక్షలు నిర్వహించి రోగ లక్షణాలు వున్నవారికి మందులు ఇచ్చి ఇంజక్షన్ లు వేశారు ఈ కార్యక్రమం లో పి ఎచ్ సి వైద్య సిబ్బం అంగన్వాడీ ఆశ వర్కర్ లు పాల్గొన్నారు మహిళ ఆరోగ్యం గా ఉంటే ఆ కుటుంబం బాగుంటుంది అనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## టిడిపికి పదోవార్డు కౌన్సిలర్ రాజీనామా?



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పదోవార్డు కౌన్సిలర్ నరవ రామలక్ష్మి టిడిపికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. తాను కౌన్సిలర్గా బాధ్యతలు చేపట్టిన నుంచి చులక నగా చూస్తున్నారని ఆమె మనస్థాపం చెందినట్లు తెలిసింది. వార్డులో తనకు తెలియకుండానే బోర్ వెల్ ఏర్పాటు, శిథిలమైన తాగునీటి ట్యాంక్ పునఃనిర్మాణం, రచ్చబండ నిర్మాణ పనులు నగరపంచాయతీ టిడిపి నాయకులు చేపట్టారని ఆవేదనతో పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధపడినట్లు భోగట్టా. ఆఖరికి వార్డు ప్రజలు తనవద్దకు సమస్యలు చెప్పుకోవడానికి కూడా నాయకులు రానివ్వడం లేదని సమాచారం. తాను ఎస్టీ కులస్తురాలునని నాయకులు చులకనగా చూస్తున్నారని స్థానికుల వద్ద చర్చించినట్లు తెలిసింది. ప్రాధాన్యత లేని పార్టీలో తాను ఉండలేనని పార్టీ మారడానికి నిర్ణయించుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## బాడంగి గ్రామంలో సామూహికంగా పలుపత్ర ద్రావణం తయారీ



**బాడంగి, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) :** మండలంలోని బాడంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులు, ఎస్ హెచ్ జి మహిళలతో కలిసి 200 లీటర్ల పలు పత్ర ద్రావణం తయారు చేశారు. ఈ ద్రావణం అన్ని రకాల పంటలకు పురుగులు, తెగుళ్ల నియంత్రణతో పాటు పంటల మెరుగైన ఎదుగుదలకు ఎంతో ఉపయోగకరమని సిబ్బంది వివరించారు. ఎకరాకు 30 లీటర్ల చొప్పున ఈ ద్రావణాన్ని పిచికారి చేయాలని, తద్వారా రైతుల వ్యవసాయ ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. అలాగే, ఈ ద్రావణాన్ని డ్రోన్ల ద్వారా కూడా సమర్థవంతంగా పిచికారి చేయవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ టి.రామలక్ష్మి, ఎఫ్.ఎస్. గౌరమ్మ, ట్రైనింగ్ ఐసీఆర్పీ బి. చిన్నమ్మి, రైతులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయానికి మెగాఫోన్ వితరణ



**బాడంగి, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి వాస్తవ్యులు, సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ చింతపల్లి సత్యారావు బాడంగి గ్రంథాలయ అభివృద్ధికి సహకరించారు. విద్యార్థిని, విద్యార్థుల కోసం నిర్వహించే వేసవి శిక్షణా తరగతులు, పాఠకుల కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు చూసి ఆకర్షితులైన ఆయన, గ్రంథాలయం ఉపయోగార్థం బుధవారం రూ.10,500 విలువ గల మెగాఫోన్ను వితరణ చేశారు. ఈ సందర్భంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "గ్రంథాలయం అభివృద్ధి దిశగా చింతపల్లి సత్యారావు గారి సహకారం ప్రశంసనీయం. మా బాడంగి గ్రంథాలయం తరఫున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని అన్నారు.

## ఆరోగ్య సమాజం అందరికీ అవసరం



**భోగాపురం, సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో ఆరోగ్యం పై ఎవరు దృష్టి సారించడం లేదని ఇలా చేయడం వలన మనిషిలో ఉండే ఇమ్యూనిటీ రోజురోజుకీ క్షీణిస్తుందని భోగాపురం ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవాణి అన్నారు. భోగాపురం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతు గర్భిణీలు, బాలింతలు పుట్టబోయే తరం వారికి పోషక పదార్థాలతో కూడిన ఆహారం ఇవ్వాలని, అప్పుడే వారు పెద్దయ్యాక ఆరోగ్యం వంతులుగా తయారవుతారు అన్నారు. ఇదే ప్రాంతంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

## దుర్గామాత ప్రతిష్టకు రూ.50వేలు ఆర్థిక సాయం.. భక్తి భావం చాటుకున్న బంగార్రాజు



**భోగాపురం, సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ :** భక్తి భావంతో చేసే ప్రతి పని ఆధ్యాత్మిక చింతనలో ఒక భాగమని నిరూపించారు ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు.. మనిషిగా ఉండే ప్రతి ఒక్కరూ సాయపడాలనే గుణం ఉంటే వారు జీవితంలో వర్ధిల్లుతారని ఇదే విశ్వాసం కడవరకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేవీ నవరాత్రులు సందర్భంగా బుధవారం భోగాపురం మండలం పోలిపల్లిలో అమ్మవారి ప్రతిష్ట సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ.50వేలు నగదును విరాళంగా అందజేశారు. నేను చేసే ప్రతి పనిలోని అమ్మవారి ఆశీస్సులు ఉంటాయనే నమ్మకమే నన్ను నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భవానీలు పాల్గొన్నారు.

# పోలీసుల పహారాలో యూరియా..సిగ్గుసిగ్గు!

**– బస్తా ఎరువుకోసం కిలోమీటర్లు బారులు – గంటల తరబడి అన్నదాతల అవస్థలు – క్యూ లైన్లలో వృద్ధులు, మహిళలు కష్టాలు – రైతు ప్రభుత్వమంటే ఇదేనా అంటూ మండిపాటు.!**

మెరకముడిదాం 24 సెప్టెంబరు మేజర్ న్యూస్. మండల రైతన్నలు ఇంత వరకూ పంటను పండించే సాగు నీరు కోసం పోరాటాలు చేయడం చూసాం. కానీ ఇప్పుడు అదే రైతన్న ఎన్నడూ , లేనంతగా ఆ గుప్పెడు బువ్వ పండించటం కోసం బస్తా యూరియా కోసం రైతన్న వీధి పోరాటాలు చేస్తున్నాడు. పంట వేసిన రైతన్నలకు ఎరువులు కోసం ఇంత దయనీయ పరిస్థితి ముందెన్నడూ చూడలేదు. ఇంత వరకూ రైతన్న అన్నమో! రామచంద్ర అనడం విన్నాం. కానీ ఆరుగాలం కష్టపడి పండించే రైతన్నలు యూరియో! రామచంద్ర అంటూ, పొద్దున్నుంచి, సాయంత్రం వరకూ, ఒక బస్తా యూరియా కోసం, పోలీసులు, మండల అధికారుల పహారా మధ్య కాపు కాయడం చూస్తే గుండెతరుక్కుపోతోంది. రైతుసేవలో తరిస్తున్నామని నిత్యం గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం..బస్తా యూరియాకోసం కిలోమీటర్ల పొడవున క్యూలో నిలబెట్టి గంటల తరబడి అవస్థలకు గురిచేయడమేమిటని అన్నదాతలు ఆక్రోశిస్తున్నారు. పిడికెడు ఎరువు సక్రమంగా సరఫరా చేయలేని సర్కారుకు రైతుజపం చేసే అర్హతలేదని మండిపడుతున్నారు. పోలీసులు, వ్యవసాయాధికారుల పహారాలో ఎరువుల పంపిణీ తొలిసారిగా చూస్తున్నామని దుయ్యబడుతున్నారు. మండలంలోని" గర్భాం మేజర్ పంచాయతీ పరిధి"లో బుధవారం యూరియా పంపిణీ దృశ్యాలు చూసేవారి గుండెలు బరువెక్కేలా ఉన్నాయి. యూరియా వచ్చిందని తెలిసి తెల్లవారుజాము నుంచే పంపిణీ కేంద్రంవద్ద రైతులు బారులు తీరారు. సమయం పెరుగుతున్న కొద్దీ క్యూలైను కిలోమీటరు పొడవుకు పెరిగిపోయింది. బారులు తీరిన రైతుల్లో వృద్ధులు, మహిళలు కూడా ఉన్నారు. చంటిపిల్లల్ని ఎత్తుకున్న తల్లులూ కనిపించారు. కాస్త పక్కకు





వెళ్తే ఎక్కడ యూరియాను కోల్పోతామోనన్న భయంతో ఎక్కడివారక్కడే గంటల తరబడి నిల్చొని నానా అవస్థలు పడ్డారు. ఈ సీను చూసిన అధికారులు రైతుల చుట్టు ముట్టిఎరువులు పంపకం చూసిన వారికి కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించేలా అనిపించింది. వారికి ఏఎస్ఐ, ఇద్దరు ముగ్గురు కానిస్టేబుళ్లు, మండల రెవెన్యూ అధికారి, వ్యవసాయాధికారిణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇలా అందరు మండల అధికారులు యూరియా పంపిణీ సజావుగా సాగేలా పహారా కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. కొన్నిగంటల పాటు నిలుచున్న రైతన్నల్లో ఒకానొక దశలో అసహనం చోటుచేసుకుని స్వల్ప తోపులాట జరగ్గా, అధికారులు అప్రమత్తమవడంతో అంతలోనే సద్దుమణిగింది. నిజానికి, ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదు. కోరినంత ఎరువు సిద్ధంగా ఉండేది. రైతులు ఎప్పుడు కావలస్తే అప్పుడు వెళ్లి విడిపించుకునేవారు. ఇప్పుడా పరిస్థితి ఎక్కడా కనిపించలేదు." దీనంతటికీ కారణం రాజకీయ ఒత్తిళ్లకు వ్యవసాయ అధికారులు మొదట్లో పి ఎ సి యస్ లుకు ఇష్టానుసారంగా యూరియా ను ఇచ్చేయడమే నని రైతన్నలు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికీ కూడా ఒక సొసైటీలో యూరియా నిల్వలు ఉన్నాయని గుస గుసలు వినిపిస్తున్నాయి. అయినా ఆ మండల నాయుకుని కి భయపడి అటు వైపు కన్నెత్తి అధికారులు చూడడం లేదంటే అధికారులు తీరు కు అద్దం పడుతోంది. ఇదిలా ఉండగా యూరియా బంగారంకన్నా గగనమైపోయింది. ఒక్క గర్భాం ఒక్కటే కాదు మండల వ్యాప్తంగా ఇదే తంతు. ఎక్కడ చూసినా యూరియా ముచ్చట్లే. ఏ రైతును కదిపినా ఎరువు కష్టాలే. అదనుకు యూరియా వేయకపోతే పంట ఏమవుతుందోనని దిగులే. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఇక్కడి కూటమి ప్రజాప్రతినిధులు కళ్ళుండీ కబోదుల్లా వ్యవహరిస్తున్నారు. యూరియా కొరత లేనేలేదన్నట్టుగా మాట్లాడుతున్నారు. పెద్దలకు అనేకమార్గాల ద్వారా కావలసినంత ఎరువు ఇళ్లల్లో మూలుగుతోంది. ఎటొచ్చీ రైతులకే కష్టాలు. ప్రభుత్వం ఇప్పటికీ యూరియా కొరత లేదని చెబుతుంటే నవ్వాలో! ఏడవాలో! తెలీని పరిస్థితి. కొరత లేనప్పుడు రైతన్నలు బారులు ఎందుకు తీరతారు? ఇప్పటికైనా, కూటమి ప్రభుత్వం కళ్ళుతెరచి వాస్తవాలను గుర్తించి అన్నదాతల యూరియా కష్టాలను తొలగిస్తే రైతాంగం హర్షిస్తుంది. లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించుకునేందుకు సిద్ధంగా ఉండాల్సి ఉంటుంది.

## పి4పై అవగాహనా సదస్సు




రామభద్రపురం, సెప్టెంబరు 24 (మేజర్. న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 3-4పై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, సచివాలత ఉద్యోగ ఎలతో అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఏంపీడీవో సన్యాసిరావు మాట్లాడుతూ పీ4 యాప్ ఏ విధంగా వాడాలనే దానిపై సూచనలు, సలహాలు అందించారు. అలాగే బంగారు కుటుంబాల దత్తత, సేవలు గుర్తించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మరడ వెంకటరమణ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చౌక్కావు శ్రీరాములునాయుడు, జూనియర్ అసిస్టెంట్ చిట్టూరి శ్రీనివాసరావు, సిబ్బంది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత మానవ హక్కు.. ప్రపంచాన్నిమార్చే శక్తి విద్యదే..




**బొబ్బిలి, సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ :** అక్షరాస్యత అనేది ప్రపంచంలో ఉన్న ప్రతి మానవుని హక్కని రోటరీ జిల్లా చైర్ జె సి రాజు విద్యార్థులకు సూచించారు. రోటరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేసిక్ ఎడ్యుకేషన్ మరియు అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శ్రీ సాయి డిగ్రీ కాలేజీ లో విద్యా అక్షరాస్యత ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాన్నిరోటరీ క్లబ్ కార్యదర్శి కె వి శివ కాంత్ ఆధ్వర్యంలో కాలేజ్ డైరెక్టర్ చుక్క రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అధితిగా పాల్గొన్న రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ ప్రతి వారు ప్రత్యేకించి ప్రతి మహిళ విద్యావంతురాలై ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్ అయిన ఒక మహిళ ఐదుగురు పురుష గ్రాడ్యుయేట్లతో సమాన మన్నారు. చదువుకున్న మహిళ గృహం ఒక ఆదర్శవంత మైనవిశ్వ విద్యాలయం అని అన్నారు , అలాగే వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజాన్ని మార్చగలిగే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు విద్య మనసుకు పదును పెట్టి ఆలోచించగల శక్తిని ఇస్తుందన్నారు. డాక్టర్ సజ్జ అప్పల రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ చేస్తున్న విద్యా కార్యక్రమాలను వయోజన విద్య ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం విద్యార్థులు విద్యా ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు ప్రతిభ కనపరచి న విద్యార్థినులకు బహుమతులను కాలేజీ డైరెక్టర్ చుక్క రమణ చైర్మన్ జె సిరాజు చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు , కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్దెబకాయిలు చెల్లించని షాపులు సీజ్ : కొరడా ఝులిపించిన వీఎంసీ అధికారులు





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ :** నగరపాలకసంస్థ ఆధీనంలో ఉన్న దుకాణాల దీర్ఘకాల అద్దె బకాయిలను చెల్లించని షాపుల లీజుదారులపై అధికారులు కొరడా ఝులిపించారు. అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆధ్వర్యంలో రెవెన్యూ విభాగం ఉద్యోగులు బుధవారం ఐడిఎస్ఎంటి, న్యూ ఐడియస్ ఎంటి షాపింగ్ కాంప్లెక్స్లో అద్దె బకాయిలు ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి తక్షణమే అద్దెలు చెల్లించాలని పట్టుబట్టారు. అధిక మొత్తంలో బకాయి ఉన్న దుకాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ అప్పలరాజు మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధీనంలో ఉన్న దుకాణాల అద్దె లను సకాలంలో చెల్లించాలని అన్నారు. ఇప్పటికే బకాయి ఉన్న వాటికి నోటీసులు జారీ చేశామన్నారు. అయినప్పటికీ చాలామంది స్పందించడం లేదని, తప్పనిసరి పరిస్థితుల్లో లీజుదారుల షాపులను సీజ్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి బకాయిలను త్వరితగతిన చెల్లించాలని ఆయన కోరారు.లేని ఎడల దుకాణాలను వేలం ద్వారా ఇతరులకు మంజూరు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణరంగంలో కార్పెంటర్ల సేవలు మరువలేనివి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ :** కార్పెంటర్స్ డే సందర్భంగా బుధవారం విజయనగరంలో నిర్వహించిన కార్యక్రమంలో యాక్షన్ టెసా కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్లు మరియు సివ్వా జగ్గన్న చెట్టి హార్డ్‌వేర్ కంపెనీ ప్రతినిధులు 350 మంది సీనియర్ మోస్ట్ కార్పెంటర్‌లను సత్కరించారు. ఈ సందర్భంగా యాక్షన్ టెసా ప్యానల్స్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నిర్మాణ పరిశ్రమకు వారి నిశ్శబ్ద సేవలను గుర్తించి కార్పెంటర్లను సత్కరించడానికి ప్రతి సంవత్సరం 'టెసా సలాం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వయసు కారణంగా పని చేయలేకపోతున్న అనుభవజ్ఞులైన కార్పెంటర్లకు కంపెనీ అనేక సంక్షేమ చర్యలు తీసుకుంటోందని శివ జగ్గన్న చెట్టి హార్డ్‌వేర్ కంపెనీ చైర్మన్ శివ నారాయణ మూర్తి మరియు మేనేజింగ్ డైరెక్టర్ శివ జగన్ అన్నారు. అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లిలో రూ.1150 కోట్ల పెట్టుబడితో తన ప్రణాళికను ఏర్పాటు చేసినందుకు యాక్షన్ టెసా కంపెనీకి శ్రీ జగన్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తర ఆంధ్ర ప్రాంతంలోని చాలా మంది యువకులకు కంపెనీలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యాక్షన్ టెసా ఏరియా మేనేజర్ వాసుపల్లి సామ్యూల్ మాట్లాడుతూ, వడ్రంగులకు శిక్షణ ఇవ్వడానికి మరియు కలప పరిశ్రమలో మార్పులను వారికి తెలియజేయడానికి కంపెనీ ప్రతి నెలా సమావేశాలను నిర్వహిస్తుందని అన్నారు.

# పార్వతీపురానికి మరో వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు.ఎమ్మెల్యే విజయచంద్ర



**సీతానగరం, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధిలో ఎప్పుడూ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మరోసారి నిరూపించారు. 2024 సెప్టెంబర్ లో ప్రారంభమైన ప్రతిష్టాత్మక రాయపూర్ – విశాఖపట్నం వందేభారత్ రైలుకు పార్వతీపురంలో హాల్టింగ్ కల్పించక పోవడంపై వెంటనే బెంగళూరుకు పయనమై, రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న ను కలిశారు. దీంతో పార్వతీపురంలో వందేభారత్ నిలుపుదల చేసేలా గంటల వ్యవధిలోనే రైల్వే శాఖ కొత్త షెడ్యూల్ జారీ చేసింది. బుధవారం కూడా అటువంటి ఘటనే చోటు చేసుకుంది. పేద, మధ్య తరగతి వర్గాలకు దూర ప్రాంత ప్రయాణ సౌకర్యం కల్పించేలా అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉద్నా(సూరత్) – బరంపురం అమృత్ భారత్ వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును మంజూరు చేసింది. అయితే... రాయగడ తరువాత విజయనగరం లోనే ఈ రైలును నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించడంతో పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర తోపాటు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంగా ఉన్న పార్వతీపురం, వాణిజ్య కేంద్రంగా ఉన్న బొబ్బిలిలో అమృత్ భారత్ వీక్లీ రైలుకు స్టాపేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిమిత్తం విజయవాడలో ఉన్న ఎమ్మెల్యే బోనెల.. హుటాహుటిన అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు. రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కలిసి, 2 ప్రాంతాల ప్రజల ఆకాంక్ష, డిమాండ్ ను తెలియజేశారు. 30 గంటల్లోనే దాదాపు 1700 కిలోమీటర్లు ప్రయాణించి, దేశానికి పశ్చిమ తీరాన ఉన్న సూరత్ ను తూర్పు తీరంలోని బరంపురం ను కలిపే ఈ రైలు స్టాపేజీ ప్రాధాన్యతను ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన రైల్వే బోర్డు చైర్మన్.. బొబ్బిలి, పార్వతీపురం స్టాపేజీ కల్పించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో గంటల వ్యవధిలోనే కొత్త షెడ్యూల్ ను రైల్వే శాఖ విడుదల చేయడం గమనార్హం.

**ఇకపై నేరుగా.. సూరత్ కు.. :** రైల్వే శాఖ జారీ చేసిన కొత్త షెడ్యూల్ ప్రకారం.. 19021/19022 అమృత్ భారత్ వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఉద్నా నుంచి రాయపూర్, రాయగడ, పార్వతీపురం, బొబ్బిలి మీదుగా బరంపురం మధ్య రాకపోకలు సాగిస్తుంది. ప్రయాణ నిడివి 30.45 గంటలు కాగా.. మొత్తం 31 స్టేషన్లలో స్టాపేజీ కల్పించారు. దీనిపై ఉమ్మడి విజయనగరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాలకు విజయనగరం, విశాఖపట్నం నుంచి కాకుండా.. ఇకపై నేరుగా బొబ్బిలి, పార్వతీపురం నుంచే ప్రయాణాలు సాగించవచ్చని చెబుతున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు బేబినాయన, బోనెల విజయచంద్రకు అభినందనలు తెలియజేశారు.

**మరిన్ని కొత్త రైళ్లు ప్రారంభించాలి :** రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర వివిధ ప్రతిపాదనలు ఆయన ముందుంచారు. పార్వతీపురం నుంచే హైదరాబాద్, తిరుపతికి రోజువారీ ప్రయాణించేలా రైళ్లు, రాయగడ – విశాఖపట్నం డెయిలీ ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ మంజూరు చేయాలని మరో వినతిపత్రం అందజేశారు. అలాగే... పార్వతీపురం రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని.. బెలగాం గేటు వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మించాలని, పార్వతీపురం టౌన్, పార్వతీపురం(బెలగాం) రైల్వే స్టేషన్లను యథావిధంగా కొనసాగించాలని తదితర డిమాండ్లను వినిపించారు. దీనిపై రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అనుమతులు లభిస్తాయని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పార్వతీపురం నియోజకవర్గ ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అడిగిన వెంటనే స్టాపేజీ అనుమతులు మంజూరు చేసిన రైల్వే ఉన్నతాధికారులు, రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ




**సీతానగరం, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి ఎస్. అవినాష్ ఆధ్వర్యంలో పణుకుపేట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నానో యూరియా వాడకం . ప్రయోజనాలు రైతులకు ఆయన నానో యూరియా వాడకం గురించి వివరంగా వివరించారు. సాంప్రదాయ యూరియా కంటే నానో యూరియా ఎక్కువ ప్రభావవంతమైనదని, 500 ఎమ్ ఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి వాడటం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని, నేరుగా ఆకుల ద్వారా మొక్కకు పోషకాలు లభిస్తాయి. నానో యూరియా వాడకం ద్వారా పంట దిగుబడి పెరుగుతుంది. భూమి, నీటికాలుష్యం తగ్గుతుంది. ఎక్కువ రోజుల పాటు పత్రహరితం నిలబడును. తక్కువ ఖర్చు వల్ల నికర ఆదాయం పెరుగును. పంట ఉత్పత్తి నాణ్యత పెరగడం, సరైన మొతదు వల్ల రసం పీల్చు పురుగు ఉధ్రుతి తగ్గును వంటి ఉపయోగాలు ఉంటాయని వరి గట్లపై కందుల సాగు వరి గట్లపై కందులు నాటడం వల్ల రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. ఈ పద్ధతి వల్ల భూమిని మరింత ఉత్పాదకంగా వినియోగించుకోవచ్చని, దీని వల్ల రైతుల స్థూల విలువ వృద్ధి పెరుగుతుందని వెల్లడించారు. అనంతను రైతులు మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ కొత్త పద్ధతుల గురించి ఆసక్తిగా విన్నారు మరియు వాటిని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. రైతులకు సదా అందుబాటులో ఉంటామని, ఏవైనా సందేహాలున్నప్పుడు వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించమని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 26న ద్విచక్ర వాహనం వేలంపాట



**సీతానగరం సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** సీతానగరం ప్రొబీషనల్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులో సీజ్ కాబడిన ఒక ద్విచక్ర వాహనాన్ని ఈనెల 26న పార్వతీపురం అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ సి ఐ డి పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు వేలంపాట ఆసక్తి ఉన్నవారు పాల్గొవాలని తెలిపారు.

# అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం



**సీతానగరం సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి లో ఉన్న ఏడిద శ్రీదేవి ఇంట్లో మొన్న జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని అగ్ని బాధితులకు ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ఇంతవరకు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రకటించిన, మరి కొంతమంది ముందుకొచ్చారుపెదబోగిలి మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు 2వేల రూపాయలు. మాజీ సర్పంచ్ లంక లక్ష్మి 2వేల రూపాయలు. వార్డు మెంబరు పిన్నింటి రామారావు 2వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందించారు.

# ఘనంగా దేవీ నవరాత్రులు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** జనసేన నెల్లిమర్ల నగర పంచాయతీ క్లస్టర్ ఇంచార్జ్, ప్రముఖ న్యాయవాది అప్పికొండ రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారిలో భారీ మండపం నిర్మించి, అందులో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. రవికుమార్ తో పాటు నిర్వాహకులు భవానీ మాలలు ధరించి, నిత్యం నిష్ఠతో పూజలు జరిపిస్తున్నారు. విజయ దశమి పర్వదినం వరకు ఉత్సవాలు నిర్వహిస్తామని రవికుమార్ తెలిపారు.

# నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై జగన్ ఆరా..



**రాజన్నదొర, శ్రీనివాస నాయుడును ఆప్యాయంగా పలకరించిన జగన్**

**నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై వివరించిన రాజన్నదొర, శ్రీనివాస నాయుడు**

**పార్టీ కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని జగన్ చూచిన**

**రాబోయేది మన ప్రభుత్వం అని జగన్ పార్టీ శ్రేణులకు భరోసా..**

**మక్కువ, సెప్టెంబర్ 24,(మేజర్ న్యూస్) :** బుధవారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో సాలూరు నియోజకవర్గం నుండి మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర తోపాటు రాష్ట్ర రాష్ట్ర వైసీపీ కార్యదర్శి , మక్కువ మండల జడ్పిటిసి మావుడి శ్రీనువాసల నాయుడులు పాల్గొన్నారు. సాలూరు నియోజకవర్గం నుండి హాజరైన ఇరువురు నాయకులను వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకోవడం విశేషం. ఈ సందర్భంగా సాలూరు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారని వారు తెలిపారు. అందరూ సమిష్టిగా పార్టీ కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పార్టీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని మన పార్టీ శ్రేణులకు ధైర్యం తెలపమని నేతలకు దిశా నిర్దేశం చేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సూచించారు. రాబోయేది మనమే పాలించేదిని, మనమే మన పార్టీ శ్రేణులకు చెప్పాలని చూచిన. కూటమి ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిన సూపర్ సిక్స్ పై బలవంతపు విజయోత్సవాలు జరుపుకుంటున్నాయని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా విమర్శించారు. రాష్ట్రంలో అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలబడిందేందుకు డిజిటల్ బుక్ ఏర్పాటు జరిగినట్టు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యకర్తలకు అండగా నిలబడడం కోసమే డిజిటల్ బుక్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన సీఎం జగన్ విస్తృత స్థాయి సమావేశంలో తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారు. ఈ విధంగా ప్రజలను మోసం చేసే ప్రభుత్వం ప్రపంచంలోనే ఇంతవరకు ఎవరు లేరని ఈ సమావేశంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. విద్యార్థులను, మహిళను, యువతను, ఎస్సీ రైతులు ఇలా ఏడు విభాగాలను రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయాలని అధినేత సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వల్ల అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా నిలబడిందుకే డిజిటల్ బుక్ తీసుకురావడం జరిగిందని వైసీపీ అధినేత ఈ సమావేశంలో స్పష్టం చేశారు. రేపు మన పార్టీ అధికారం రాగానే , బాధ్యులు ఎక్కడ ఉన్నా వదిలిపెట్టేది లేదని అధినేత జగన్మోహన్ రెడ్డి తెలిపినట్టు వివరించారు. నేడు కోటం ప్రభుత్వం రెడ్ బుక్ పేరుతో అన్యాయాలకు పాల్పడుతుంది. రేపు మనం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి అరాచకాలను చట్టం ముందు నిలబెడతామని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకులకు భరోసా ఇచ్చినట్టు మాజీ డిప్యూటీ సీఎం పీడికి రాజన్న దొర తో పాటు ప్రధాన కార్యదర్శి మావుడి శ్రీనువాసుల నాయుడు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు ఇచ్చిన భరోసాతో పార్టీని మరింత ముందుకు నడిపిస్తామని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొరతో పాటు ప్రధాన కార్యదర్శి మావుడి శ్రీనువాసుల నాయుడు తెలిపారు.

# పర్యాటక సీజన్ నాటికి ఎస్.టి.ఆర్.పార్క్ సిద్ధం చేయాలి

## – అక్టోబర్ తొలి వారానికి పనులన్నీ పూర్తికావాలి – అధికారులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశాలు



సీతంపేట సెప్టెంబర్ 24 : పర్యాటక సీజను ప్రారంభం నాటికి ఎన్.టి.ఆర్ అడ్వెంచర్ పార్కును సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్కు అభివృద్ధి కొరకు సూచించిన పనులన్నీ అక్టోబర్ మొదటి వారానికి పూర్తి కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సుందరమైన, వినోదభరితమైన ప్రదేశాల్లో ఎస్.టి.ఆర్ పార్క్ ఒకటని, దీన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పార్కుకు విచ్చేసే పర్యాటకులకు పచ్చదనం, పరిశుభ్రంతో మంచి ఆహ్లాదకర వాతావరణం కనిపించాలని పేర్కొన్నారు. పర్యాటకులను ఆకట్టుకునేలా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని, గిరిజన యువత వివిధ రకాల షాపులను నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని, తద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటకుల అవసరాలు తీరుతాయని కలెక్టర్ వివరించారు. జిల్లా పర్యటనలో భాగంగా సీతంపేటలోని ఎన్.టి.ఆర్ అడ్వెంచర్ పార్కును కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా నలుమూలల నుంచి ఈ అడ్వెంచర్ పార్కుకు పర్యాటకులు నిత్యం వస్తుంటారని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత గల పార్కును మరింత శోభాయమానంగా తీర్చిదిద్దాలని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ అధికారులను ఆదేశించారు. ఇక్కడకు వచ్చే పర్యాటకులకు కనువిందు చేసేలా ప్రధాన ముఖద్వారం అద్భుతంగా కనిపించాలని, వెదురుతో సహజసిద్ధంగా ఉండేలా ఆర్చ్ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఫొటో షూటింగులకు ఈ పార్కు అనుకూలమని, అందుకు తగిన విధంగా సుందరమైన కట్టడాలను ఏర్పాటుచేయాలని అన్నారు. అలాగే సెల్ఫీలు తీసుకునేలా సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. వచ్చే పర్యాటకుల కొరకు అందమైన సిట్టింగ్ ఏరియా,పార్కులో ఎటుచూసినా అందంగా కనిపించేలా అద్భుతమైన పెయింటింగ్స్ కనిపించాలని పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకుల కొరకు అవసరమైన అన్ని వస్తువులు ఇక్కడ లభించాలని, అలాగే కేఫిటేరియా,తినుబండారాలు,తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలికవసతులు ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేసారు. పర్యాటకుల వినోదం కొరకు నిర్మించిన 3డి, 5డి థియేటర్లతో పాటు పార్కు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచడం వలన పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుందని కలెక్టర్ వివరించారు. ఆదేశించిన పనులన్నీ అక్టోబర్ మొదటి వారానికి పూర్తి చేసి, పర్యాటక సీజను ప్రారంభ సమయానికి సిద్ధం కావాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్.ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పాలకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం (సెప్టెంబర్ 24) వేడుకలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వేమూరు హరగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ సేవా పథకం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.. మహాత్మా గాంధీ శతజయంతి ఉత్సవాలలో భాగంగా జాతీయ సేవా పథకం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పథకం మొదట కేవలం యూనివర్సిటీ విద్యార్థులకు మాత్రమే పరిమితమై ఉండేదని నేడు డిగ్రీ కళాశాలలో మరియు జూనియర్ కళాశాలలో కూడా ఈ జాతీయ సేవా పథకం విస్తరించడం జరిగిందని తెలియజేశారు.. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం "నాకోసం కాదు మీకోసం" అనే భావనతో ప్రతి ఒక్కరు ఉండాలని, క్రమశిక్షణ, ఇతరుల పట్ల సేవా భావం ఉండాలని తెలియజేశారు.. కళాశాల సీనియర్ అధ్యాపకులు పైల శంకర్రావు మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో విద్యార్థులు చేరడం వారి అదృష్టం గా భావించాలని కళాశాలలో సుమారు 600 మంది విద్యార్థులు ఉంటే వారిలో కేవలం 100 మందికి మాత్రమే ఈ పథకంలో చేరే అవకాశం ఉంటుందని అలాగే వారిలో 50 మందికి మాత్రమే ప్రత్యేక సేవా శిబిరాలలో పాల్గొనే అవకాశం ఉంటుందని కావున దానిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిలో విజేతలకు ప్రిన్సిపాల్ హరగోపాల్ గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీరామమూర్తి, విజయరాజ్, నారాయణరావు, రవిశంకర్ పాల్గొన్నారు..

# అన్నపూర్ణ దేవి పోలమాంబ అవతారం





మక్కువ, సెప్టెంబర్ 24,(మేజర్ న్యూస్) : పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ పోలమాంబ అమ్మవారు శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మూడవరోజు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి , ప్రత్యేక పూజలు అందుకున్నారు. శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా మూడవ రోజు తదియ బుధవారం శ్రీ పోలమాంబ అమ్మవారికి ముందుగా వివిధ రకాల గాజులతో ప్రత్యేక అలంకరణ చేశారు. తదుపరి మండప పునః పూజలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి సాయంత్రం మారేడు పత్రితో రుద్ర పాశుపత హోమం మరియు విశేష హోమములు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలను విజయనగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కె.శ్రీనివాసశర్మ గారిచే నిర్వహించడం జరిగినది. ఈ విశేష కార్యక్రమములో వివిధ ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలకు పాత్రులైనారు.

# ఈఎంఆర్ఎస్‌లో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) : గుమ్మలక్ష్మీపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6,7,8,9,11, తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వీర్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు. ఆరవ తరగతి బాలురు 6, బాలికలు 2, ఏడవ తరగతి బాలురు 1, బాలికలు 1, ఎనిమిదవ తరగతి బాలికల 1, 9వ తరగతి బాలురు 6, బాలికలు 1, 11వ తరగతి బైపిసి బాలురు 2, ఎంపిసి బాలురు 8, బాలికలు 3, హెచ్ ఇ పి బాలురు ఆరు, బాలికలు మూడు మొత్తం 39 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పై సీట్లు తాత్కాలికం మాత్రమేనని అవసరాన్ని బట్టి మారవచ్చు అన్నారు. కుటుంబ ఆదాయం లక్ష లోపు ఉన్న ఎస్టీ విద్యార్థులు మాత్రమే అర్హులు అన్నారు.

# ఇకపై స్పందన ఫిర్యాదులు చేసేందుకు ఎవరూ వెళ్లొద్దు

## – స్థానిక గ్రామ సచివాలయాల్లోనే ఫిర్యాదులు చేయాలి

## – ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు

గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) : ఇకనుంచి ప్రజలు తమ ఫిర్యాదులను చేసేందుకు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరగొద్దని, స్థానిక గ్రామ సచివాలయాల్లోనే తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో ఎల్.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది జిల్లా కలక్టర్ పార్వతీపురం మన్యం జిల్లా వారి ఆదేశాలను పురస్కరించుకొని ఇకపై గ్రామ ప్రజలు ఎవ్వరు కూడా వారి సమస్యలపై దరఖాస్తులు గానీ, ఫిర్యాదులు, స్పందన ఫిర్యాదులు (గ్రీవెన్స్ ఫిర్యాదులు) చేయు విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరగొద్దని అన్నారు. ఇకనుంచి ఆయా గ్రామ సచివాలయం కార్యాలయంలో ప్రతి లక్ష్మీవారం స్పందన కార్యక్రమం గ్రీవెన్స్ ఫిర్యాదులు స్వీకరించబడునన్నారు. ఈ మేరకు గ్రామములో ప్రజలు అందరూ తమ సమస్యలను గ్రామ సచివాలయంలో మాత్రమే నమోదు చేసుకొని వారి సమస్యలు పరిష్కరించుకునే విధముగా చర్యలు చేపట్టవలెనన్నారు. అలా కాకుండా ఎవరైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందజేయుటకు కార్యాలయముల చుట్టూ తిరినచో, ఫిర్యాదుదార్లు కలక్టర్‌కు సంప్రదించినా సంబంధిత కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడ్డాతాయన్నారు. లక్ష్మీవారం ముందు రోజు అనగా బుధవారం గ్రామ ప్రజలు స్పందన గ్రీవెన్స్ ఫిర్యాదులు సచివాలయం వద్దకు వచ్చి వారి ఫిర్యాదులు సమర్పించుకుని, సమస్యలు పరిష్కరించుకునే విధం ప్రజలకు దండోరా రూపములో తెలియజేయాలన్నారు. జిల్లా కలక్టర్ ఆదేశాలను పంచాయితీ కార్యదర్శులు శ్రద్ధవహించి సచివాయముల నందు స్పందన ఫిర్యాదుల విభాగ నిర్వహణను విధిగా నిర్వహించాలని తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఎంఈఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రాన్ని ఇచ్చిన కార్మికులు



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 24,(మేజర్ న్యూస్) : మధ్యాహ్న భోజన కార్మికుల, పాఠశాల స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని, ప్రతి నెల బిల్లులు, జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సిఐటియు మండల కార్యదర్శి కె. గౌరీశ్వరరావు, మధ్యాహ్నం భోజనం పథకం మండల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుశీల, మాలతి తో కలిసి స్థానిక మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్‌కు బుధవారం వినతి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 156 పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాఠశాల విద్యార్థులకు వేడివేడి భోజనం పెడుతూ ఆలన పాలన చూస్తున్నారని, పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం కాపాడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన వీరికి చెల్లిస్తున్న వేతనం అర కొర మాత్రమేనని అన్నారు. యూనిఫామ్, గుర్తింపు కార్డులు,ఇన్సూరెన్స్ కల్పించాలని, సబ్సిడీ గ్యాస్ అందించాలని, మెనూ ఒక్కొక్కరికి రూ. 22 లు ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. ఎంఇఒ స్పందిస్తూ నా పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తానని మిగతావి పై అధికారులకు రాస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు హేమలత, సుమలత, జ్యోతి, కుమారి, హిందూ, శైలజ, ఆదమ్మ ,లతా తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరం నిర్వహణ



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 24,(మేజర్ న్యూస్) : స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గుమ్మలక్ష్మీపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గుమ్మలక్ష్మీపురం గ్రామస్తులు, యువత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛందంగా 25 మంది పాల్గొని రక్తదానం చేశారు.

**200 మందికి వైద్య సేవలు :** భద్రగిరి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నిర్వహించిన వైద్య శిబిరానికి వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంది రోగులు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కద్రక కళావతి,టిడిపి మహిళా విభాగం కార్యదర్శి వెంపటాపు భారతి, బిజెపి మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. దివాకర్, కూటమి నాయకులు మద్ది దొరబాబు, మండంగి భూషణ, భాస్కర్ రావు, మజ్జి ప్రసాదరావు, సొంటేన రాజేష్, కొనిస మన్మధరావు, తాడంగి దమయంతి తదితరులు ఉన్నారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని చెప్పండి

**– ప్రజా సమస్యలపై మీ పోరాటం అద్భుతం – మాజీ ఎమ్మెల్యే కళావతిని అభినందించిన వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని చెప్పండి... ప్రజా సమస్యలపై మీరు చేస్తున్న పోరాటం అద్భుతం..ఇదే స్ఫూర్తితో కార్యకర్తల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి సూచించారని మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జగన్మోహన్రెడ్డిని కలిసి స్థానిక సమస్యలపై చర్చించినట్లు కళావతి తెలిపారు. అర్హులైన ఎంతో మంది తల్లులకు తల్లికి వందన పథకం అందక అవస్థలు పడుతున్నారని, భర్తలు చనిపోయిన వితంతువులు పింఛన్లు కోసం ఎదురుచూస్తున్నారని ఇటువంటి వారికి అండగా ఉండి ప్రభుత్వంతో పోరాటం చేయాలని సూచించారన్నారు. ఉచిత బస్సు పథకంతో జీవనోపాధి కోల్పోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లుకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందన్నారు. కూటమి నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో మోసపోయిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలకు నేనున్నానని వైఎస్ జగన్మోహన్రెడ్డి చెప్పారన్నారు. 2029లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వస్తుందని, ప్రజలందరి కష్టాలు తీరుతాయని బరోసా ఇచ్చినట్లు కళావతి తెలిపారు. అలాగే పాలకొండ నియోజకవర్గంలో కూటమి నాయకులు చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు కళావతి తెలిపారు.ప్రజలు పడుతున్న ఇబ్బందులను, రేషన్ సరుకుల కోసం గిరిజన ప్రాంతాల్లో పడుతున్న కష్టాలను వివరించినట్లు తెలిపారు . ఈ ఏడాది యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడ్డారని, అలాగే తోటపల్లి ఆధునీకీకరణ పనులు జరగనీయకుండా కూటమి ప్రభుత్వం రైతన్నలను దగా చేసిందని వివరించగా.వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తోటపల్లి రైతులకు పుష్కలంగా నీరందిస్తామని,రైతన్నలకు అండగా ఉండి సాగును సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## వ్యక్తిత్వహననం చేస్తూ పోస్టులు పెట్టిన వ్యక్తి అరెస్టు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దోమలపల్లి గ్రామానికి చెందిన ఎం.గిరిబాబును బుధ వారం పాలకొండ పోలీ సులు అదుపులోకి తీసుకు న్నారు. డిఎస్పీ రాంబాబు మాట్లాడుతూ ఇన్‌స్ట్రాలో గిరిబాబు ఆంధ్రకు చెందిన నాయకులను కూడా పాలో అవుతున్నారు. అందులో భాగంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ భూదేవీ ఇన్‌స్ట్రా పేజ్‌ను ఫాలో అవుతున్నారు. ఈ నెల 17వ తేదీన భూదేవీ వ్యక్తిత్వమును హననం చూస్తే కొన్ని పోస్టులను గిరిబాబు పెట్టారు. దీనిపై భూదేవీ మనస్థాపానికి గురై సీతంపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పాలకొండ సిఐ ప్రసాద రావు ఆధ్వర్యంలో ప్రత్యేక టీం రంగంలోకి దిగింది. గిరిబాబుకు శ్రీకాకుళం జిల్లాలో బంధువులు, స్నేహితులు ఉండటంతో అప్పుడప్పుడు ఇక్కడకు వస్తున్నట్టు గుర్తించారు. పాలకొండ దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీకోట దుర్గమ్మ దర్శనమునకు స్నేహితులు కలిసి తిరిగి ప్రయాణం అవుతుండగా సెల్ లోకేషన్ ద్వారా పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలోసిఐ ప్రసాదరావు,పాలకొండ, సీతంపేట ఎస్సైలు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయిలు వసూళ్లపై వినతి అందజేత



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అదేశాల మేరకు గ్రామ పంచాయతీల నుండి ఇంటి పన్ను బకాయిలు వసూళ్లకు సంబంధించి మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావుకు వినతి పత్ర మును శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు అంద జేశారు.శాఖా గ్రంథాలయంకు గ్రామ పంచాయతీల నుంచి చెల్లించాల్సిన ఇంటి పన్ను బకాయిలు చెల్లించేం దుకు గ్రామ పంచాయతీ కార్యద ర్శులకు ఈ ఓ పి ఆర్ డి తగు ఆదేశాలు జారీ చేశారు.గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన ఇంటి పన్ను బకాయిలను త్వరితగతిన చెల్లిం చేలా గ్రామ పంచాయతీ కార్య దర్శులకు మండల ఈ ఓ పి ఆర్ డి తెలియజేయడం జరిగిందని శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.

## ముఖ్యమంత్రికి పాలకొండ నియోజకవర్గ సమస్యలపై విన్నవించిన ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వారి ఛాంబర్‌లో కలసి పాలకొండ నియోజకవర్గం లో గల ఈ దిగువ పేర్కొన్న సమస్యలు విన్నవించి సమస్యల పరిష్కారం చేయవలసినదిగా ముఖ్యమంత్రివర్యులు వారిని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ కోరారు. ప్రధానంగా పాలకొండ పట్టణం నందు గల ప్రధాన రహదారి (కళింగపట్నం–పార్వతీపురం రోడ్డు) ను భవిష్యత్ అవసరాల దృష్ట్యా వెడల్పు చేయుటకు, అభివృద్ధి పరుచుటకు రహదారులు మరియు భవనములు శాఖ ద్వారా రూ.16.50 కోట్ల రూపాయలతో మంజూరు చేయవలసిందిగా, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థల పరిధిలో స్థానిక గిరిజనులకు మాత్రమే అర్హతగా నిర్ణయిస్తూ 2000 సంవత్సరం లో జారీ చేయబడిన జీ.ఓ. నెం.3 ను పురుద్ధరిస్తూ, గిరిజనులకు న్యాయం చేయవలసినదిగా కోరుయున్నారు. అలాగే గిరిజన ప్రాంతాలలో గల గిరిజన రైతుల వ్యవసాయం, వారి జీవనోపాధి అయిన ఉద్యానవన పంటల సాగు సుగమం మరియు సులభతరం చేసేందుకు అవసరమైన యాంత్రిక పరికరాలు మంజూరు చేసి పంపిణీ చేయుటకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, సీతంపేట పథక అధికారికి అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరారు.

పాలకొండ మండలం జంపరకోట గ్రామ పంచాయతీ పరిధిలో గల జంపరకోట జలాశయం నిర్మాణం అసంపూర్తిగా ఉన్నదని, సదరు పనులు పూర్తి చేయుటకు రూ.30.00 కోట్ల రూపాయలు మంజూరు చేసి జలాశయం నిర్మాణం పూర్తి చేయుటకు తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరారు.పాలకొండ నగర పంచాయతీ నకు డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉన్నదని, స్థల సమస్య తీర్చి, డంపింగ్ యార్డు మంజూరుకు తగు ఉత్తర్వులు మంజూరు చేయవలసినదిగా కోరారు. పై సమస్యలపై ముఖ్యమంత్రి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి, అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జయకృష్ణ తెలిపారు.

## ఓణి రహదారిపై చెత్త వేయడం ఆపండి : వైస్ ఎంపీపీ కనపాక సూర్య ప్రకాశరావు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నుండి ఓణి, జగనన్న కాలనీకు వెళ్ళే మార్గంలో మరియు బత్తులవాని చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా డంపింగ్ యార్డుగా మార్చారు. అలాగే పాలకొండ నుంచి ఓణి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై చెత్త వేసి రాకపోకులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారు. దాని వల్ల వచ్చే దుర్వాసన వల్ల చుట్టు ప్రక్కన ఉన్న గ్రామాలు లుంబూరు, గరుగుబిల్లి, ఓణి,గుడివాడ, దెప్పిగూడ, కొత్తవూరు, పులి గుమ్మి మరియు సీతంపేటలో చాలా గ్రామాల ప్రజలు తీవ్రం ఇబ్బందులు పడుతున్నారని, కుక్కలు ఎక్కువగా అక్కడికి చేరి రోడ్లుపై నడిచి, సైకిళ్లుపై వెళ్ళే విద్యార్థులు , వృద్ధులను భయాందోళన చేస్తూ తిరుగుతూ ఉన్నాయి. విద్యార్థినిలు, విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. అలాగే జగనన్న కాలనీ వాసులు కూడా దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇది వరకే నగర పంచాయతీ కమిషనర్ వారిని స్వయంగా వెళ్ళి విన్నవించామని కానీ స్పందన లేదు. ఆపకపోతే తీవ్ర స్థాయిలో చుట్టూ ప్రక్కన ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని వైస్ ఎంపీపీ కనపాక సూర్య ప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లుంబూరు సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్, రైతులు నెల్లి నాగభూషణ రావు, జనార్ధన, టి.సింహాచలం, పాలకొండకి చెందిన రైతులు పాల్గొన్నారు.

## పోషణ మా కార్యక్రమంలో పౌష్టికాహారంపై అవగాహన

**రక్తహీనత నివారణకు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి : ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రౌతు లక్ష్మి,పి బంగారమ్మలు**





గరుగుబిల్లి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ : పోషణ మా కార్యక్రమములో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం జరుగుతోందని... అదే విధంగా గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అంద జేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి, పెదగుడబ సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు అన్నారు.సంపూర్ణ పోషణ మా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని పెదగుడబ,రాయిందొరవలస గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బుధ వారం సన్యాసిరాజుపేట గ్రామంలో పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమమును నిర్వహిం చారు.ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు పౌష్టికాహారం గురించి వివరించారు.అనంతరం జరిగిన సమావేశంలో సూపర్వైజర్లు రౌతు లక్ష్మి,పి బంగారమ్మలు మాట్లాడుతూ పౌష్టికాహార నిర్వహణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ లు పెదగుడబ అంగ న్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ, సన్యాసిరాజుపేట అంగన్వాడీ వర్కర్ ఎం హైమావతి, ఏ శ్రీలత, రాయిందొరవలస అంగన్వాడీ వర్కర్ కె వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని పుట్టిన రోజు సందర్భంగా సామాజిక సేవలో డాక్టర్ జగన్ మోహన్



పార్వతీపురం/సీతానగరం, సెప్టెంబర్24 మేజర్ న్యూస్: ప్రతీ ఒక్కరూ తమ అవకాశం మేరకు సామాజిక సేవ చేయాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు కోరారు. తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా బాలల సత్వర చికిత్సా కేంద్రం, పోషకాహార పునరావాస కేంద్రాల్లో బుధవారం సాయంత్రం ఆయన సేవా కార్యక్రమం చేపట్టారు. ఎన్.ఆర్.సి లో స్టీల్ కంచాలు, స్పూన్స్, పిల్లల ఆట వస్తువులు అక్కడ నిర్వాహక వైద్య సిబ్బందికి అందజేసి పిల్లలకు పండ్లు అందజేశారు. డిఇఐసిలో కొన్ని నెలల పాటు మినరల్ వాటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా. జగన్మోహన్ మాట్లాడుతూ ప్రతీ ఏటా పలు ప్రత్యేక సందర్భాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మనం అందించే ఏ చిన్న సాయమైనా ఎంతో కొంత ఉపయోగపడుతుందని, ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని తద్వారా ఎంతో మానసిక సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు.అనంతరం అక్కడ పిల్లల ఆరోగ్య వివరాలపై తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఐసి పిల్లల వైద్యులు డాక్టర్ ఎల్. భరత్ చంద్ర, న్యూట్రిషన్ కౌన్సిలర్ జ్యోతి, డెమో సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

**ఆమదాలవలస, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్:** జిల్లా, ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడం తగదని టీడీపీ నాయకులు, విజయనగరం జిల్లా కళింగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు పేడాడ జనార్ధనారావు అన్నారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ... సరుబుజ్జిలి, బూర్జ మండలాల మధ్య 32 వేల కోట్ల రూపాయిలతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న ధర్మల్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ కారణంగా పర్యావరణం దెబ్బతింటుందన్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. అదే నిజమైతే రాష్ట్రంలో ఏర్పాటైన 10 ధర్మల్ ప్రాజెక్ట్‌లు ఎప్పుడో మూతపడి ఉండేవన్నారు. ఈ ప్రాంత, జిల్లా వాసుల నిరుద్యోగ సమస్య పరిష్కారం, నిజమైన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే, పియుసీ ఛైర్మన్ కూన రవికుమార్ చేసే ప్రయత్నాలకు సహకరించాలని సూచించారు. తమ అభ్యంతరాలు, భయాందోళనలు వ్యక్తం చేసే నిరసన కారుల వెనుక వ్యక్తిగత, రాజకీయ స్వార్ధాలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. దీనికోసం ఈ ప్రాంతాభివృద్ధిని దెబ్బతీయవద్దన్నారు. కేవలం వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ ప్రాజెక్ట్ నిర్మించినా మొత్తం ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఒకవేళ ప్రభుత్వం భూమిని సేకరించినా 2013 చట్టం ప్రకారం అసలుతో కలిపి మూడింతల నష్టపరిహారం కూడా అందుతుందని అన్నారు. డి.పి.ఆర్ లేకుండా అప్పుడే ఈ నిరసన కారులు ఒక అభిప్రాయానికి వచ్చి ఉద్యమించడం సరికాదని అన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమించి సాగుచేస్తున్న అన్ని వర్గాల రైతులకు



పట్టాలు ఇప్పించి నష్టపరిహారం అందజేసేలా ఈ నిరసనకారులు ప్రభుత్వంపై వత్తిడి తేవాలి గానీ అసలు ప్రాజెక్ట్‌ను వద్దనడం అనైతికమన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఇటువంటి ప్రాజెక్ట్ ఏర్పాటును సహించలేని వైసీపీ నాయకులు ప్రాణత్యాగానికి సిద్దమంటూ ప్రకటించడం హాస్యాస్పదమని అన్నారు. 14 సంవత్సరాల క్రితం కాకరాపల్లి, సోంపేటల్లో పరిశ్రమల కారణంగా ప్రజలు చనిపోయారంటూ భయాందోళనలు సృష్టించడం సరికాదని, ఆనాటి పరిశ్రమలకు నేటి క్రిటికల్ ధర్మల్ ప్రాజెక్ట్‌కు టెక్నికల్ గా చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఈ సమావేశంలో బొణిగి భాస్కరరావు, కూన అప్పలనాయుడు, సనపల రమణారావు, సీపాన వెంకటరావు, బొడ్డేపల్లి రాజగోపాలరావు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శ్రీ జ్ఞాన జ్యోతి విద్యార్థి..

**- అభినందించిన పాఠశాల యాజమాన్యం..**

**నరసన్నపేట, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞానజ్యోతి పాఠశాల విద్యార్థి తాన్ని. ఉమాశంకర్ ఎంపిక కావడం పట్ల శ్రీ జ్ఞాన జ్యోతి యాజమాన్య ప్రతినిధులు ఉమాశంకర్ ను బుధవారం అభినందించారు. అండర్ 16 షార్ట్ పుట్ బాలుర విభాగంలో ప్రతిభ కనబరిచిన తాన్ని ఉమా శంకర్ రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి తెలియజేసినట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని, శ్రీకాకుళం జిల్లా పేరును ఇనుమడింపజేయాలని శ్రీ



జ్ఞానజ్యోతి పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు వెలమల. భాస్కరరావు, బోర. రామారావు, పాగోటి. లక్ష్మి, తర్ర. సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఈ.టి పల్లి. రాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పొందూరులో జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

**ఆమదాలవలస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** పొందూరు యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ సెక్రటరీ కొత్తకోట శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ పోటీలు జిల్లా స్థాయి 39వ పురుషులు, 24వ మహిళల పోటీలు యంగ్ స్టార్ యూత్ క్లబ్ పొందూరు, ఎన్వైకే అనుబంధ సంస్థ రూరల్ స్పోర్ట్స్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో పాల్గొన్న పురుషులు, మహిళలు తమ ఆధార్ కార్డు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, స్కూల్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకొని ఆదివారం ఉదయం 8 గంటలకి పొందూరులో నెహ్రూ పార్క్ పార్క్ వద్దకు హాజరు కాగలరని సూచించారు. మరిన్ని వివరాలకు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఐ. భాస్కరరావు, యంగ్ స్టార్ యూత్ క్లబ్ కార్యదర్శులు ధర్మవరపు పోలినాయుడు, మల్లిక రమణమూర్తి (బుజ్జి) సెల్ నెంబర్ 9550748966, 73065599118 ఆర్గనైజింగ్ కమిటీని సంప్రదించగలరని తెలియజేశారు.

# చంద్రబాబును కలసిన సిక్కోలు మహిళలు

**- ఎమ్మెల్యే గొండు శంకర్ తో పాటు కలసిన టీడీపీ మహిళా నాయకురాలు**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సిక్కోలు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు బుధవారం సచివాలయంలో కలుసుకున్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సహకారంతో సీఎం చంద్రబాబును సిక్కోలు మహిళా నాయకులు కలసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితిని, పార్టీలో వారు చేసిన కృషి గురించి చంద్రబాబుకు వివరించారు. ఆయన మహిళా నాయకులతో మాట్లాడుతూ పార్టీ కోసం చిత్తశుద్ధితో కష్టపడి పని చేసే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. నిజాయితీతో పనిచేసే వారికి పదవులు తప్పక వరిస్తుందని చెప్పారు. దీంతో మహిళా నాయకులంతా ఆనందం వ్యక్తం చేశారు.



# ఆపద సమయంలో రక్తదానం ప్రాణదానంతో సమానం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆపద సమయంలో ఉన్నవారికి రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పేడాడ సూరపునాయుడు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో మెగా రక్తదాన, వైద్య శిబిరాలను బుధవారం నిర్వహించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సురపునాయుడు తెలియజేశారు. కిమ్స్ ఆస్పత్రి, పి. జె బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అపోహలు వీడి స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేయాలని సూచించారు. రక్తదానం ఆపద సమయంలో ప్రాణదానంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రమాద సమయాల్లో, ఇతర ఆపద సమయాల్లో రక్తం అందక చాలామంది మరణిస్తున్నారని, అటువంటి మరణాలను తగ్గించేందుకు రక్తదానంతో కొంతమేర సహాయం చేసినట్లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, అట్టాడ రవి బాబ్జి, నాయకులు బిర్లంగి ఉమామహేశ్వర రావు, పాతిన గడ్డయ్య, రెడ్డి నారాయణరావు, సంపతిరావు నాగేశ్వరరావు, వెంకటరావు, చింతాడ అప్పారావు, చిన్న బాబు, పూజారి చెల్లయ్య, సూర్యకుమారి, కావ్య, జగన్, గోవిందరావు పాల్గొన్నారు.

# ఘనంగా సమతా సైనిక దళ్ ఆవిర్భావ దినోత్సవం..



**నరసన్నపేట, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట బండి వీధిలో "సమతా సైనిక్ దళ్ "ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ విద్యాసంక్షేమ మౌలిక వసతులు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎం జె బాబు మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన, అణగారిన వర్గాల హక్కులను రక్షించడానికి, అణిచివేతకు వ్యతిరేకించడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమతా సైనిక్ దళ్ ఏర్పాటు చేశారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వాన్ని అందించేందుకు ఎంతో కృషి చేశారని, తమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని అన్నారు. సమతా సైనికతల జిల్లా అధ్యక్షులు చల్ల రామారావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని దేశంలోని ప్రజలంతా కులాలకు మతాలకు అతీతంగా జీవించాలని, మానవ హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరము స్థానిక లక్ష్మీ థియేటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక బండి వీధికి చెందిన బొత్స విష్ణు కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ దువ్వూరి రాజకుమార్, పేర నాగేశ్వరరావు, కురమాన సింహాచలం, కుంచి అంజి రాజు, బొత్స లక్ష్మీదేవి, ముద్దాడ జ్యోతి, బొత్స శాంతి కుమారి, బొత్స రేవతి, తలసముద్రం మోహన్రావు,చిప్పాడ ముత్యాలు, చెన్న రమేష్, బొత్స.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ వర్క్స్ ద్వారా నూతన ఫీడర్ల ఏర్పాటు, చెట్ల కొమ్మలు తొలగించటకు, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. దీనివలన గాజుల కొల్లివలస, చిన్న జొన్నవలస, మునగవలస, అక్కులపేట, రామచంద్రపురం,పొన్నాం పేట చిట్టివలస, సైలాడ, ధన్నాన పేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని సూచించారు.

## పాఠశాల అదనపు భవనాలు నిర్మాణాలకు సహకరించాలి



సర్వ శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ను కోరిన పలాస ఎమ్మెల్యే శిరీష

**పలాస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో పాఠశాల అదనపు భవనాలు నిర్మాణాలకు సహకరించాలి అని సర్వ శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయడం కూటమి ప్రభుత్వ బాధ్యత సర్వ శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే శిరీష శాసనసభలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె వజ్రపుకొత్తూరు మండలంలోని అనంతగిరి,మందస మండలంలోని డిమిరియా పాఠశాలల్లో అదనపు భవనాలను నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్,ఈ అంశంపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# నేడే వరల్డ్ ఫార్మసిస్ట్ డే

**మన ఆరోగ్యాన్ని కాపాడే మందులను తయారు చేసేది ఫార్మసిస్టులే**

**- ఫార్మసిస్ట్ రెండో వైద్యుడు**

**- ఫార్మసిస్టులకు ఘన సన్మానం**



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ప్రస్తుత రోజులలో ఆరోగ్యం అంటే అందరికీ మోజు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు నాన పాటులు పడుతుంటారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా సమయంలో జనాలు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఏ చిన్నపాటి రాగమొచ్చిన వెంటనే మెడిసిన్స్ తీసుకుంటారు. మన ఆరోగ్యంలో మెడిసిన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. అలాంటి మెడిసిన్లు ఫారంసిస్టులే తయారు చేస్తారు. ఇంతకీ ఇదంతా ఇప్పుడు ఎందుకు చెబుతున్నామంటే ఈరోజు వరల్డ్ ఫార్మసిస్ట్ డే. ప్రతి ఏడాది సెప్టెంబర్ 25న వరల్డ్ ఫారెన్సీస్ డే గా ఘనంగా జరుపుకుంటారు. ఫార్మసిస్ట్ మన ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎలాంటి పాత్ర పోషిస్తారో వైద్య ప్రపంచంలో ఫార్మసిస్టులు ప్రజలను అర్థం చేసుకునేందుకు ఎలాంటి కార్యకలాపాలు చేపడుతారో తెలుసుకోవాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. ప్రతి ఒక్క ఫార్మసిస్టు ఇప్పుడు రెండో వైద్యుడుగా గుర్తించబడతాడు. అతను రోగులకు కావలసిన మందులను ఏ రోగికి ఎంత మోతాదులో మెడిసిన్ కావాలో నిర్ధారిస్తాడు. మందుల వల్ల దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. ప్రపంచంలోని ప్రతి ఒక్క రోగికి అందరికీ సురక్షితమైన సమర్థవంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఆరాటపడతారు అందుకే ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం రోజున ఫార్మసిస్టులకు ప్రత్యేక రోజుగా నిలిచిపోతుంది. ఫార్మసిస్టులు కూడా సాంప్రదాయంగా అచ్చం వైద్యుడిలాగే తెల్లటి కోటు ధరించి మందులు పంపిణీ చేసే ఆరోగ్య సంరక్షణ నిపుణుడిలా వారిని భావించవచ్చు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరు ఫార్మసిస్టులకు వారి ప్రోత్సాహాలకు ప్రతి ఒక్కరి జీవితంలో వారి ప్రతిభావంతమైన పాత్రకు ధన్యవాదాలు తెలుపుదాము.



**- సమాజం ఫార్మసిస్టులకు రుణపడి ఉంది**

**: రేజేటి సుబ్రమణ్యం**

**- శ్రీకాకుళం అసోసియేషన్ ఫార్మసిస్ట్ అధ్యక్షులు**

**: ఫార్మసిస్ట్ గోవిందపురం పిహెచ్సి**

సృష్టికి మూలం బ్రహ్మ అయితే ఆ సృష్టిలో ఉండే జనుల ఆరోగ్యంగా బ్రతకడానికి మందుల రూపంగా, వ్యాక్సిన్ రూపంగా సృష్టిస్తున్న బ్రహ్మలు ఫార్మసిస్టులే. కోవిడ్ మహమ్మారి నుండి జనులను రక్షించే దేవుళ్ళు కూడా ఫార్మసిస్టులే. నవజాతి శిశువులను వ్యాధి భారీ నుండి తప్పించుకోవడానికి వారికి ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాక్సిన్ రూపంలో కనుగొన్నది కూడా ఫార్మసిస్టులే. ఇండియన్ ఫార్మకోపియా బ్రిటిష్ ఫార్మకోపియా యునైటెడ్ ఫార్మకోపియా అనే గ్రంథాల నుండి వివిధ ఔషధాలను జతపరిచి అవి మానవ మనుగడకు దోహదపడే కోర్సులే ఫార్మసీ చదువులు. మనదేశంలో కొంతకాలం అనగదొక్కబడుతూ వచ్చి చివరకు కోవిడ్ వ్యాక్సిన్ రూపంలో వారి యొక్క ఉనికిని చాటి చేసింది. వారికి సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుంది.

**- మెడిసిన్ తయారీలో ఫార్మసిస్టులు కీలక పాత్ర**

**: డాక్టర్ వినయ్ కుమార్**

**: వైద్యధికారి గోవిందపురం పిహెచ్సి**

సృష్టికి మూలం బ్రహ్మ అయితే ఆ సృష్టిలో ఉండే జనుల ఆరోగ్యంగా బ్రతకడానికి మందుల రూపంగా, వ్యాక్సిన్ రూపంగా సృష్టిస్తున్న బ్రహ్మలు ఫార్మసిస్టులే. కోవిడ్ మహమ్మారి నుండి జనులను రక్షించే దేవుళ్ళు కూడా ఫార్మసిస్టులే. నవజాతి శిశువులను వ్యాధి భారీ నుండి తప్పించుకోవడానికి వారికి ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాక్సిన్ రూపంలో కనుగొన్నది కూడా ఫార్మసిస్టులే. వారికి సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుంది.

# పార్టీ బలోపేతం,ప్రజా సమస్యలపై దాసన్నతో జగన్ చర్చ

**నరసన్నపేట, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం మంగళవారం వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నియోజకవర్గ ఇన్‌చార్జిలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రముఖ నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. పార్టీ బలోపేతం, రాబోయే రాజకీయ వ్యూహాలు, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ముఖ్యంగా చర్చించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మర్యాదపూర్వకంగా జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. ఆయనతో పాటు టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, ఆమదాలవలస ఇన్‌చార్జి చింతాడ రవికుమార్, అలాగే పార్టీ నాయకుడు కిల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా పార్టీ పరిస్థితులపై ప్రత్యేకంగా చర్చించారు. స్థానిక స్థాయిలో పార్టీ బలాన్ని మరింత పెంచాలని, గ్రామస్థాయి వరకు ప్రజల సమస్యలు తెలుసుకుని పార్టీ ద్వారా పరిష్కార మార్గాలు సూచించాలని జిల్లా నాయకులకు సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలను ప్రజలతో మరింత దగ్గర చేయడంపై దృష్టి సారించాలని జగన్ సూచించినట్లు సమాచారం.

## విజ్ఞాన భారతి పాఠశాలలో బొమ్మలకొలువు

**నరసన్నపేట, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** విజ్ఞాన భారతి నరసన్నపేట పాఠశాలలో దసరా నవరాత్రుల సందర్భంగా బొమ్మలు కొలువు నిర్వహించడమైనది. పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి శ్రీదేవి బొమ్మల కొలువు యొక్క పురాణ గాధలను తెలియజేశారు. దుర్గామాత మహిషాసుర యుద్ధం చేసే సమయంలో దేవత మూర్తులు అందరూ తమ శక్తిని దుర్గామాతకు ఇవ్వడం వలన శక్తిని పొందిన దుర్గామాత మహిషాసుర రాక్షసుడిని చంపి మరల దేవి దేవతలకు వారి శక్తిని ప్రసాదించిందని ఆ సమయంలో దేవి దేవతలు బొమ్మలు గా కొలువై ఉన్నారని.. గ్రామాలలో ఉండేటువంటి ఆచార సాంప్రదాయాల గురించి తెలియజేశారు. ప్రబంధ కార్యని కమిటీ అధ్యక్షులు నానాజీ గార్డే దక్షిణ భారతదేశంలో ఈ బొమ్మల కొలువు అంగరంగ వైభవంగా చేస్తారని పిల్లలకు ఈ విషయాలు తెలియజేసినట్లయితే వారికి జ్ఞానాభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ పిల్లలకు బొమ్మల కొలువువలన భారతదేశ సంప్రదాయాలు నైతికథ తెలుస్తుందనితెలియజేశారు. తెలుగు ఉపాధ్యాయులు సూర్యనారాయణ పిల్లలకు దసరా గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్య డిల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు శైలజ, అరుణ కుమారి, హేమ కుమారి, అంజలి, అనురాధ, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం..

**నరసన్నపేట, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం( ఎన్ఎస్ఎస్ ) ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ పి. లత మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక సేవ, పని పట్ల గౌరవం, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత మొదలైన సద్గుణాలను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు సామాజిక రుగ్మతులైన మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, లింగ వివక్షత, సామాజిక కట్టుబాట్లు, అశాస్త్రీయ విధానాలపై సమాజంలో అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్ పై ఉందని ప్రిన్సిపల్ అన్నారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలు, సామాజిక స్పృహ అవసరమని అందుకు ఎన్ఎస్ఎస్ సహాయపడుతుందని అన్నారు. తెలుగు అధ్యాపకులు రవికుమార్ మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధమైన సేవా దృక్పథాన్ని మనకు అలవరుస్తుందని, ఎండల కాసేది మబ్బులు కోసమే అని, మబ్బులు పట్టేది వర్షం కోసమే అని, వానలు కురిసేది పంటలు పండేందుకే అని, పంటలు పండేది ప్రజల కోసమేనని, ప్రతి ప్రకృతి వనరు తోటి వారికి సేవ చేయడం అనే సహజ గుణాన్ని అలవరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అన్నాజీ రావు, త్రినాధ రావు, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.




# అనారోగ్యంతో ఆశావర్కర్ మృతి

**మెళియాపుట్టి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని చాపర పిహెచ్సిలో పనిచేస్తున్న చాపర గ్రామానికి చెందిన ఎస్ .బృందావతి (51) బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. పిహెచ్సి వైద్యులు పావని, మండలానికి చెందిన ఆశావర్కర్ల సంఘసభ్యులు కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయం క్రింద రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. తనకుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి రావలసిన ఏదైనా సహాయం కోసం తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఆశాలు స్వర్ణలత, సుజాత, లక్ష్మీ, ప్రభ తదితరులు పాల్గొన్నారు.



# 104 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ



**కొత్తూరు, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లా భామిని మండలం తాలాడ గ్రామంలో 104 వాహనాన్ని జిల్లా మేనేజర్ యస్ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనం లో గల రికార్డులు, మందులు లభ్యతను ఆయన పరిశీలించారు. వాహనం తనిఖీ చేసి పరిస్థితి ని అడిగి తెలుసుకొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనాలు కండిషన్ ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదైనా మేజర్ సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, మందులు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన అన్నారు.ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బంది పనితీరు పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఏదైనా సమస్య ఉన్నట్లైతే తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే అవసరమైన సదుపాయాలు కల్పిస్తానని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రాజశేఖర్ , వైద్య మరియు 104 సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలక పాత్ర

## – ఏపీ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల్



**పలాస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టులదే కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనెల గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ. ప్రపంచ ఫార్మసిస్ట్ ల దినోత్సవం సెప్టెంబర్ 25 న సందర్భంగా ప్రపంచ నలుమూలల గల ఫార్మసీ రంగా నిపుణులు ఫార్మసిస్ట్ లు జరుపుకునే వేడుక అని అన్నారు.ప్రాచీన,మధ్య యుగాల్లో ఆయుర్వేదం.యునాని,చైనీస్, గ్రీకు, వైద్య విధానాల్లో మూలికలు, ఖనిజాలు, జంతు ఉత్పత్తులతో తయారు చేసే వారిని అన్నారు. ఆధునిక ఫార్మసీ ఆవిర్భావం తరువాత ఫార్మసీ ప్రత్యేక శాస్త్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు.రోగికి ప్రాణం పోసి, బ్రతికించేది డాక్టర్లు అయితే,వారు వాడే మందులకు ప్రాణం పోసేది ఫార్మసిస్టులే అని అన్నారు. ఇటీవల కాలంలో విదేశాలలో విద్య మరియు ఉపాధి అవకాశాల కోసం డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అనే కోర్సులు ప్రవేశపెట్టి ఫార్మసీ రంగాన్ని బలోపేతం దిశగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల ఆరోగ్య స్థితిని కనుక్కొని మందులు ఇవ్వడమే కాక,ప్రజా ఆరోగ్య సేవలో అవగాహన,చైతన్య కార్యక్రమాలలో పాల్గొంటూ భాగస్వామ్యం అవుతుంటారని అన్నారు.ఫార్మాసిస్టులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు పెంచాలని వృత్తిపరమైన శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వాలు నిర్వహించి మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా ఫార్మాసిస్టులకు ప్రభుత్వం ప్రత్యేకమైన భృతిని కల్పించాలని కోరారు. పే రివిజన్ కమిషన్ ద్వారా ఫార్మసిస్టుల జీతభత్యాలు పెంచాలని, ఫార్మసిస్ట్ వెజ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రపంచ ఫార్మసిస్ట్ దే సెప్టెంబర్ 25 వంటి రోజుల్లో ప్రభుత్వమే ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ లను బలోపేతం చేసి ఫార్మసిస్ట్ సమస్యలను త్వరగా పరిష్కరించి, నాణ్యమైన విద్య ప్రస్తుత వైద్య విద్యకు సరిపడే విధంగా ఫార్మసీ విద్యను కూడా ఆధునికరించాలని బోనెల గోపాల్ కోరారు.

# వైకాపా అధినేత జగన్ తో జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవిందరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి చిత్రపటాన్ని మాజీ సీఎంకు కోట అందజేశారు. అనంతరం ఆమదాలవలస నియోజకవర్గ పరిస్థితులపై ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి చెప్పారని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగరవేయడం ఖాయమని, వైకాపా పూర్వ వైభవానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతీ ఒక్క వైకాపా నాయకుడు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే మీ లాంటి వాళ్ళు పార్టీకి అవసరమని, సేవలకు గుర్తింపుగా రాబోయే రోజుల్లో మంచి ప్రతిఫలం దక్కుతుందన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఉత్తమ సేవలకు సత్కారం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఎన్ఎస్ఎస్ దినోత్సవంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన ప్రోగ్రాం అధికారులకు, వాలంటీర్లకు సత్కారం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ లో బుధవారం జరిగిన జాతీయ సేవా పథక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్స్ పాల్గొన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు జానపద గ్రూప్ డాన్స్ లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించారు. అంతేకాకుండా జానపద గీతాలలో కూడా ఆమదాలవలస కళాశాలకు ఫస్ట్ ప్రైజ్ లభించింది. అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథక దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన ప్రోగ్రామ్ అధికారులకు, వాలంటీర్లకు మెమెంటోలతో పాటు, ప్రశంసా పత్రాలు, దుస్సాలువతో సత్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబును ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా సన్మానించారు. ఉత్తమ వలంటీర్లుగా మావుడూరు సింధు, మావుడూరి శర్మ లను కూడా సత్కరించారు. ఉత్తమ అధికారిగా ఎన్నికైన రవిబాబును ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, రోటరీ క్లబ్, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్ ప్రతినిధి సుధాకర్, రిజిస్ట్రార్ బిడ్డిక అడ్డయ్య , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ, అధికారులు పాల్గొన్నారు.

# ఉత్సవాల్లో పోలీసుల అత్యుత్సాహం

**- ఎస్పి ఆదేశాలు బేఖాతర్**

**కొందరు పోలీసులు తీరుపై సర్వత్ర విమర్శలు**

**- బోసిపోయిన రెండోరోజు ఉత్సవాలు**



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు విరజిల్లేలా , ప్రతి ఒక్కరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని అటు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఇటు జిల్లా కలెక్టర్ స్విప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పి కేవీ మహేశ్వర్ రెడ్డి సూచించినా కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది అత్యుత్సాహంతో ఆక్షేపణీయంగా మారింది. ఎస్పీ ఆదేశాలను సైతం కొందరు పోలీసు సిబ్బంది దేఖాతర్ చేసి మీడియా ప్రతినిధులతోను, ప్రజా ప్రతినిధులతోనూ వాగ్వి వాదాలకు దిగిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. తనకు తెలిసిన ప్రజాప్రతినిధులను, మీడియా ప్రతినిధులను ఆలయంలోపలకు విడిచి పెట్టాలని స్వయానా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు కోరినప్పటికీ ఆలయ ముఖ ద్వారంలో ఉన్న పోలీసు అధికారి నిరాకరించడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. దీంతో చేసేదిలేక ఆయన నిరాశగా వెనుతిరిగారు.



అలాగే గ్రామానికి చెందిన ఆడపిల్లలు, బంధువులు తమ కన్నవారింటికి మంగళవారం సాయంత్రం, బుధవారం ఉదయం వచ్చిన వారికి వాహనాలు లోపలికి పంపించకపోవడంతో వారు తమ బంధువులతో చెప్పించినా పోలీసులు నిరాకరించటంతో వారు వెనుదిరిగారు. దీంతో ఎంతో ఘనంగా జరగాల్సిన ఉత్సవాలు బుధవారం భక్తులు రాలేక బోసిపోయాయి. గతంలో మంగళవారం రోజంతా, బుధవారం సాయంత్రం వరకు లోపలకు వాహనాలు పంపించేవారని, ఈ యేడాది మాత్రం తగినంత భక్తజనం లేకపోయినప్పటికీ మంగళవారం ఉదయం నుంచే వాహనాలు నిలిపివేయటంతో కొత్తపేట కూడలి నుంచి 2 కిలోమీటర్లు నడలేక నానా అవస్థలు పడ్డామని పలువురు ఆవేదన చెందారు. ఇప్పటి వరకు 99 ఏళ్లుగా జరుగుతున్న ఉత్సవాలకు బందోబస్తుగా 300 మంది పోలీసులను నియమించగా ఈ యేడాది మాత్రం 800లకు పైగా బందోబస్తుకు నియమించటంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఆలయ గర్భ గుడి వద్ద విధులు నిర్వహిస్తున్న ఓ పోలీస్ అధికారి పాదరక్షలు ధరించి ఉండడాన్ని విమర్శలకు తావిస్తోంది. ఇది చూసిన భక్తులు అపచారం అంటూ నివ్వెరపోయారు. వందేళ్లల్లో అమ్మవారి సన్నిదికి పాదరక్షలు ధరించి రావడం ఇదే మొదటిసారని, ఎంతో ప్రఖ్యాతిగాంచిన కొత్తమ్మ ఆలయంలో ఎప్పుడూ ఈ పరిస్థితి లేదని భక్తులు సర్వత్ర విమర్శ విమర్శలు గుప్పిస్తున్నారు.

# ఆయుర్వేదంతోనే ఆరోగ్యం..

**- డిగ్రీ కళాశాలలో ఆయుర్వేద దినోత్సవం..**

**నరసన్నపేట, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ధన్వంతరి జన్మదిన సందర్భంగా ఆయుర్వేద వైద్య దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదం, సిద్ధ వైద్యం, నేచురోపతి ప్రముఖమైనవని ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత అన్నారు. భారతీయ వైద్యులైన చరకుడు, ధన్వంతరి, శుశ్రుతుడు ఆయుర్వేద వైద్యాన్ని బాగా అభివృద్ధి పరిచారని, మనం ప్రతినిత్యము ఉపయోగించే వంట దినుసులతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ప్రిన్సిపల్ అన్నారు. సాంప్రదాయ వైద్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించాలని, ప్రకృతిని ప్రేమించే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, ప్రకృతిలో మొక్కలు వాటి నుండి లభించే పదార్థాలు మానవ ఆరోగ్యానికి మేలు చేస్తాయని వైస్ ప్రిన్సిపల్ శాంతి హేము అన్నారు. భారతీయ వైద్య విధానం ప్రపంచంలోనే ఉన్నతమైనదని, అత్యంత చౌకగా లభించే ఆయుర్వేదం, వికటించే తత్వం లేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు లక్ష్మీ తనూజ, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్ళు

**: పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు.**

**పలాస, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్ళు లబ్దిదారులకు అందజేయడం జరుగుతుంది అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో అంగీకార్ 2025 కార్యక్రమంలో భాగంగా కమిషనర్ రామారావు బుధవారం పీఎంఏవై 2.0 ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం గురించి అంగీకార్ పోస్టర్లతో మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ పథకం కేంద్ర ప్రభుత్వం రూ.1,50,000 లు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేస్తుందని తెలియజేశారు.అలాగే పట్టణాలలో 2 సెంట్లు భూమి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు భూమి మంజూరు చేయడం జరుగుతుందని, స్థానికంగా స్థలం లభ్యం కానట్లయితే ప్రభుత్వం వారే స్థలమును కొని ఇస్తారని తెలియజేశారు.ఈ అవకాశాన్ని ఇల్లు లేని పట్టణ పేద ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. గతంలో టిడ్కో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు జూన్ 2026 సరికి ఇండ్లను పూర్తి చేసి అందిస్తామని కమిషనర్ రామారావు చెప్పారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిఎల్ టిసి సి.హెచ్.మల్లేశ్వరరావు, ఏపీ టిడ్కో సిఎల్ టిసి జగన్ పాల్గొన్నారు.



## స్వస్త్ నారి సుశక్త్ పరివార్ అభియాన్

# మెగా హెల్త్ క్యాంప్

**నరసన్నపేట, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ వంచాయతీ వరిధి లోని సచివాలయం 1 లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. స్వస్త్ నారి సుశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. మహిళా ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహిళా ఆరోగ్యం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కృష్ణ బాబు, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, వార్డ్ సభ్యులు బంకుపల్లి లోకనాథ్ శర్మ, శ్రీధర్, శ్రీనివాసరావు, వైద్యులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# దరివాడలో పోషణ మేళా

**జలుమూరు, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలంలోని దరివాడ లో పోషణ మేళ, అదేవిధంగా అందవరంలో స్వస్తి నారి శ్రీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమము మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోషణ మేళాకు సిడిపిఓ సిహెచ్ వంశీ ప్రియ దరివాడ అంగన్వాడీ కేంద్రంలో పాల్గొన్నారు. రాష్ట్రీయ పోషణ మహోత్సవములో ఆమె మాట్లాడుతూ పోషణ గురించి తల్లులకు వివరించి అర్ధమైన రీతిలో పేర్కొన్నారు. పోషణ మేల గురించి ముందుగా ప్రతిజ్ఞ చేశారు. పోషణ మేళా గురించి తల్లులకు వివరిస్తూ, వాటిని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు బి సీతారత్నం, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, లబ్ధిదారుల తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు. అందవరములో స్వస్తి నారి శ్రీ శక్తి పరి వార్ అభియాన్ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మనోహరి పాల్గొన్నరు.



# కనులు పండుగగా కొత్తమ్మ తల్లి శోభాయాత్రలి

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** కొత్తమ్మ తల్లి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన శోభాయాత్ర భక్తులకు కనువిందుగ జరిగింది. కొత్త పేట కూడలి నుంచి కోటబొమ్మాళి వరకు అంగరంగ వైభవంగా సాగింది. కళాకారుల నృత్యాలు, గ్రామీణ సాంస్కృతిక కళలు అందరినీ అలరించాయి. శోభయాత్ర జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సతీమణి కింజరాపు విజయ మాధవి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ విజయ ఢంకా మోగించారు. పచ్చ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. సూర్యరథం, సింహాచలం రథం, అన్నవరం రథం యాత్ర నాదస్వరం, డోలు, మంగళ వాయిద్యాలతో కాశయాత్ర, కోలాటం, దాండియా, పెద్దపాడు డప్పులు, థింసా డాన్స్, జముకుల పాట, కొమ్ము డాన్స్, ఒడిస్సా డప్పు డాన్సు, కేరళ డ్రమ్స్, చెక్కభజన, పులి వేషాలు, కర్ర సాము, మహిళల డబ్బు డాన్స్, పెద్ద బొమ్మల డాన్స్, గుర్రాల డాన్స్, పురుషుల డప్పు డాన్సు, కాళీమాత డాన్స్, బిందిల డాన్స్, లేడీస్ తీన్మార్ వంటి సాంస్కృతిక, గ్రామీణ కళల నడుమ శోభాయాత్ర భక్తులకు పనుల పండుగగా అలరించింది. భక్త జనులు శోభా యాత్రలో కేరింతలతో ఉల్లాసంగా పాల్గొని భక్తిపారవస్యంలో ఆనంద అనుభూతిని పొందారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సతీ సమేతంగా కొత్తమ్మ తల్లిని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు మంత్రోత్సవాలతో ఆశీస్సులు అందించారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్ , ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కె.గోవింద రావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వెలమల విజయ లక్ష్మీ, అధికారులు, కళాభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.





# ప్రజలకు పూర్తిస్థాయి ప్రజా రవాణా సౌకర్యాన్ని కల్పించండి

: నారాయణమూర్తి



**పాతపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** వివిధ కారణాలతో రద్దు చేయబడిన బస్సు సర్వీసులను మరల ప్రారంభించి పెరుగుతున్న జనాభా ప్రయాణ అవసరాలకు అనుగుణంగా నూతనంగా మరికొన్ని బస్సు సర్వీసులను ప్రారంభించి ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ప్రయాణ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శ్రీకాకుళం రెండవ డిపో మేనేజర్ కె ఆర్ యస్ శర్మ ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి వారి కార్యాలయంలో కలిసి లిఖితపూర్వకముగా కోరారు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం అయిన పాతపట్నం ప్రాంతము అధిక జనాభా కలిగిన సువిశాల భూభాగంలో ఉన్న వెనుకబడిన ప్రాంతము ఈ ప్రాంతంలోని ప్రజలు దైనందిన జీవితంలో వారి ప్రయాణ అవసరాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులపైనే ఆధారపడి ప్రయాణం సాగిస్తూ ఉంటారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూభాగానికి ఆఖరిగా ప్రసిద్ధ మహేంద్ర తనయ నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రయాణికుల విశ్రాంతి భవనం నుండి దూర ప్రాంతాలకు, దూర ప్రాంతాల నుండి ఈ విశ్రాంతి భవనాన్ని కలుపుకొని దూర ప్రాంతాలకు సంస్థ నడిపే అనేక బస్సులు ప్రజలకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ఉండేవి అందులో వివిధ కారణాలతో రద్దు చేయబడిన పాతపట్నం తెంబూరు మీదుగా శ్రీకాకుళం వరకు ఉన్న సర్వీసును శ్రీకాకుళం పర్లాకిమిడి మీదుగా రుగడ వరకు ఉండే సర్వీస్ను ప్రస్తుతం కమలమ్మ కొట్టు మీదుగా ఏఎస్ కవిటి వరకు మరల ప్రారంభించాలని కోరడం జరిగింది అదేవిధంగా శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ కి ఫలక్నామా, కోణార్క్ ఎక్స్ప్రెస్ లాంటి ప్రధాన రైళ్ల రాకపోకల సమయాలకు సరియైన ప్రజా రవాణా సౌకర్యము లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమయాలలో కూడా ప్రజా రవాణా సౌకర్యాన్ని కల్పించి ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ప్రయాణ సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రస్తుతం పెరుగుతున్న జనాభా ప్రయాణ అవసరాలకు అనుగుణంగా మరికొన్ని మార్గాలలో నూతనంగా బస్సుల సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ విధి నిర్వహణలో ఉన్న సంస్థ సిబ్బంది విరామ సమయాలలో విశ్రాంతి తీసుకునేందుకు సరియైన సంస్థ వసతి గృహము లేక ప్రైవేటు గృహంలో ఉంటూ సరియైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అందువలన మహేంద్ర తనయ నది పరివాహక ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఉన్న ప్రయాణికుల విశ్రాంతి భవనం ఆవరణలోనే సంస్థ సిబ్బంది కొరకు వసతి గృహాన్ని నిర్మించాలని, ప్రయాణికుల విశ్రాంతి భవనము ఆవరణలోకి సంబంధము లేని వాహనాల ప్రవేశం వలన ప్రయాణికులతో పాటు విధి నిర్వహణలో ఉన్న సంస్థ సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయి రక్షణ గోడను కూడా నిర్మించాలని కోరడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ సాధ్యాసాధ్యాలు పరిశీలన చేసి ఈ సమస్యలు పరిష్కరించి ప్రజలకు పూర్తిస్థాయి. రవాణా సౌకర్యాన్ని కల్పించి ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారని నారాయణమూర్తి తెలియచేశారు.

# ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఉమ్మడి దాడులు..



**పాతపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో జరుగుతున్న నాటు సారా తయారీ మరియు అమ్మకాల పై శ్రీకాకుళం ఇన్చార్జి డిప్యూటీ కమీషనరు పి. రామచంద్రా రావు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ సి. హెచ్. తిరుపతి నాయుడు ఆదేశాల మేరకు ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్లు సంయుక్తముగా తే25.09.2025ది న దాడులు నిర్వహించారు. ఆంధ్రా లోని పాతపట్నం మరియు కొత్తూరు మండలాల యొక్క ఆంధ్ర-ఒడిశా బోర్డర్ నందు ఉన్న ఒడిశా గ్రామాలైన 1)సింగుపూర్, 2) నేరేడిగూడ, 3)శిరడా, 4)గురిసింగిగూడ మరియు 5)దిదింగూడ గ్రామాలపై శ్రీకాకుళం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ రామచంద్రరావు వారి పర్యవేక్షణలో శ్రీకాకుళం అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సుపెరింటెండెంట్లు మురళి మరియు కుమార్లు మరియు ఒడిశా రాష్ట్ర గజపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్ సాహు ఆధ్వర్యములో శ్రీకాకుళం ఎన్ఫోర్స్మెంట్ విభాగము, పలాస ఏ.ఈ.ఎస్.టాస్క్ ఫోర్స్, పాతపట్నం, టెక్కలి మరియు పలాస స్టేషన్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, పాతపట్నం మొబైలు స్క్వాడ్ మరియు సిబ్బంది మరియు ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ సిబ్బంది, పర్లాఖిముండి మరియు కాశీనగర్ పోలీస్ సిబ్బంది, ఏ.పి.ఆర్.ఫోర్స్, ఎక్సైజ్ ఇంటెలిజెన్స్, ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో మరియు అడిషనల్ తహశీల్దార్-కం-ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో సంయుక్తముగా దాడులు జరిపి సుమారు 6800 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి, 720 లీటర్ల నాటు సారాయిని స్వాధీనము చేసుకొని కేసులు నమోదు చేయడమైనదని ఒక ప్రకటనలో పాతపట్నం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణారావు తెలిపారు.

# సీఐఐ లాజిస్టిక్స్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్




**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తన లాజిస్టిక్స్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా, విశాఖపట్నంలో విద్యార్థులకు ప్రేరణనిచ్చి, లాజిస్టిక్స్ రంగంలో ప్రతిఫలకరమైన కెరీర్ అవకాశాల వైపు దారితీసే లక్ష్యంతో ఒక ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం, "ప్రతి ఒక్కరికీ లాజిస్టిక్స్" అనే మిషన్ కింద, భారతదేశాన్ని "గ్లోబల్ లాజిస్టీషియన్స్ హబ్"గా నిలబెట్టాలన్న సీఐఐ యొక్క విజన్‌తో అనుసంధానమై ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య కేంద్రం అయిన విశాఖపట్నం ఈ అవుట్‌రీచ్‌కు సరైన వేదికగా నిలిచింది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, భారత తూర్పు తీరంలో ప్రధానమైన పోర్టులలో ఒకటిగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 82.62 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గోను నిర్వహించింది. ఇది సమృద్ధిగా ఉన్న లాజిస్టిక్స్, వాణిజ్య వ్యవస్థకు తోడ్పడింది. ఇక్కడ విశాఖ స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్ విజాగ్ రిఫైనరీ వంటి పీఎస్యూలు ఉన్నాయి. విశాఖ ప్రత్యేక ఆర్థిక మండలి ఔషధాలు, ఇంజనీరింగ్, ఆహార ప్రాసెసింగ్, ఐటీ వంటి రంగాలలో విభిన్నతను చూపుతుంది. వ్యవస్థీకృత పారిశ్రామిక రంగం లక్షల్లో ఉపాధిని కల్పిస్తోంది. జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ ఒక్కదానిలోనే 100 కంపెనీలలో 8,500 మంది పనిచేస్తున్నారు. ఐటీ మరియు ఐటీఎస్ రంగంలో 16,000 మందికి పైగా ప్రొఫెషనల్స్ పనిచేస్తుండగా, గూగుల్, టీసీఎస్ వంటి పెట్టుబడులు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్, ఎంఎస్ఎంఈ & ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీలు 4.0 (2024-29) కింద 5 లక్షల మాన్యుఫాక్చరింగ్ ఉద్యోగాలను సృష్టించడమే లక్ష్యం. తయారీ, ఈ-కామర్స్, జీసీసీలు నడిపించే భారత లాజిస్టిక్స్ రంగం 2030 నాటికి 1.5-1.7 కోట్ల ఉద్యోగాలను సృష్టించనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం జాతీయ, అంతర్జాతీయ సరఫరా గొలుసులో కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో, సీఐఐ లాజిస్టిక్స్ ఇన్‌స్టిట్యూట్ వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. పాలసీ మేకర్లు, పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, శిక్షణా సంస్థలతో భాగస్వామ్యం చేస్తూ ప్రపంచ స్థాయి పోటీదారులైన లాజిస్టిక్స్ వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేస్తోంది. ముఖ్యమైన వ్యూహాలు: పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు, బలమైన ప్లేస్‌మెంట్ ఫలితాలు, 10వ మరియు 12వ తరగతి విద్యార్థుల కోసం కెరీర్ అవగాహన కార్యక్రమాలు, టియర్-2, టియర్-3 నగరాలలో శిక్షణా కేంద్రాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలతో శిక్షణా కంటెంట్ అభివృద్ధి, గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోనున్నట్టు సీఐఐ లాజిస్టిక్స్ ఇన్‌స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & హెడ్ కే.వి. మహిధర్ తెలిపారు.

# విద్యార్థులు తమ ఆవిష్కరణలకు అమెజాన్ మేకర్‌స్పేస్ ల్యాబ్ తోడ్పాటు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్లోని గ్రామీణ ప్రాంతం నుండి ప్రభుత్వ సెకండరీ పాఠశాలల నుండి ఎనిమిది మంది విద్యార్థులు ఈ వారం బెంగళూరులో తమ వినూత్న ఏఐ మోడల్స్ అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ (ఏ ఎఫ్ ఈ) మేకర్‌స్పేస్ ల్యాబ్లో వాస్తవిక మరియు ప్రాక్టికల్ డెవలప్మెంట్ ద్వారా పని చేసే నమూనాలుగా మార్చడానికి వచ్చారు. మేకర్‌స్పేస్ ల్యాబ్ అనేది 5 నుండి 12 తరగతుల వరకు సేవలందించని విద్యార్థుల కోసం ఒక కొలేబోరేటివ్ లెర్నింగ్ స్పేస్,ఎంగేజింగ్ అండ్ ఎమెర్సివ్, ప్రాక్టికల్ లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ తో, భవిష్యత్తులో చేంజ్ మేకర్స్ మారడానికి వారిని ఇన్నోవేటివ్ స్కిల్స్ తో సన్నద్ధం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్లో ఈ ఏడాది జూన్ నెలలో 99 పాఠశాలల్లో 23,000 మంది విద్యార్థులు పాల్గొన్న రాష్ట్ర స్థాయి 'హాక్ టు ది ఫ్యూచర్ ఆంధ్ర 2025' అనే ఏఐ హ్యాకథాన్ పోటీలో 39 మంది విద్యార్థులు మంచి ఆవిష్కరణలతో నిలిచారు. అందులో ఎనిమిది మంది టాప్ స్థానం దక్కించుకున్నారు. విజేతలైన విద్యార్థులు ముగ్గురు జట్లుగా కలిసి, మన స్థానిక సమస్యలకు ఏ ఐ ద్వారా పరిష్కారాలు తయారు చేశారు. ఒక జట్టు ఏడూ కంపానియాన్ అనే యాప్ను తయారు చేసింది, ఇది అన్ని సబ్జెక్ట్స్



నేర్చుకోవడం సులభం చేసేలా ఉంటుంది. ఇంకో జట్టు సాయిల్ మెయిట్ అనే స్మార్ట్ అసిస్టెంట్ను రూపొందించింది, ఇది రైతులు మంచి పంటలను ఎంచుకోవడానికీ, పంట దిగుబడి పెరగడానికీ సహాయం చేస్తుంది. మూడవ జట్టు సైకిల్ సాతి అనే ఆరోగ్య ట్రాకర్ యాప్ను తయారు చేసింది.

# నైపుణ్యాలతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి

- విద్య ఉన్నత అవకాశాలను కల్పిస్తుంది

- డిగ్రీతో పాటు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

- నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలో సైతం మెరుగైన అవకాశాలు

- విశాఖ వేదికగా ప్రారంభమైన నర్సింగ్ విద్యార్థుల రెండు రోజుల రాష్ట్ర సదస్సు





**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** నైపుణ్యాలతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ అన్నారు. బీచ్ రోడ్ లోని ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా 31 వ ఎస్ ఎన్ ఏ ఐ ద్వై వార్షిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి సదస్సు 2025 ప్రారంభమైంది. ట్రైన్డ్ నర్సస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ శాఖ ఈ కార్యక్రమాన్ని లెర్నింగ్ టుడే లీడింగ్ టుమారో ద జర్నీ ఆఫ్ ఏ నర్సింగ్ స్టూడెంట్ అనే అంశంపై నిర్వహిస్తోంది. ముందుగా ఫ్లోరెన్స్ నైటేంగిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ విద్య మెరుగైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. కేవలం డిగ్రీ పొందడానికే పరిమితం కాకుండా ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను సైతం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా నర్సింగ్ విద్యార్థులకు విదేశాలలో సైతం మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. వైద్య రంగంలో నర్సింగ్ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. విద్య మెరుగైన అవకాశాలను కల్పిస్తుందన్నారు. సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సదస్సు ప్రత్యేక సంచికను ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ ఆవిష్కరించారు. ఇండియన్ రెసిసిటెషన్ ఫెడరేషన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎ.స్.సి చక్రరావు మాట్లాడుతూ ప్రజలకు వివిధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం పై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా సార్వత్రిక రోగనిరోధకత (యూనివర్సల్ ఇమ్యునేషన్) కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది పోషించిన భూమిక అభినందనీయమని, దీని ఫలితంగా అనేక వ్యాధులను దేశం నుంచి నిర్మూలించడం సాధ్యపడిందని చెప్పారు. ఆదివాసి ప్రాంతాలలో ,కొండలలో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వీరు చూపుతున్న చొరవ, ధైర్య సాహసాలను అభినందించాలని చెప్పారు. క్రిటికల్ కేర్ విభాగంలో పనిచేసే సిబ్బందికి అవసరమైన నైపుణ్యాలను వివరించారు. అదేవిధంగా అత్యవసర సమయాలలో సిపిఆర్ చేసి రోగిని ప్రాణాలను రక్షించాల్సిన విధానంపై ప్రజలకు విస్తృత అవగాహనను పెంపొందించాలని సూచించారు. ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షురాలు( సౌత్ రీజియన్) డాక్టర్ బి.వల్లి మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు విభిన్న కోర్సులు, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు తమ పూర్తి సమయాన్ని కెరియర్ ను మలుచుకోవడంపై పెట్టాలని సూచించారు. తమ ఆధ్వర్యంలో ప్రచురితమవుతున్న నెలవారి శాస్త్రీయ జర్నల్ విశేషాలు, దానిలో ప్రచురితమవుతున్న పరిశోధనా పత్రాలను విద్యార్థులకు వివరించారు. నిరంతరం నేర్చుకోవాలని తపనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని విద్యార్థులు గ్రహించాలని చెప్పారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు డాక్టర్ సి.ఆర్ షంషీర్ బేగం మాట్లాడుతూ విశాఖ వేదికగా నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సు ప్రాధాన్యతలు, ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ కార్యదర్శి ఏపీ ఎన్.ఎం.సి రిజిస్ట్రార్ ఆచార్య కె. సుశీల మాట్లాడుతూ సమిష్టి ప్రయాణంగా సాగుతున్న ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని చెప్పారు. భవిష్యత్ నాయకులుగా నేటితరం విద్యార్థులే నిలుస్తారని అన్నారు. నాయకత్వ లక్షణాలను నిరంతరం మెరుగుపరచుకొంటూ ఇటువంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఆచార్య ఎస్. జ్యోతి మాట్లాడుతూ ప్రత్యక్ష సామర్థ్యాలను, జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భవిష్యత్తులో ఎదురయ్యే విభిన్న సవాళ్లను ఎదుర్కోవడానికి యువత సంసిద్ధులుగా ఉండాలని సూచించారు. నర్సింగ్ విద్యలో ఉన్నవారు మరింత ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆన్లైన్, సర్టిఫికెట్ కోర్సులను చేయడానికి దృష్టి సారించాలని చెప్పారు. నిరంతర జ్ఞానాన్వేషణతో ముందుకు సాగితేనే అభివృద్ధి సాకారం అవుతుందని చెప్పారు. నర్సింగ్ విద్యను పూర్తి చేసిన తర్వాత వారు విభిన్న పదవులను, బాధ్యతలను నిర్వహించాల్సిన అవసరం పెరుగుతోందని పలు ఉదాహరణలతో వివరించారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ ఎస్.ఎన్.ఎ సలహాదారు డాక్టర్ ఎం.సత్య వల్లి అసోసియేషన్ లక్ష్యాలు, విధి విధానాలు, కార్యక్రమాలు, విద్యార్థుల భాగస్వామ్యం తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగోలి, పేపర్ ప్రజెంటేషన్, క్రీడలు, సాంస్కృతి అంశాలలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు. వీరికి గురువారం జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులను ప్రధానం చేస్తారు. కార్యక్రమంలో ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్ పర్సన్ ప్రీతం లూక్స్, కో చైర్ పర్సన్ చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లిని దర్శించుకున్న ప్రముఖులు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా రెండవరోజు బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల జనసేన ఇన్చార్జిలు కణితి కిరణ్ కుమార్, బలగ ప్రవీణ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరాడ గోవింద్, సభ్యులు సత్కరించి ప్రసాదం పంపిణీ చేశారు. వీరితో పాటు జిల్లా జనసేన నాయకులు పల్లి కోటేశ్వరరావు, పాగోటి అనిల్ తదితరులు ఉన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు న్యాయమూర్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం వారిని సత్కరించారు. ఉత్సవాలు రెండో రోజు బుధవారం సుమారు 12000 మంది వరకు భక్తులు అమ్మవారిని



దర్శించుకున్నట్లు దేవాదాయ శాఖ వర్గాలు తెలిపాయి తొలిరోజు సుమారు 40000 మంది దర్శించుకున్నట్టు సమాచారం.

# అడవి నుంచి ఆదివాసులను గెంటి వేసే కుట్రను ఐక్యంగా తిప్పికొట్టాలి

- సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పల నరస పిలుపు



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆదివాసి అడవి పుత్రులను అడవి నుంచి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గెంటివేసే కుట్రను ఆదివాసి గిరిజనులు ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఎం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పల నరస పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణంకు వ్యతిరేకంగా ఆదివాసి గిరిజన సంఘం , హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ చేపట్టిన అరణ్య గర్జన జీపుజాత బుధవారం మండలంలో చేరుకుంది. ఈ సందర్భంగా జాకర వలసలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఏర్పడిన నీటి వనరులను దోపిడి చేసుకోవడానికి కార్పొరేట్ ప్రవేట్ కంపెనీలతో ప్రభుత్వం అక్రమ ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. ఈ ఒప్పందాలు రాజ్యాంగ విరుద్ధమైనవని చెప్పారు. స్థానిక సర్పంచ్ లు, పీసా కమిటీ సభ్యులు హైడ్రోపవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా తీర్మానం చేయగా, మరోపక్క ఆదివాసి గిరిజనులు ఆందోళన చేపడుతున్న ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన విద్యుత్ ఉత్పత్తి మెగావాట్లను పెంచుతూ చిట్టంవలస, పెదకోట, గుజ్జెలీలో హైడ్రో పవర్ ప్లాంట్ ప్రాజెక్టులకు ప్రభుత్వం జీవో నెంబర్ 13, జీవో నెంబర్ 51ను జారీ చేసి ఆదివాసులను రెచ్చగొట్టే చర్యకు పూనుకొని, ప్రశాంతమైన గిరిజన ప్రాంత వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రభుత్వం పూనుకోవడం సరైనది కాదని చెప్పారు. ఈ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల సుమారు 30వేల ఎకరాలు అటవీ, వ్యవసాయ భూములను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం దారుణం అన్నారు. ప్రభుత్వం అనుమతించిన ఐదు ప్రాజెక్టుల్లో సుమారు 50 వేల మంది జల సమాధి కాబోతున్నారని పేర్కొన్నారు. ఈ హైడ్రో పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణంపై అపోహలొద్దని అధికార పార్టీ పత్రికల్లో తప్పుడు ప్రచారాలు చేయించడం ప్రభుత్వం శృతిమించి వ్యవహరిస్తుందని భావించవలసి వస్తుందన్నారు. ఈ ఉద్యమాన్ని అణచి వేయడం కోసం గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం పోలీస్ ప్రికెటింగ్ లు ఏర్పాటు చేసి నిర్బంధించడం బావ ప్రకటన స్వేచ్ఛకు వ్యతిరేకమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే త్రినాథ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ బి పోతురాజు, మండల నాయకులు పి సురేష్ కుమార్, పి సత్యనారాయణ, టి సూర్యనారాయణ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయానికి కుర్చీల వితరణ



**చింతపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్ర రావు ఆ పార్టీ నాయకులతో కలిసి 20 కుర్చీలు వితరణగా స్థానిక తహసిల్దార్ ఆనంద రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరా వు తో పాటు ఆ పార్టీ పి ఎ సి ఎస్ చైర్మన్ అబ్బాయి నాయుడు, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనంద్, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, చౌడుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కె మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగేళ్లు పూర్తి చేసుకున్న జడ్పిటిసి, ఎంపీటీసీలు

**- అందరి సహకారంతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టాం.**

**- చేపట్టిన అభివృద్ధి పనులు సంతృప్తినిచ్చాయి.**

**- ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య.**



**చింతపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా ఎన్నికై నేటితో నాలుగే ళ్లు పూర్తి చేసుకోవడం సంతో షంగా ఉందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. బుధ వారం ఎంపీపీ చాంబర్ లో జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, వై ఎస్ ఆర్ సి పి నాయకులతో కలసి పదవి చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వారు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎంపీటీ సీలు, సర్పంచులు, అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి సహకారంతో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి, అభివృద్ధి పనులు చేపట్టడం, చాలా వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టడం లోనూ, పూర్తి చేయడంలోనూ తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు వనగల బెన్నిబాబు, వనపల రాజేష్, గెమ్మెల సింహాచలం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కురిడీలో మెగా వైద్య శిబిరం



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** స్వస్త్ నారి స్వశక్తి పరివార్ పథకంలో భాగంగా మండలంలోని తెలుగులో కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కురిడి సబ్ సెంటర్ లో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్య అధికారులు నజీబ్, కుమార్ రత్న వ్యాధిగ్రస్తులకు వైద్యం పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా తినే తిండి విషయాల్లో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. గ్రామాల్లో ఎవరికైనా ఇటువంటి వ్యాధులు వచ్చిన వెంటనే గ్రామాల్లో ఉన్న ఆశ కార్యకర్తకు సమాచారం అందిస్తే వారికి వెంటనే వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి వైద్య సేవలు అందిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో 104 సూపర్వైజర్, సమరెడ్డి రవికుమార్, ఎం పి హెచ్ ఈ ఓ సంజీవ్,పుష్ప, హెల్త్ అసిస్టెంట్ ఎస్ ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రూ .3 కోట్ల తో అభివృద్ధి పనులు

**- జడ్పిటిసి నిధులతో సి సి రోడ్లు, డ్రైనేజీలు, భవనాల మరమ్మత్తు పనులు**

**- జడ్పిటిసి గా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తి**

**- అభివృద్ధికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు.**

**- చింతపల్లి జెడ్ పి టి సి సభ్యుడు బాలయ్య.**



**చింతపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** గడచిన నాలుగేళ్లలో వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలకు గాను సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా నిధులు వెచ్చించి, మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నా రు. ఈ మేరకు చింతపల్లి జడ్పిటిసి గా బాధ్యతలు చేపట్టి నేటితో (బుధవారం) నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి గా తాను బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిందన్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు జిల్లా పరిషత్ నిధులతో మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టామన్నారు. మండ లంలోని 17 పంచాయతీ లకు గాను 15 పంచాయతీ లలో సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనుల ద్వారా నిర్మా ణాలు చేపట్టా మన్నారు. ఇందులో భాగంగా 15 పంచా యతీ లలోని గ్రామాల్లో సుమారు 40 బోరు బావులు నిర్మాణాలతో పాటు, సిమెంటు రహదారుల, మురుగు కాలువల నిర్మాణా లు, కల్వర్టుల ఏర్పాటు, అంగన్వాడీ కేంద్ర భవనాల మరమ్మత్తులు ఉన్నాయన్నా రు. అంతే కాకుండా చింతపల్లి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొం టున్న త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని, నీటి సమస్య పరిష్కారం నిమిత్త ము చింతపల్లి గ్రామంలోని సాయి నగర్ లో సుమారు 10 లక్షల రూపాయల నిధులు వెచ్చించి త్రాగు నీటి పథకం, (ప్రాజెక్టు), నిర్మాణం చేపట్టిన ట్లు చెప్పారు. అదే క్రమంలో స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహానికి సిమెంటు రహదారి నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు కేటా యించా మన్నారు. చింతపల్లి గ్రామం లో రెండు, అన్నవరం గ్రామం లో ఒకటి, పెదబరడ పంచా యతీలో రెండు అంగన్వాడి భవనాల మరమ్మత్తుల పనులు చేపట్టా మన్నారు. పెదబరడ పంచాయతీలోని సిరిపురం, చింతలూరు కృష్ణాపురం గ్రామాల్లో త్రాగునీటి పథకాల నిర్మాణాలు చేపట్టామన్నారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయ మరామ్మత్తులకు గాను సుమారు పది లక్షల రూపాయలు నిధులు వెచ్చించామన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు నాలుగు లక్షలతో మరమ్మత్తులు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగునీటి సమస్య పరిష్కా రానికి సుమారు రెండు లక్షల 70 వేల రూపాయలు నిధులు కేటాయించామన్నారు. ఎర్ర బొమ్మల పంచాయతీ కొండ వంచుల ,కిటుముల పంచా యతీలోని దేవరపల్లి, తాజంగి పంచాయతీలోని బూడిద పాడు, గ్రామాలలో త్రాగు నీటి పథకం నిర్మాణా నికి, ఒక్కొక్క పథకానికి రెండు లక్షల 70 వేల రూపాయలు నిధులు వెచ్చించామన్నారు కొత్తపాలెం పంచాయతీలోని మామిడి పల్లి, బురిసింగి గ్రామాల్లోని మురుగు కాలువల నిర్మాణా లకు గాను ఒక్కొక్కదానికి 5 లక్షల చొప్పున నిధులు వెచ్చించామన్నారు. అదే విధంగా సూది మెట్ట గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో సిమెంటు రహదారులు, కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అలాగే స్థానిక ఎస్సీ కాలనీలో 5 లక్షల రూపాయల నిధుల తో సిమెంటు రహదా రులు నిర్మించా మన్నారు. మండల కేంద్రంలోని గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయ సమీపంలో పది లక్షల రూపాయల నిధులు కేటా యించి స్టేజి/ రచ్చబండ నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు. అంతే కాకుండా తాను ఎంపీపీ కోరాబు అనూష దేవి కలసి ఎంపీ నిధుల నుంచి మండల కేంద్రంలో కళ్యాణ మండపం నిర్మాణానికి గాను 40 లక్షల రూపాయలు నిధులు మంజూరుకు కృషి చేశా మన్నారు. మండలంలోని 17 పంచాయతీ లకు గాను 15 పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ, బలపం, అంజలి-శనివారం పంచా యతీ లలో అభివృద్ధి పనులు చేపట్టలేక పోయానన్నారు. రానున్న ఏడాది కాలంలో ఆ రెండు పంచాయతీ లలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్ట డానికి కృషి చేస్తామన్నారు. మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పథం లో నాలుగేళ్లు విజయవంతంగా పూర్తి చేసు కున్న సందర్భంగా తనకు సహకరించిన స్థానిక/జిల్లా పరిషత్ ఉన్నతాధికారు లకు, సహచర ప్రజా ప్రతినిధు లకు(జడ్పిటిసిలు, ఎం పి టి సి), సర్పంచ్ లకు, అన్ని శాఖ ల అధికారులకు ప్రజలకు ఈ సందర్భంగా పత్రికా ముఖం గా ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# మహిళల ఆరోగ్య పరిరక్షణకే ఎస్ ఎన్ ఎస్ పి ఎ శిబిరాలు

**:డి ఐ ఓ డాక్టర్ కమలకుమారి**



**- ఏ ఆర్ కే వన్,ఫోటో రైట్ అప్,కిషోర్ బాలలకు వైద్యం చేస్తున్న దృశ్యం**

**అరకులోయ, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ ఎన్ ఎస్ పి ఏ) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాయని అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి (డిఐఓ) డాక్టర్ చట్టి.కమల కుమారి తెలిపారు. అరకులోయ మండల కేంద్రంలో గల పెదలబుడు-2 సబ్ సెంటర్ లో ఎస్ ఎన్ ఎస్ పి ఏ ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వచ్చే పెదలబుడు-2 సబ్ సెంటర్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డాక్టర్ కమల కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా డిఐఓ డాక్టర్ కమలకుమారి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఎస్ఎన్ఎస్పిఏ ను నూతనంగా ప్రవేశపెట్టాయన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన పురస్కరించుకొని, ప్రధానమంత్రి పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్ ఎన్ ఎస్ పి ఏ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు పక్షోత్సవాలు జరుగుతాయన్నారు. ఎస్ ఎన్ ఎస్ పి ఏ కింద నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. ఆరోగ్యవంతమైన మహిళలను,బలమైన కుటుంబాలను తయారు చేయడం కోసమే సబ్ సెంటర్ల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. శిబిరాల్లో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తించి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి పి. భారతిరత్నం,సి హెచ్ ఓ కై చర్ల.శాంతికుమారి, ఏఎన్ఎంలు గోమెుత్తి, రత్నమణి,గన్నెల పీహెచ్సీ హెల్త్ అసిస్టెంట్ కామరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్కింగ్ ప్రెసిడెంట్ అనురాధకు మహిళా నేతలు సత్కారం



**దేవరాపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధను స్థానిక వైఎస్సార్సీపీ మహిళా నేతలు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అనురాధను దేవరాపల్లి మండలానికి చెందిన పలువురు మహిళా నేతలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను సాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల సమస్యలపై పోరాటానికి మేము సైతం మీ వెంట నడుస్తామని అనురాధకు వారంతా మద్దతు ప్రకటించారు. అనురాధను సత్కరించిన వారిలో వైఎస్సార్సీపీ దేవరాపల్లి మండల మహిళా అధ్యక్షురాలు గొర్రుపోటు రమాదేవి, జిల్లా మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలు వేచలపు వాణి, అల్లు జగదీశ్వరీ తదితర మహిళా నేతలు ఉన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి



**చింతపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై సర్పంచ్ లు అవగాహన పెంచుకొని, ఆ లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేయా లని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. రెండు రోజుల శిక్షణ తరగతులు కార్యక్రమంలో భాగంగా తొలి రోజు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో సీతా మహాలక్ష్మి ఆధ్వర్యంలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ పై ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆర్ జి ఎస్ ఏ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2025- 2026 (ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆఫ్ లోకలైజేషన్ (సుస్థిరాభివృద్ధి) లక్ష్యాల పై 2025 - 2026) ఏడాదికి గాను చింతపల్లి, జికే విధి మండ లాలకు చెందిన సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులకు వార్షిక ప్రణాళి క పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి చింతపల్లి, గూడెం కొత్తవీధి ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య లు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా చింతపల్లి ఎంపీపీ అనూష దేవి మాట్లాడుతూ ఆర్ జి ఎస్ ఏ వార్షిక ప్రణాళిక 2025 - 26 ఏడాదికి గాను సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై నిర్వ హించుతున్న ఈ శిక్షణా తరగతులపై అవగాహన పెంచు కోవాలని కోరా రు. నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను, విజయ వంతంగా పూర్తి చేసేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. చింతపల్లి, గూడెం కొత్త వీధి మండలా ల్లోని సర్పంచు లు, కార్యదర్శు లతోపాటు చింతపల్లి మండల పరిషత్ సీనియర్ సహాయకులు ఎన్టీరామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

**అరకులోయ, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగబద్ధంగా గిరిజనులకు సంక్రమించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజని ఆదివాసీ పరిరక్షణ సమితి (ఏ వీ ఎన్ )అధ్యక్షుడు చట్టు.మోహన్ విజ్ఞప్తి చేశారు. పాడేరు ఐటిడిఏ



నూతన ప్రాజెక్టు అధికారిణిగా నియమితులై పదవీ బాధ్యతలు చేపట్టిన తిరుమణి శ్రీ పూజాతో ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు, ఏపీఎస్ కార్యనిర్వాహక సభ్యులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసారు.పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిణికి పచ్చని మొక్క అందజేసి గిరిజన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా తాగునీటి సౌకర్యం,రహదారి,విద్యుత్ సదుపాయం లేని గ్రామాలను గుర్తించి అవసరమైన మేరకు ఆ గ్రామాల్లో రక్షిత మంచినీరు, రోడ్డు,కరెంటు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా గిరిజనుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని చట్టు. మోహన్ ఐటీడీఏ పీవో ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ కార్యనిర్వాహక సభ్యులు సమర్ధి.నరేష్, సోమేల.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అసెంట్ స్కూల్లో జూనియర్ చౌక్ బాల్ జాతీయ పోటీలు
## ఓ ఎస్ జి ఫౌండేషన్ శివ దళాయి 20 రైస్ బ్యాగులు స్పాన్సర్



**ఆనందపురం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం పాలవలస గ్రామపంచాయతీలోని అసెంట్ స్కూల్లో ఎల్లుండి నుండి 16వ జూనియర్ జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలు ప్రారంభం కానున్నాయి. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 700 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. ఎల్లుండి మధ్యాహ్నం అంగరంగ వైభవంగా ర్యాలీతో ఈ పోటీలకు శ్రీకారం చుట్టనున్నారు.ఈ వేడుకకు విశిష్ట అతిథులుగా మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు, కోరాడ రాజబాబు హాజరుకానున్నారు. అలాగే 27వ తేదీన క్రికెట్ ఆటగాడు కె. ఎస్. భరత్ పాల్గొననున్నారు. మూడు రోజుల పాటు జరగబోయే ఈ జూనియర్ జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీలకు ఓ ఎస్ జి ఫౌండేషన్ శివ దళాయి 20 రైస్ బ్యాగులు స్పాన్సర్ చేశారు.

## రూ.10 లక్షలతో బురదగెడ్డ వంతెన మరమ్మత్తు



**అరకులోయ, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ప్రమాదభరితంగా తయారైన బురదగెడ్డ వంతెన మరమ్మత్తుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్10 లక్షల రూపాయలు మంజూరు చేశారు.అరకులోయ మండల కేంద్రానికి సమీపంలో గల బురదగెడ్డ వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ వంతెన మరమ్మత్తు కోసం కలెక్టర్ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిధులనుంచి ప్రత్యేకంగా పది లక్షల రూపాయలు కేటాయించారు.గత కొంతకాలం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు బురదగెడ్డ వంతెన దెబ్బతిని ప్రమాదకరంగా తయారైన విషయాన్ని అనంతగిరి జెడ్పిటిసి దీసరి.గంగరాజుతో పాటు మరికొంతమంది గిరిజన ప్రజా ప్రతినిధులు అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో బురద గెడ్డ వంతెనకు ప్రమాదం పొంచి ఉందని గుర్తించిన కలెక్టర్ ఎటువంటి ఆలస్యం చేయకుండా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు పాడేరు రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శిథిలావస్థకు చేరిన బురదగెడ్డ వంతెనను బుధవారం క్షుణంగా పరిశీలించారు. స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు సహకారంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కూలడానికి సిద్ధంగా ఉన్న వంతెన వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా పాడేరు రోడ్లు భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,స్థానిక ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత బురదగెడ్డ వంతెన వద్ద మరమ్మత్తు పనులు మొదలు పెడతామని తెలిపారు.బురద గెడ్డ వద్ద పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి ప్రయాణీకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేయాలని వారు సూచించారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్.ఎస్.ఎస్ డే



**అనకాపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోక్ అదాలత్ బెంచ్ మెంబర్, విప్లవ్ భారత్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, మోటివేషనల్ స్పీకర్గా పేరుగాంచిన "వైజాగ్ బ్లడ్ మాన్" వి. వినోద్ బాలూ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సమాజ సేవకు అంకితభావంతో ముందుకు రావాలని, విద్యార్థి దశలో నేను కూడా ఒకప్పుడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నని, చిన్నచిన్న సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని పిలుపునిచ్చారు. విద్యార్థులు సమాజ సేవా భావనను అలవర్చుకుని భవిష్యత్తులో ఆదర్శ పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.స్వాతి మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత, నాయకత్వ గుణాలు, సేవాతత్వం పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు " నాట్ మీ బట్ యూ" అనే ఎన్ఎస్ఎస్ సూత్రాన్ని తమ జీవితంలో పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, పోస్టర్ ప్రజెంటేషన్, వ్యాకరణ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త అయిన వినోద్ బాలుని కళాశాల తరపున సత్కరించారు.

## అభివృద్ధి పనులు సంతృప్తి నిచ్చాయి



**చింతపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** జడ్పిటిసి, ఎంపీటీసీ లతో పాటు మండల కో ఆప్షన్ సభ్యునిగా నియమితులై నేటికీ నాలుగేళ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరంగా ఉందని స్థానిక మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి ( బీ బీ సి బాబు) అన్నా రు. బుధవారం ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపిటిసి లతోపాటు తనను మండల కో - ఆప్సన్ సభ్యునిగా ఆదరించి తనకు కేటాయించిన నిధులతో మండలం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే క్రమంలో తనకు కేటాయించిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు తనకు సంతృప్తిని ఇచ్చా యన్నారు. మిగిలిన పదవీ కాలం లోనూ అందరి సహకారంతో మండలంలో అభివృద్ధి పనులకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి



**రావికమతం, సెప్టెంబర్ 24 మేజర్‌న్యూస్:** స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఎండిఓ మహేష్ తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం రావికమతం బుచ్చయ్యపేట మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులుకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంపై శిక్షణ ఇచ్చారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ పైలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ 2030 నాటికి విద్యా,ఆరోగ్యం,లింగ వివక్షత, స్వచ్ఛమైన త్రాగునీరు తదితర లక్ష్యాలను సాధించాలని ఐక్యరాజ్యసమితి సూచించిన విషయం తెలిసిందే అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి ఎన్. సీతారామస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సంధానకర్తలుగా వ్యవహరించాలి

**రావికమతం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** సచివాలయ ఉద్యోగులు బంగారు కుటుంబాలు, మార్గదర్శులకు మధ్య సంధాన కర్తలుగా వ్యవహరించాలని ఎండిఓ మహేష్ కోరారు. వెలుగు కార్యా లయంలో బుధవారం నిర్వ హించిన సచివాలయ ఉద్యోగు ల సమావేశంలో మాట్లాడుతూ పి 4 సర్వేలో భాగంగా మండలంలో 4781 బంగారు కుటుంబాలను గుర్తించిన విషయం తెలిసింద న్నారు. వీరందరినీ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి కి మార్గదర్సులు దత్తత తీసుకున్న విషయం తెలిసిందే అన్నారు. సచివాలయ ఉద్యోగులు వీరిద్దరి మధ్య సంధాన కర్తగా వ్యవహరించాలని కోరారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు సంయుక్త కార్యాచరణ



**అనకాపల్లి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** టౌన్ ప్రాంతం పరిధిలోని అనకాపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సంయుక్తంగా బుధవారం సందర్శించి ఎక్కడెక్కడ యాక్సిడెంట్ స్పాట్లు అనగా ఎక్కువ యాక్సిడెంట్ లు జరిగిన ప్రదేశాలను చూసి అక్కడ ఇదివరకు జరిగిన యాక్సిడెంట్ లను పరిశీలించి, కారణాలు తెలుసుకొని, వాటి నివారణ దిశగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విశ్లేషిస్తున్నారు. దీనిలో భాగంగా తుమ్మపాల, అనకాపల్లి అండర్ బ్రిడ్జ్, పుల్బాగ్ జంక్షన్, బీఆర్టీ కాలనీ, జాతీయ రహదారిలోని నూకలమ్మ ఆర్చ్ జంక్షన్, ఉమ్మలాడ జంక్షన్, కొత్తూరు జంక్షన్ తదితర వివిధ ప్రమాద స్థలాలను పరిశీలించారు. పట్టణ ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంకు పోటీ పరీక్షల పుస్తకాలు

### - అందించిన యూపీ అదనపు డీజీపీ సత్యనారాయణ




**నర్సీపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఉపయోగపడే అవసరమైన పుస్తకాలను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అదనపు డీజీపీ కిల్లాడ సత్యనారాయణ పంపించారు. ఇటీవల గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన మన ప్రాంతంలో లభ్యత కాని పుస్తకాలను తాను సేకరించి పంపిస్తానని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి హామీ ఇచ్చారు. ఆయన పంపించిన పుస్తకాలను మంగళవారం పట్టణ ఎస్ ఐ జి ఉమామహేశ్వరరావు గ్రంథాలయాధికారిణి దమయంతికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిణి మాట్లాడుతూ, రా బాబు పోటీ పరీక్షలలో యువతీ యువకులు విజయం సాధించి ఉన్నతమైన స్థాయిలో స్థిరపడాలని ఆమె కోరారు. అడిగిన వెంటనే పుస్తకాలు పంపించి సహాయ సహకారాలు అందించిన యూపీ అదనపు డీజీపీ కిల్లాడ సత్యనారాయణ కు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ఎస్సై ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ఇటువంటి చక్కటి కార్యక్రమంలో తాను పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇకనుండి తాను కూడా తన వంతు సహకారం అందిస్తానని, సమయం వృధా చేయకుండా చదివి పోటీ పరీక్షలలో విజయం సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, ఉపాధ్యాయుడు రాము, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కావ్య శ్రీ బ్యూటీ పార్లర్‌లో విద్యార్థినిలకు బ్యూటీ మరియు వెల్నెస్ పై శిక్షణ



రావికమతం సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ : స్థానిక కావ్య శ్రీ బ్యూటీ పార్లర్ లో నర్సీపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినిలకు బ్యూటీ మరియు వెల్నెస్ పై శిక్షణ ఇస్తున్నామని నర్సీపట్నం హైస్కూల్ ఉపాధ్యాయిని వి. జ్యోతి తెలిపారు. దసరా సెలవులలో విద్యార్థినిలకు వృత్తివిద్య పై శిక్షణ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఉపాధికి అవకాశం ఉంటుందని హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టమని జ్యోతి తెలిపారు. పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థినిలు ప్రస్తుతం ఈ శిక్షణలో పాల్గొంటున్నారని ఉపాధ్యాయిని చెప్పారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన స్వామినాథన్ అండ్ ద్రోణ అగ్రి అకాడమీ



**నర్సీపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలోని బయ్యపురెడ్డి పాలెంలో నెలకొల్పిన స్వామినాథన్ అండ్ ద్రోణ అగ్రి అకాడమీ నర్సీపట్నంలో ప్రారంభించిన మొట్టమొదటి బ్యాచ్ విద్యార్థులు ర్యాంక్ ల పంట పండించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం నిర్వహించిన ఏపీ అగ్రిసెట్ 2025 లో స్వామినాథన్ అండ్ ద్రోణ అగ్రి అకాడమీ విద్యార్థి ఎస్ రాజేష్ 105 మార్కులు సాధించి సీడ్ టెక్నాలజీ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగా, బి బిందు శ్రీ 7వ ర్యాంకు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో ఈ. విష్ణు 18వ ర్యాంక్ సాధించగా 37వ ర్యాంక్ నుండి 293వ ర్యాంకు వరకు మరో 19 మంది అగ్రికల్చర్ లో ర్యాంకుల పంట పండించారు. ఈ సందర్భంగా అకాడమీ ఎండి బి యెల్లేశ్వరరావు మాట్లాడుతూ, అకాడమీలో మొట్టమొదటిసారి శిక్షణ పొందిన 39 మంది విద్యార్థులలో 22 మంది ర్యాంకులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతిరోజు నాలుగు సార్లు పరీక్షలు నిర్వహిస్తూ అత్యుత్తమ శిక్షణతో ఈ విజయం సాధించామన్నారు.

## క్యాబ్, టాటా ఏసీ ఓనర్స్ డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలి : సీఐటీయూ



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో 60 శాతం నష్టపోతున్న టాటా క్యాబ్ ఓనర్స్ కార్మికులను ఆదుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు రోడ్ టాక్సీ ఇన్సూరెన్స్ కలిపి ప్రభుత్వానికి 60000 సంవత్సరానికి కడుతూ ఉన్నాం రోడ్ టాక్సీ ఇన్సూరెన్స్ రద్దు చేయాలి ఉన్నత చదువులు చదువుకొని స్వయం ఉపాధి పొందుతున్న టాటా ఏసీలు కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వలన కార్మికులు నష్టపోతారు వీరికి వాహన మిత్ర ద్వారా సంవత్సరానికి 30000 భృతి ప్రతి ఆటో లైసెన్స్ పొందిన ప్రతి కార్మికుడికి ఇవ్వాలని నమోదు తేదీ పెంచాలని జీవో 21 రద్దుచేసి ఇన్సూరెన్స్ ,ఫైన్ లు వంటివి రద్దు చేయాలని ఉబర్, వాలా వంటి సర్వీసులు ప్రభుత్వమే నిర్వహించాలని ,డీజిల్ ,గ్యాస్ ధరలు తగ్గించాలని , టాక్సీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి సమావేశంలో మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో టాక్సీ డైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె వరబాబు బి శ్రీను రాము చిరంజీవి మోహన్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన సభ్య రైతులు అందరికీ సకాలంలో రుణాలు అందిస్తాం

### : చైర్మన్ పి వి ఎస్ ఎన్ రాజు



**రావికమతం, సెప్టెంబర్ 24 మేజర్‌న్యూస్:** అర్హులైన సభ్యులందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేస్తామని కొత్తకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ పి వి ఎస్ ఎన్ రాజు తెలిపారు. సంఘ కార్యాలయంలో బుధవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సంఘ పరిధిలోని సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించినందున గత ఏడాది 21 లక్షల పైచిలుకు రూపాయలు లాభం చేకూరిందన్నారు. రానున్న కాలంలో సంఘ అభివృద్ధికి సహకారాలు అందించాలని కోరారు. ఇంతవరకు రైతులకు దీర్ఘకాలిక,స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందన్నారు. ఇకపై మహిళా గ్రూపులకు కూడా రుణాలు మంజూరు చేయాలని నిర్ణయించమన్నారు. రైతులకు యూరియా ను ప్రభుత్వ ధరకే అందజేస్తున్నమని తెలిపారు. ధాన్యం కూడా రైతుల నుంచి సేకరిస్తున్నామన్నారు. అలాగే త్వరలో సంఘంలో విద్యుత్ బిల్లులు, పాన్ కార్డులు మంజూరు, వివిధ రకాల బీమా పాలసీ సేవలు కూడా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఈవో రఘు, సిబ్బంది కోట రమణ తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువులు ఉపయోగించండి



**రావికమతం, సెప్టెంబర్ 24 మేజర్‌న్యూస్:** భూమికి హాని కలిగించే రసాయన ఎరువులు వెయ్యడం క్రమేపి తగ్గించాలని నర్సీపట్నం డివిజన్ ఆత్మ సహాయ సంచాలకులు శ్రీదేవి తెలిపారు. దొండపూడి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు ఆధ్వర్యంలో జీవన ఎరువులు ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించారు. దీనిలో పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పంటలకు ఉపయోగించడం వలన భూములు క్రమేపి బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి స్థానంలో జీవన ఎరువులు ఉపయోగించడం వలన పంటలు అధిక దిగుబడులు సాధ్యమన్నారు.. జీవన ఎరువులు ప్రస్తుతం సరసమైన ధరలు కూడా లభిస్తున్నాయన్నారు.

# రాజ్యాధికారంతోనే అణగారిన వర్గాలకు విముక్తి



**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** దళితులు రాజకీయ శక్తిగా ఎదగాలని , రాజ్యాధికారం పొంది తేనే అణగారిన వర్గాలకు విముక్తి అని అంబేద్కర్ భావించారని, ఆ దిశగానే ఆయన పోరాటం చేశారని దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు కె. వినయ్ కుమార్ అన్నారు. పూణే ఒడంబడిక దళిత రాజకీయాలపై దాని ప్రభావం అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బుధవారం అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దళితులు రాజకీయ శక్తిగా ఎదగాలంటే ప్రత్యేక ఓటింగ్ పద్ధతి ద్వారా తమ అభ్యర్థులను తామే ఎన్నుకునే విధానం అమలు జరిగి ఉంటే నిజమైన దళిత ప్రతినిధులు ఎన్నికయ్యేవారని వినయ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ కు దళితుల ఓటు హక్కు కోసం గాంధీతో వివాదం జరిగిందన్నారు. చివరికి అంబేద్కర్ ని బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించారు అని ఆరోపించారు. అప్పట్లో గాంధీ అంబేద్కర్ను తన ప్రాణాలతో ముడిపెట్టి అంబేద్కర్ తో పూనే ఒడంబడిక సంతకం పెట్టించారన్నారు. గాంధీ చూపించిన వివక్ష వల్ల ఇప్పటికీ ప్రత్యేక దళిత ప్రజా ప్రతినిధులు ఎన్నికవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకు రాజకీయ అధికారం కోసం గాంధీతో అనేక సందర్భాల్లో వాదించారని ,చివరికి గాంధీ నిరాహార దీక్ష చేసి తన మాట నిగ్గించుకున్నారన్నారు. గాంధీ ఆర్య సమాజాన్ని కాపాడుకోవడానికి ఆందోళన చేశారన్నారు . ఏఎంసీ ప్రధాన కార్యదర్శి జే వి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం ఎస్సీ, ఎస్టీ బీసీలు ఐక్యమత్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. దళితులు ఇప్పటికీ అణగారిన వర్గాలు గానే ఉన్నారని అనేక సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. డాక్టర్ మాధురి శ్రీనివాస్ మాట్లాడుతూ పూనే ఒప్పందం చరిత్రలో ఒక దుర్ఘటన అన్నారు. దళితుల ప్రత్యేక ఓటు హక్కు కోసం అంబేద్కర్ నిరంతరం పోరాడితేనే ఉన్నారని అయితే దళితులకు వ్యతిరేకంగా గాంధీ నిరాహార దీక్ష చేసి హక్కులను కాలరాశారు అన్నారు. డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ఒడంబడిక అనేది ఇది వర్గాల ఆముదంతో జరగాలని కానీ పూనే ఒప్పందం ఏకపక్షంగా జరిగిందన్నారు. అంబేద్కర్ అయిష్టంగానే సంతకం పెట్టారని తెలిపారు. దళితుల ఫోటో స్త్రీల హక్కుల కోసం కూడా ఆయన పోరాడి సాధించారన్నారు. అణగారిన వర్గాలకు 148 స్థానాలు రిజర్వ్ మాత్రమే ఇచ్చారన్నారు. దళితులకు భూములు కేటాయించాలని, తద్వారా ఆదిపత్యం సంపాదించి రాజకీయంగా బలపడడానికి అవకాశం ఉంటుందని అంబేద్కర్ ఆశించారన్నారు. దళితులకు మొదటి నుంచి సముచిత స్థానం లేదని ,అస్పృశ్యత నివారణ జరగలేదని అన్నారు.